www.andhrajyothy.com viziayanagaram

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

విజయనగరం

ఆదివారం 13 ఆగస్టు 2017

గంజాయి రవాణాకు జిల్లా ప్రధాన మార్గంగా తయారైంది. ఇక్కడ పంట పండించకపోయినా జిల్లా పరిధిలోనే పెద్ద ఎత్తున గంజాయిని పోలీసులు నిత్యం స్వాధీనం చేసుకుంటున్నారు. నెలకు కనీసం నాలుగు దఫాలైనా సరుకు స్వాధీనం చేసుకుంటున్నారు. అయినా వ్యాపారులు వెనక్కు తగ్గడం లేదు. జిల్లానే రవాణాకు అనువైన మార్గంగా చేసుకుంటున్నారు. విశాఖ జిల్లాలోని అనంతగిరి, అరకు ప్రాంతాల్లో గిరిజనులకు ఎర విసిరి వారితో గంజాయి సాగు చేయిస్తున్నారు. అందుకు అవసరమైన విత్తనాలు, మందులు సరఫరా చేసి పంట చేతి కొచ్చాక గిరిజనులతో కొంత దూరం తరలించి అక్కడి నుంచి లారీలు, వ్యాన్‌లలో ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.

గంజాయి @విజయనగరం

- జిల్లా మీదుగా తరలుతున్న గంజాయి
- ఒకే రోజు విజయనగరం.. గంట్యాడల్లో పట్టుబడిన వైనం
- దాదాపు 1100 కిలోలు స్వాధీనం
- నిఘా పెడుతున్నా అడ్డదారిలో తరలింపు



గంట్యాడలో పట్టుబడిన గంజాయి



విజయనగరంలో పట్టుబడిన గంజాయి, నిందితులు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

విశాఖ జిల్లా అనంతగిరి, అరకు అడవుల నుంచి జిల్లా వైపు వస్తున్న గంజాయిపై జిల్లా పోలీసులు నిఘాను కట్టుదిట్టం చేశారు. రవాణాకు సంబంధించి పక్కా సమాచారం అందుకుని ప్రణాళికాయుతంగా తనిఖీలు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నారు. అయినా రవాణా తగ్గడం లేదు. గతంలో పాచిపెంట మండలంలోని శతాబి, తంగలాం తదితర ప్రాంతాల్లో గంజాయి పండేది. సాలూరు, మెంటాడ మీదుగా పంటను రవాణా చేసేవారు. ఇప్పుడు విశాఖ ఏజెన్సీ నుంచే భారీగా గంజాయి రవాణా అవుతోంది. తాజాగా శనివారం తెల్లవారు జామున పట్టుబడ్డ రెండు కేసులు ఈ కోవకు చెందినవే. ఎస్.కోట మీదుగా కాకుండా గంట్యాడ వైపు నుంచి విజయనగరం మీదుగా గంజాయిని రవాణా చేస్తుండగా పోలీసులు - మిగతా 14లో

ఆ'నంద'ం దూరం

15 రోజుల వ్యవధిలో ఐదుగురి మృతి

ఏజేసీ నాగేశ్వరరావు ఆరా!

(సాలూరు రూరల్)

మక్కువ మండలం నంద గ్రామం బితుకుబితుకుమంటోంది. ఈ గ్రామంలో పదిహేను రోజుల వ్యవధిలో చిన్నారితో సహా ఐదుగురు వ్యక్తులు మరణించారు. దీంతో తమ గ్రామానికేమయ్యిందోనని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమాచారం తెలియడంతో శనివారం అదనపు జాయింట్ కలెక్టర్ (ఏజేసీ) కె.నాగేశ్వరరావు హుటా హుటిన అక్కడ పర్యటించి స్థానికుల్లో స్థైర్యం కల్పించారు. తూర్పు కనుమల పాదాల వద్ద ఉన్న నంద గిరిజన గ్రామంలో 15 రోజులు వ్యవధిలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. తొలుత ఏడాది చిన్నారి తాడంగి శివానీ ఆకస్మికంగా మరణించింది. ఆ తర్వాత మచ్చ సత్తిబాబు మరణించాడు. ఈ నెల ఆరున సీదరపు బంగారయ్య (95), బిడ్డిక సోమయ్య (65) ఏళ్ల వృద్ధులు మరణించారు. అదే విధంగా ఈ నెల పదిన 25 ఏళ్ల బిడ్డక రాజారావు మరణించారు. కొద్ది రోజుల వ్యవధిలో ఐదుగురు - మిగతా 14లో





జ్వరంతో బాధపడుతున్న బాలిక, ఇన్‌సెట్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఏజేసీ

యాచకులకు ఆ వృత్తి నుంచి విముక్తి కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వారికి సమాజంలో సముచిత స్థానం కల్పించాలని యోచిస్తోంది. యాచించడానికి కారణాలు...ఎంతమంది ఈ వృత్తిలో ఉన్నారు? ఎక్కడెక్కడ ఉన్నారనే అంశాలపై ఆరా తీస్తోంది. దీనికోసం ప్రత్యేక సర్వేకు ఆదేశించింది.

14లో

(విజయనగరం, ఆంధ్రజ్యోతి)

యాచకులకు విముక్తి

- పునరావాసం కల్పించే యోచనలో ప్రభుత్వం
- ప్రత్యేక సర్వేకు ఆదేశం
- విజయనగరంలో వివరాలు సేకరిస్తున్న సిబ్బంది



యాచకుల వివరాలు నమోదు చేస్తున్న దృశ్యం



3లో

అయ్యో 'పాప'ం!

- రోడ్డు పక్కన నెలలు నిండని పసికందు మృతదేహం
- కలెక్టర్ ఆదేశాలతో దర్యాప్తు

మీరే.. సమస్యలకు పరిష్కారం చూపాలి

కలెక్టర్, జేసీకి ఉద్యోగుల విన్నపం



16లో



దుక్కులో.. దమ్ము చూపించాలంటే..!

రైతు రథం లోపాలను సవరిస్తే ఖరీఫ్ రైతుకు మేలు..

చిన్నపాటి అశ్రద్ధతో ప్రాణాలకే ముప్పు..

ముందస్తు జాగ్రత్తలో సమయం, డబ్బు ఆదా: మెకానిక్ గౌరి

కృషి

విజయనగరం (ఆంధ్రజ్యోతి)

వేసవి కాలం వెళ్లింది.. వర్షాకాలం వచ్చింది. ఇక రైతులకు చేతి నిండా పనే. ఏడాదిలో రెండు కాలాలు రైతులకు ఉంటాయి. ఈ రెండింటిలో ఒకటి ఖరీఫ్ కాగా, మరొకటి రబీ.. ఎక్కువగా రబీ కంటే ఖరీఫ్‌కే రైతులు ప్రాధాన్యం ఇస్తారు.. ఖరీఫ్‌లో వేసే పంటలకు కురిసే వర్షాలతో సాగునీరు సమృద్ధిగా లభిస్తుంది దీంతో రైతులు ఖరీఫ్ వ్యవసాయంపై దృష్టి సారిస్తారు. విజయనగరం జిల్లాలాంటి ప్రాంతాల్లో ఎక్కువ వ్యవసాయ భూమి వర్షాధారమే.. అటువంటి వర్షాకాలంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు తమ, తమ పొలాల్లో పంటలు వేసుకునేందుకు పొలాన్ని చదును చేయాలి.. అందుకు ట్రాక్టర్ ఉంటే మరింత సులువుగా పని పూర్తి చేసేందుకు వీలుగా ఉంటుంది. ట్రాక్టరును వ్యవసా యేతర కాలంలో ఇతర అవసరాలకు ఉపయోగించినా, జూలై, ఆగస్టు, సెప్టెంబరు ఈ మూడు నెలలు వ్యవసాయ పనులకు ఎక్కువగా వినియోగిస్తుంటారు. ఇందులో ప్రధానంగా దమ్ము పట్టే సమయంలో ట్రాక్టరు నిలిచిపోయిందంటే రైతుకు కష్టంతోపాటు నష్టాన్నీ చవిచూడాల్సి ఉంటుంది. అందుకనే పొలం పనులకు ట్రాక్టరును ఉపయోగించే ముందు రైతులు మెకానిక్ ఆశ్రయిస్తారు. అలా మరమ్మతులు చేపట్టకుండా వ్యవసాయ పనులకు ట్రాక్టర్‌ను దించి అప్పుడు ఎదురయ్యే కష్టాల నుంచి రైతు గట్టెక్కాలంటే ఈ జాగ్రత్తలు తప్పక పాటించాలి..



ట్రాక్టర్‌కు మరమ్మతులు చేస్తున్న మెకానిక్ గౌరి

ఇలా చేస్తే సరి..

● ట్రాక్టరు ఇంజన్ వేడెక్కకుండా.. రేడియేటర్ శుభ్రం చేయాలి. ఎప్పటికీ రెడియేటర్‌లో నీరు ఉండేలా గమనిస్తూండాలి.

● దమ్ముల్లో ఎక్కువగా రేడియేటర్ భాగానికి బురద తుళ్లడం వల్ల రేడియేటర్ జాల్ మూసుకుపోవడంతో ఇంజన్‌కు వెళ్లాల్సిన కూలింగ్ ఎయిర్ ఆగిపోతుంది. దీంతో ఇంజిన్ తొందరగా వేడెక్కే ప్రమాదం ఉంది. కనుక రేడియేటర్‌ను రోజూ పరిశీలించాలి.

● దుక్కు, దమ్ము సెట్‌ను ఎక్కువ హైడ్రాలిక్ సహాయంతో దున్నుతారు కావున హైడ్రా లిక్‌లో వోరింగు, ప్యాకింగ్‌లు లీకు వల్ల అయిల్ పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

● బురదలో దుక్కు దున్నడం వల్ల టైర్లు గ్రిప్పు ఉండేందుకు టైర్ బటన్స్ అరిగినవి కాకుండా వీలైనంత వరకూ కొత్తవి లేదంటే రీబెల్టు చేసిన టైర్లను దమ్ములో వాడితే మంచిది. దీని వల్ల అయిల్ ఖర్చు తగ్గుతుంది. తొందరగా దుక్కు దున్నడానికి వీలుంటుంది.

● ముఖ్యంగా దమ్ముల్లో ఎక్కువ సమయం దున్నడం వల్ల ఇంజిన్ ఆయిల్ తక్కువ కాకుండా చూసుకోవాలి..

● ఇంజన్ అయిల్ లెవల్ చూపించే మీటరును ఎప్పటికప్పుడు గమనిస్తూండాలి.. లేకుంటే ఇంజన్ ఆయిల్ లేకపోతే ట్రాక్టరు ఇంజిన్ సీజ్ (ఆగిపోయే) అవకాశం వుంటుంది.

● దమ్ముల్లో దుక్కు దున్నేటప్పుడు సగం లోతూ వరకూ ముందర చక్రాలు మునిగిపోతాయి. దీనివల్ల ముందు చక్రాలకు అమర్చిన బేరింగు, కింగ్‌పిన్నులు తొందరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. రన్నింగులో ఇవి ఊడిపోయే ప్రమాదం ఉంది. ఈ పరిసితుల్లో దీన్నుంచి బయటపడాలంటే కింగ్‌పిన్‌రాడ్స్, పాలిథిన్ పేపర్లు చుట్టాలి. బేరింగుల్లోనికి నీరు, బురదవెళ్లకుండా అబ్బు ప్యాకింగ్‌లు కొత్తవి వేసుకోవడం శ్రేయస్కరం.

● ఇక బ్రేకులు విషయానికి వస్తే దమ్ముల సమయం లో దుక్కు దున్నేటప్పుడు డ్రైవర్ ఎక్కువ శాతం స్టీరింగు కన్నా, బ్రేకుల పైనే ఆధారపడతారు. కారణం బురదలో దున్నేటప్పుడు స్టీరింగ్ పెద్దగా పనిచేయదు.. అలాంటప్పుడు ట్రాక్టరుకున్న లెఫ్ట్, రైట్ బ్రేకులను వేస్తూ రౌండ్‌లు వేస్తుంటారు. అందుకని తప్పనిసరిగా బ్రేక్ డ్రమ్ములు, రబ్బర్లు, షూలు, స్ప్రింగ్‌లు కొత్తవి వేసుకోవడం శ్రేష్టం.

● సాధారణంగా రోడ్లపై ట్రాలీతో వెళ్లేటప్పుడు క్లచ్ అవసరం ఎక్కువ ఉంటుంది. కాని దమ్ముల్లో ఎప్పటికప్పుడు గేర్లు మార్చేందుకు ఎప్పటికప్పుడు డ్రైవరు గేర్లు వినియోగిస్తారు. అందుకు ముందుగా ఎక్కువ శాతం క్లచ్‌ను వాడటం వల్ల అవి అరిగిపోయే అవకాశం ఉంది. దీంతో వాహనం పికప్ తగ్గిపోయి, ఇంధనం ఎక్కువుగా వృథా అవుతుంది. అందుకని దమ్ముకి ముందుగానే కొత్త క్లెచ్‌ప్లేట్‌లు వేసుకోవడం మంచిది.

ప్రమాదం ఇలా..

ఖరీఫ్‌కు సంబంధించి ఒకవైపు దుక్కు పనులు జరుగుతుండగా, వర్షం పడే సందర్భాలు ఉంటాయి. ఇటువంటి సందర్భాల్లో ట్రాక్టర్ల విషయంలో చాలా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. దమ్ములో దుక్కు పనులు జరుగుతుండగా, ట్రాక్టరు బురదలో కూరుకుపోయిన సందర్భంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుక ఉన్న దమ్ముసెట్, దుక్కుసెట్‌ను తీసివేయకుండానే ట్రాక్టరును బైటకు తీసే ఏర్పాట్లు చేయాలి. లేదంటే ట్రాక్టరు తిరగబడి డ్రైవర్‌కు గాయాలయ్యే అవకాశం ఉంటుంది. ఒక్కో సందర్భంలో డ్రైవర్ మరణించే అవకాశం కూడా లేకపోలేదు. దీంతో పాటు ఎట్టి పరిస్థితుల్లోనూ దమ్ముల సమయంలో ట్రాక్టరుకు ఉన్న టాప్ తొలగించరాదు.. ఇది డ్రైవర్‌కు రక్షణగా ఉంటుంది..

ఖరీఫ్‌కు ముందే ట్రాక్టరును మెకానిక్‌కు చూపించాలి



ఖరీఫ్‌కు ముందే ట్రాక్టరును మెకానిక్‌కు చూపించాలి. దమ్ముకి దిగే ముందు అన్ని సరిచూసుకోవాలి. లేదంటే సమయంతో పాటు, డబ్బు కూడా వృథా అవుతుంది.. ముఖ్యంగా ట్రాక్టరులోని ప్రధాన భాగాలు వర్కింగ్ కండిషన్‌ను చెక్ చేయించాలి. ఇవన్నీ చెక్ చేసి దిగితే, ఒకవేళ ట్రాక్టరు దుక్కిదున్నే సందర్భంలో ఏదైనా చిన్న సమస్య వచ్చినా, వెంటనే పరిష్కరించే అవకాశం ఉంటుంది. నా దగ్గరకు వచ్చే రైతులకు నేను చాలా విషయాలు వివరిస్తాను.. చిన్న, చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకునేలా వివరిస్తారు. అలాగే నేను కూడా అందుబాటులో ఉంటాను. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో ట్రాక్టర్లు మరమ్మతులు చేసే పనిలో ఉన్నాను. అన్ని చెక్ చేసిన తర్వాత ట్రాక్టరును వారికి అప్పగిస్తాను. దాదాపు 35 ఏళ్లుగా ట్రాక్టరు మెకానిక్‌గా కొనసాగుతున్నారు.

కనకల గౌరీ, సీనియర్ ట్రాక్టరు మెకానిక్

జంఝావతి నీరొస్తోంది..!

●సజావుగా ప్రవహించేందుకు ఏర్పాట్లు : డీఈ వైకుంఠరావు

గరుగుబిల్లి : జంఝావతి ప్రాజెక్టు నుంచి అనువైన ప్రాంతాలకు సాగునీరందించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. గతంలో ఉల్లిభద్ర పరిసర ప్రాంతాలకు సాగు నీరందేది. తదుపరి దిగువ ప్రాంతాల్లో అవసరమైన కాల్వలు తవ్వకం చేసినా నీరందని పరిస్థితి నెలకొంది. దీంతో ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అప్పటి జిల్లా కలెక్టర్ ఎంఎం నాయక్ దృష్టికి తీసుకువెళ్లడంతో కాల్వ నిర్వహణతో పాటు ఆక్విడెక్టుల నిర్మాణాలకు సుమారు రూ.28 లక్షలు నీరు-చెట్టు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో అవసరమైన పనులు పూర్తి చేశారు. మరికొంతమేర పనులు చేయాల్సి ఉన్నా నిధుల కొరతతో పనులు ప్రారంభం కాలేదు. దీంతో రెండో దఫా సుమారు రూ.5 లక్షలు నిధులు మంజూరు చేసి కాల్వలను మెరుగుపర్చారు. గతంలో మిగిలి ఉన్న పనులు పూర్తిచేసేందుకు సుమారు రూ.28.44కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీటితో ప్రస్తుతం అవసరమైన ప్రాంతాలకు సాగునీరు వెళ్లేందుకు వీలుగా పూడికతీత పనులు చేస్తున్నామని ప్రాజెక్టు డీఈ కె.వైకుంఠరావు శుక్రవారం తెలిపారు. పూడికతీతలతో పాటు కల్వర్టులు, యూటీల నిర్మాణానికి గుత్తేదారులు సిద్ధమయ్యా రని చెప్పారు. అలాగే కాల్వలు ఉన్న ప్రాంతాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. గత నెల 28న సాగునీరు విడుదల చేశామని, ప్రధాన కాల్వలకు ఆనుకుని ఉన్న రైతులకు సాగునీరు సరఫరా అవుతుందని చెప్పారు. అలాగే కొంత మేర శిథిలమైన షట్టర్‌లను మరమ్మతులు చేయిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రాజెక్టులో నిల్వ ఉన్న మేరకు నీటిని విడుదల చేస్తామన్నారు. ఎగువ నుంచి ప్రవాహ సామర్థ్యం తక్కువగా వస్తున్న కారణంగా సాగునీరు విడుదల విషయంలో అప్రమత్తంగా ఉన్నామన్నారు. సిబ్బంది కొరత ఉందని చెప్పారు. అలాగే ఈ ఏడాది ఖరీఫ్‌లో కొన్ని గ్రామాలకు సాగునీరు సరఫరా చేస్తున్నామని, రానున్న ఖరీఫ్‌కు పూర్తిస్థాయిలో అందించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈలు గంగాధర్, అప్పలనాయుడుతో పాటు గుత్తేదారులు పాల్గొన్నారు.



కాలువలో పూడికతీత పనులు చేపడుతున్న దృశ్యం

ఆధార్ మార్పులు మరింత సులభతరం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్ధతితో తీరనున్న ఇక్కట్లు

శృంగవరపుకోట రూరల్ : ప్రభుత్వం నుంచి మంజూరైన ఆధార్ కార్డులో తప్పులుంటే సవరించుకోవడం ఇక సులభతరమవుతుంది. కార్డులోని పేర్లు, పుట్టిన తేదీ, ఊరి పేరు, డోర్ నెంబరు వంటివి తప్పులుంటే సరిచేసుకునేందుకు మీసేవా కేంద్రాలు, ఏపీ ఆన్‌లైన్ వంటివాటి చుట్టూ ఇక ప్రదక్షిణ చేయనవసం లేదు. ఇప్పటి వరకు కార్డులో తప్పుల సవరణకు ఎంతో వ్యయప్రయాసాలతో ఇబ్బందిపడిన బాధితులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక పద్ధతితో ఆ సమస్యలకు చెక్‌పడనుంది. అందుకు అందుబాటులో ఉన్న పోస్టాఫీసు ల్లో పరిష్కార మార్గం ప్రవేశపెడుతోంది. ఇప్పటికే ఇటువంటి ఆధార్ అప్‌డేషన్ కేంద్రాలను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్టు తెలిసింది. వీటిని మన రాష్ట్రంలోను ప్రవేశపెడితే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది. రూ.25 చెల్లిస్తే కేవలం 15 నిమి షాల్లో ఆధార్ అప్‌డేషన్ పూర్తి కావడంతో పాటు, మార్పుతో కూడిన ఆధార్ కార్డును 24 గంటల్లో సర్వర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే వీలుంటుంది. ఇది అమలైతే ఇక ఆధార్ కష్టాలు తీరినట్టే..

AADHAAR



పెళ్లి బృందం వాహనం బోల్తా

● నవ వధువుతో సహా ఐదుగురికి గాయాలు



పెళ్లి కుమార్తెకు చికిత్స చేస్తున్న దృశ్యం

సాలూరు రూరల్: ఆనందోత్సాహాల మధ్య పెళ్లి సందడి ముగించుకొని అత్తారిం టికివెళ్తుండగా, నవ వధూవరులు ప్రయాణిస్తున్న వాహనం బోల్తాపడింది. ఈ ఘటనలో పెళ్లి కుమార్తెతోపాటు ఐదుగురి మహిళలకు గాయాలయ్యాయి. శనివారం మండలంలోని దేవుబుచ్చింపేట వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలి.. విశాఖ నగర పాలక సంస్థ పరిధిలోని గోపాలపట్నంనకు చెందిన కుప్పిలి శ్రీనాథ్‌కు, మక్కువ మండలం మార్కొం డపుట్టికి చెందిన రొంపల్లి తిరుపతిరావు దంపతుల కుమార్తె వసంతతో శు క్రవారం రాత్రి బంధువులు, మిత్రుల సందడి మధ్య వివాహమైంది. నవ దంపతులు గోపాలపట్నం వెళ్తుతున్నారు. వారి వాహనం దేవుబుచ్చింపేట చెరువు వద్ద ఉన్న మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో పెళ్లి కూతురు, ఆమె అత్త కుప్పిలి విమల, బంధువులు పక్కి భారతి, వి.ఉమామహేశ్వరి, పి.విజయల క్ష్మిలకు గాయాలయ్యాయి. వారిని హు టాహుటిన 108లో సాలూరు సీహె చ్‌ఎస్సీకి తరలించారు. అక్కడ వైద్యాధి కారి రామమూర్తి ప్రాథమిక వైద్యసేవల ందించారు. అనంతరం విశాఖకు రిఫర్ చేశారు. బాధితుల నుంచి సాలూరు రూరల్ పోలీసులు వివరాలు తీసుకు న్నారు.

కానిస్టేబుల్ విధులకు ఆటంకం: వ్యక్తి అరెస్టు

కొత్తవలస:కానిస్టేబుల్ విధులకు ఆ టంకం కలిగించిన వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ కె.నీలకంఠం తెలిపారు. ఈనెల 10న సాయంత్రం పోలీసులు ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న షాపులకు సంబంధించిన బోర్డులను తొలగించారు. ఈ క్రమంలో స్థానిక అక్షయానంద ఫొటో స్టూడియో బోర్డును పక్కన పెట్టారు. దీంతో ఆ యజమాని వల్లూరి చంద్రమౌళి ఆగ్రహించారు. ఈస్థితిలో ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారిస్తుండగా, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ రాంబాబు విధులకు ఆయన ఆటంకం కలించాడు. కానిస్టేబుల్ సీఐ బి.లలితకు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రమౌళిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ తెలిపారు.

మోటార్ సైకిలిస్టుకు గాయాలు

కొత్తవలస: మోటార్ సైకిలిస్టును ఢీకొన్న ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు హెచ్‌సీ ఎస్.ఎ. రెహమాన్ తెలిపారు. విశాఖ జిల్లా, పద్మనాభం మండలం, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన శిగల గణపతి మండలంలోని నిమ్మలపాలెంలోనున్న వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తున్నాడు. రోజూ విధులకు మోటార్ సైకిల్ వచ్చి వెళ్తుంటారు. శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని వెళ్తుండగా, కంటకాపల్లి కొత్తూరు గొప్పు సమీపంలో ట్రాక్టర్ ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే సమయంలో అదే రూట్‌లో వెళుతున్న మో టార్ సైకిల్‌ను ఢీకొన్నాడు. గణపతికి తీవ్రంగా గాయాలయ్యాయి.

టేకు కలప పట్టివేత

● ఇద్దరి అరెస్టు ● ఏడు దుంగలు, ఆటో స్వాధీనం ● మరోమారు వెలుగుచూసిన అక్రమ రవాణా

శృంగవరపుకోట రూరల్:మండలంలోని గౌరీపురం గ్రామ సమీపంలో బొడ్డవర నుంచి ఎస్.కోట వైపు ఆటోలో అక్రమంగా తరలిస్తున్న అటవీశాఖ ప్లాంటేషన్ టేకు దుంగలను విశాఖ జిల్లా అనంతగిరి అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈవిషయంపై అనంతగిరి అటవీ శాఖ అధికారి సత్యనారాయణ అందించిన వివరాలి... కొద్దిరోజులుగా అనంతగిరి సమీపంలోని ప్లాంటేషన్‌లో చెట్టు మాయమవుతున్నాయి. దీంతో గార్డులను నిఘా పెట్టారు. ఈక్రమంలో కొద్దిరోజుల కిందట కారులో తరలిస్తున్న దుంగలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి ఆటోలో వస్తున్న ఏడు దుంగలను పట్టుకున్నారు.ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరి నిందితులను అరెస్టుచేశారు.

కలప అనంతగిరిదా? గంటికొండదా?

ఈ స్వాధీన కలప అనంతగిరిదా? గంటికొండ ప్లాంటేషన్ పరిధిలోనిదా?అన్న విషయం తేలాల్సి ఉంది. కొన్నేళ్లుగా ఎస్.కోట అటవీశాఖ సెక్షన్ పరిధిలోని గంటికొండనుంచి విలువైన టేకు కలప తరలిపోతోంది. ఎస్.కోటకు చెందిన కొంతమంది ఈ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.గంటికొండపై ప్రైవేట్ వ్యక్తుల ఆధిపత్యం కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈప్లాంటేషన్‌లో వందలు, పదుల ఏళ్లవి కావడంతో ఇక్కడి చెట్లు చేవగా ఉంటాయి. ఈ కలప కోసం విజయనగరం, విశాఖ వ్యాపారులు, అపార్ట్‌మెంట్ల నిర్మాణదారులు ఎగబడతారు. దీనిని ఆసరాగా చేసుకని కొంతమంది రాత్రివేళల్లో మిషన్లతో వీటిని చాకచక్యంగా తొలగించి, జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారన్న మాట వినిపిస్తోంది. అదేవిధంగా ఎస్.కోట మండల పరిధిలో వి శాఖ అటవీశాఖ సెక్షన్ చాలాపెద్దగా ఉం టుంది. మండలంలోని దబ్బగుంట, మూలబొడ్డవర పరిధిలోని అటవీశాఖ ప్లాంటేషన్ ఉ న్నది. ఇక్కడనుంచి కుడా అధికంగానే టేకు భారీగా తరలిపోతున్నట్లు ఆరోపణలున్నాయి. కొన్నేళ్ల కిందట గాదెల్లోవా వద్ద ఉన్న ప్రభుత్వ టేకు ప్లాంటేషన్‌లో భారీ వృక్షాలను స్మగ్లర్లు తరలించుకుపోయినా, నేటికీ చర్యలు లేవు. ద బ్బగుంట ప్రాంతంనుంచి టేకుతోపాటు ఇతర కలపకూడా నిత్యం అక్రమార్కులు తరలించుకుపోతున్నారు. ఇంత జరుగుతున్నా తమ పరిధిలోని ప్లాంటేషన్‌లో టేకు భద్రంగా ఉందని అధికారులు అనడం విశేషం. శుక్రవారం ప ట్టుబడిన కలప గంటికొండ అనే విషయాన్ని ఇన్‌చార్జి డీఆర్వో రామారావు వద్ద విలేఖరులు ప్రస్తావించగా, అది విశాఖ రేంజ్ పరిధిలోని దై ఉంటుందని పేర్కొన్నారు. గంటికొండనుం చే టేకు కలప తరలిపోతున్న విషయం దృష్టికి తేగా, కొద్దిరోజుల క్రి తమే తాను ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్నానని ఆయన తెలిపారు. గంటికొండపై ఇకపై నిరంతర నిఘా కొనసాగిస్తామన్నారు.



తరలిస్తున్న టేకు కలపతో ఆటో

కారు ఢీకొని వృద్ధురాలి మృతి

విజయనగరం క్రైం: కారు ఢీకొన్న సంఘటనలో వృద్ధురాలు శనివారం మృతి చెందింది. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డు సమీపంలో సున్నపుబట్టి వీధికి చెందిన ఎర్రా కమలమ్మ (65) ప్రాంతంలో సీఎంఆర్ నుంచి ఎత్తుబ్రిడ్జి వైపు వెళ్తుండగా కారు ఢీకొంది. సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ వాసుదేవరావు తీవ్ర గాయాలైన ఆమెను జిల్లా కేంద్రాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వాసుదేవ రావు తెలిపారు.

భారత్ గ్యాస్ వ్యాన్ డ్రైవర్ ఆకస్మిక మృతి

పార్వతీపురం టౌన్: పట్టణంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కడగల సూర్యనారాయణ (43) ఆకస్మికంగా మృతి చెం దారు.శనివారం ఉదయం నర్సిపురం సమీపంలోని గ్యాస్ గొడౌన్ వద్దకు సిలిండర్లు తెచ్చేందుకు వ్యాన్‌తో వెళ్లారు. అక్కడ ఆయన కళ్లు తిరిగి కుప్పకూలి పోయాడు.

వెంటనే స్థానిక ఏ రియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికే మృతి చెందాడు.

మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

పరిహారం చెల్లించాలి

భారత్ గ్యాస్ యాజమాన్యం మృతుడు సూర్యనారాయణ కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని సీఐటీయూ నేత జి.వెంకటరమణ కోరారు.

అయ్యో 'పాప'ం!

● రోడ్డు పక్కన నెలలు నిండని పశుకందు మృతదేహం

● కలెక్టర్ ఆదేశాలతో దర్యాప్తు

ఆ పురిటికందు తల్లి గర్భంనుంచి బయట పడినా బాహ్య ప్రపంచాన్ని చూడలేకపోయింది. మాతృమూర్తి స్పర్శ.. తల్లి పాలు అందాయో లేదో.. అప్పుడే తనువుచాలించింది. అమ్మ పొత్తిళ్లలో వెచ్చదనం మధ్య ఉండాల్సిన లేలేత సుకుమారమైన ఆ దేహం కటిక నేలపై మృత శిశువుగా మారింది. కారణాలేమైనా ఎంతటి వారికైనా కన్నీటిని తెప్పించిన ఈ సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.



హాస్టల్‌లో విచారణ చేస్తున్న సీఐ, రోడ్డు పక్కన మృత శిశువు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గుమ్చి కేంద్రం సమీపంలోని ఎస్సీ-2 బాలికల వసతిగృహం వెనుక శనివారం సాయంత్రం 4గంటల సమయంలో నెలలు నిండని పసికందు మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న వివిధ శాఖల అధికారులు రెండో పట్టణ పోలీసులకు సమాచా మందించారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ కు విషయం తెలియడంతో దీనిపై పూర్తి స్థా యిలో దర్యాప్తు చేయాలని టూటౌన్ సీఐ నరసింహమూర్తి, సిబ్బందికి ఆదేశాలు జారీ చే శారు. వారు వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆడశిశువుగా గుర్తించారు. పక్కనే ఉన్న వసతి గృహంలోని బాలికలు, సిబ్బందిని కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్‌డబ్ల్యూవో పి. శశిభూషణ్ వసతి గృహానికి వచ్చి విద్యార్థుల హాజరు, రాని వారి వివరాలను సేకరించారు. ఇంత హడావుడి జరిగినా వార్డెన్ కె.విజయనిర్మల రాత్రి 8గంటల వరకు హాస్టల్‌కు చేరుకోలేదు. దీంతో ఆమెపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో 136 మం ది విద్యార్థులుంటున్నారు. శనివారం మాత్రం 105 మంది మాత్రమే హాజరైనట్లు అధికారు లు చెబుతున్నారు. ఈ హాస్టల్‌లో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల విద్యార్థినులుంటున్నారు. వీరు ఇంటర్, డిగ్రీ, బీఈడీ, పీజీ చదువుతున్నారని హాస్టల్ మహిళా వాచ్‌మన్ తాళ్లపూడి గౌరి తెలిపారు. ఈ హాస్టల్ నిర్వహిస్తు న్న తొమ్మిదేళ్లవుతున్నా సమీపంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని సిబ్బంది పోలీసులకు తెలిపారు. సీఐ నరసింహమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. మృతశిశువును పోస్టుమార్టం ని మిత్తం జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు.

హాస్టల్ విద్యార్థినికే శిశువు జననం !

గుమ్చి సమీపంలోని బాలిక వసతి గృహం విద్యార్థినికే ఈ శిశువు జన్మించినట్లు సమాచారం. ఈ మేరకు బాలికలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. శ్రీకాకుళానికి చెందిన బాలికకు ఈ మృత శిశువు జన్మించినట్లు తెలిసింది. ఆమె ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఘోషాసుపత్రిలో చికిత్సనందిస్తున్నారు. అయితే, ఎనిమిదినెలలు గర్భిణీగా ఉన్న ఆమెను సిబ్బంది గుర్తించకలేకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. శిశువు రోడ్డుపై లభ్యమైన తర్వాత కలెక్టర్ ఆదేశాలతో సీఐ దర్యాప్తు చేయడంతో ఈ విషయం బయటపడింది.

ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి

పార్వతీపురం టౌన్: ప్రమాదాలపై ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి బి.సోమేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని వేంకటేశ్వర నర్సింగ్‌హోమ్ ఆవరణలో అవగాహన కల్పించారు. గృహల్లో గ్యాస్ సిలిండర్‌ల వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిరక్షరాస్యులైన మహిళలు గ్యాస్ వాడకంలో జాగ్రత్తలు తెలుసుకోవాలన్నారు.


అవగాహన కలిగిస్తున్న అగ్నిమాపక అధికారి

శ్మశానాలకు 'రియల్' పొగ

పట్టణంలో శ్మశానాలు అభివృద్ధి చేస్తున్నామని పాలకులు చెబుతున్న మాటలు నీటి మూటలేనని 4,8,9 వార్డుల ప్రజుల ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏళ్లగా ఈ వార్డుల్లో శ్మశానలు ఆక్రమణలకు గురై, కనీసం వెళ్లడానికి తోవ కూడా లేకుండా ఉన్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంత స్థలాన్ని కబ్జా చేసి విక్రయించినా దిక్కులేని పర్థితిలో ఉన్నాయని చెబుతున్నారు.


అభివృద్ధికి నోచుకోని శ్మశాన వాటిక

● 4,8,9వ వార్డుల ప్రజల ఆవేదన

(పార్వతీపురం టౌన్)

మరుభూమి అభివృద్ధిని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో మూడు వార్డుల్లో ప్రజలు మదన పడుతున్నారు. పట్టణంలోని టౌన్ రైల్వేస్టేషన్‌కు సమీపంలో 4వ వార్డు పరిధిలో ఉన్న శ్మశాన వాటిక అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు కనీసం శ్రద్ధ చూపించకపోవడం విచా రకరం. శ్మశాన వాటిక విస్తీర్ణం 2.20 ఎకరాలు ఉండే ది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది సుమారు ఎకరా 60 సెంట్లు వరకు కబ్జా చేసినట్టు ఆయా వా ర్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. 4వ వార్డులోని అమ్మిగారికోనేరు గట్టు, సౌందర్య నారాయణమూర్తి నగర్, 8వ వార్డులోని విజయరామరాజు కాలనీ, ని ర్మలాకాలనీ, 9వ వార్డులోని చినమాదిగవీధి, పెద మాదిగవీధి, తదితర వీధుల ప్రజలు టౌన్ రైల్వేస్టేషన్ సమీపంలో శ్మశాన వాటికకు వెళ్తుంటారు. పూర్వం నుంచి ఉన్న శ్మశాన వాటికకు సక్రమైన రహదారి లేకపోవడం బాధాకరం.

వర్షా కాలంలో బాధలు చెప్పలేనివి

శ్మశాన వాటికకు వర్షాకాలంలో వెళ్లాలంటే ప్రజలు నరకం చూస్తున్నారు. శ్మశాన వాటిక రక్షణ గోడకి రూ. 4.50 లక్షల మంజూరై ఏడాదిన్నర కావస్తున్నా కనీసం పనులు ప్రారంభం కాలేదు. మున్సిపాలిటీ చొరవ లేకపోవడం శ్మశాన వాటిక రోజుకు రోజుకు కబ్జాదారుల చేతుల్లో కుదించుకుపోతుంది.

కబ్జా నుంచి రక్షించండి



ఇప్పటికే శ్మశాన వాటిక కుదించుకుపోతుంది. దీనికి తోడు కబ్జాలకు గురవుతుంది. వెంటనే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు శ్మశానాన్ని కబ్జాకు గురవ్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలి.

ఎద్దు చిన్న, చినమాదిగవీధి

కనీస సౌకర్యాలు లేవు



ఎన్నో సంవత్సరాల నుంచి 4,8,9వ వార్డుల ప్రజలు శ్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేవని తెలియజేస్తున్నారు. మూడు వార్డులకు చెందిన సుమారు 5 వేల మందికి అవసరమైన శ్మశాన వాటికను అభివృద్ధి చేయడంలో ప్రజాప్రతినిధులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియదు.

జొన్నాడ రమేష్, యువజన సంఘం నాయకుడు

ప్రకృతి వ్యవసాయమే ముద్దు

పార్వతీపురం టౌన్: రైతులు అధిగ దిగుబడులు సాధించుకొనేందుకు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని ఏడీఏ కె.తిరుపతిరావు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఈవోలు, ఎంపీఈవోల శిక్షణ నిర్వహించారు. వరితో పాటు వాణిజ్య పంటల సాగులో సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్‌లో శ్రీవరి సాగు, డ్రమ సీడర్‌తో లాభాలను రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్వతీపురం వ్యవసాయశాఖ పరిధిలో ఉన్న కొమరాడ, గరుగుబిల్లి, మక్కువ, పార్వతీపురం మండలాల్లో 21 వేల ఎకరాల్లో నాట్లు పడాల్సి ఉండగా కేవలం 8 వేల ఎకరాల్లో మాత్రమే పడటం బాధాకరమన్నారు. రైతులకు ఎరువుల వాడకంపై ఏఈవోలు, ఎంపీఈవోలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి తెలియజేయాలన్నారు.


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ తిరుపతిరావు

పచ్చదనంతో పర్యావరణానికి రక్ష

చినగుడబ (గరుగుబిల్లి): పల్లెలు పచ్చదనంతో ఉండేందుకు వనం-మనం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చినగుడబ సర్పంచ్ కలమట చిన్నమ్మలు అన్నారు. ప్రధాన రహదారితో పాటు పంచాయతీ కార్యాలయం, ఖాళీ ప్రాంతాల్లో శనివారం మొక్కలు నాటారు. నాటిన మొక్కల చనిపోకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని ప్రతినిధి కలమట అరుణ్‌కుమార్ తెలిపారు. అలాగే ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు పెంపకానికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్రామానికి చెందిన యువత ముందుకు రావడంతో ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు.


ప్రధాన రహదారికి ఆనుకుని మొక్కలు నాటుతున్న దృశ్యం

రైల్వే సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం టౌన్: భారతీయ రైల్వే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. శనివారం పట్టణంలోని బెలగాం రైల్వేస్టేషన్‌లో కొత్తగా నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి, డార్మిటరీ భవనాలను రైల్వేశాఖ మంత్రి సురేష్‌ప్రభు రిమోట్ ద్వారా ప్రారంభించారు. అనంతరం ప్రారంభోత్సవంలో వీరు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ రైలు మార్గం ద్వారా త్వరగా ప్రయాణాన్ని సాగించవచ్చన్నారు. అలాగే రవాణా వ్యవస్థలో కూడా రైల్వేశాఖ అన్ని శాఖల కంటే ముందుంజలో ఉందన్నారు. ఈస్టుకోస్టు రైల్వేశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న రైల్వేస్టేషన్‌లు పారిశుధ్య నిర్వహణతో పాటు మౌళిక సదుపాయాల కల్పనలో ప్రయాణికుల ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. విశాఖపట్నం నుంచి పార్వతీపురం వరకు ఇంటర్ సీటీ ఎక్స్‌ప్రెస్, విశాఖ నుంచి విజయవాడ వరకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని కోరారు. విజయనగరం రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన వైపేను బెలగాం రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేయాలని ఏడీఆర్ఎం అరోరాను కోరారు. ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ బొబ్బిలి నుంచి సాలూరుకు రైల్ బస్సును పునరుద్ధరించాలని ఏడీఆర్ఎంను కోరారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, రైల్వే బోర్డు మెంబర్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఈస్టుకోస్టు రైల్వే సీనియర్ ఇంజనీర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

నాగావళి ఆవల గ్రామాల్లో పారిశుధ్య పనులు

తొడుము (కొమరాడ): నాగావళి ఆవల గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనుల్లో భాగంగా క్రిమి సంహార మందు పిచికారీ చేపట్టినట్టు ఈవోపీఆర్‌డీ కేకేకే మవర్మ చెప్పారు. శనివారం తొడుములో మంచినీటి బోర్లు వద్ద, నీరు నిల్వ ఉన్న కుంటల్లో మందులు పిచికారీ చేసినట్టు చెప్పారు. మాదలంగిలో పారిశుధ్య పనులు నిర్వహించినట్టు ఈవోపీఆర్‌డీ తెలిపారు. ఈ కార్యక్రమాలకు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నట్టు ఆయన చెప్పారు.


మందులు పిచికారీ చేస్తున్న దృశ్యం

గ్రామాల్లో మత్తు పదార్థాలపై నిఘా


సీఐ రాము

గుమ్మలక్ష్మీపురం: ఏజెన్సీలో గొలుసు దుకాణాలు, ఖైనీ, గుట్కా అమ్మకాలపై నిఘా పెంచినట్టు ఎల్విన్‌పేట పోలీస్ సీఐ ఎస్. రాము తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఒడిశా నుంచి గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల మీదుగా గుట్కాలు రవాణా చేసే పరిస్థితి ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో నేరాల రేటు తగ్గిందన్నారు. రహదారి ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. మలుపులు వద్ద వాహన వేగాన్ని తగ్గించడానికి స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. మోటారు సైకిల్ నడిపే వారు తప్పనిసరిగా శిరస్త్రాణం వాడాలన్నారు.

ఏజెన్సీలో పర్యటించిన ఎమ్మెల్యే

గుమ్మలక్ష్మీపురం: కొత్తగూడ, రెల్ల గ్రామాలను కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి శనివారం సందర్శించారు. ఇరిడి సర్పంచ్ బిడ్డిక పద్మ భర్త త్రినాథ రహదారి ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే రెల్ల సర్పంచ్, వైసీపీ నాయకులు దీనమయ్య మామయ్య చనిపోయినట్టు తెలుసుకున్న ఎమ్మెల్యే దీనమయ్యను పరామర్శించారు. ఆమె వెంట కార్యకర్తలు ఉన్నారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శనివారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, పార్వతీపురం మండలం, పట్టణ వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయ దలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్	ఫిదా
పద్మశ్రీ	లై
సౌందర్య	నేనే రాజు నేనే మంత్రి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. శనివారం పెదబొండపల్లిలో సీసీ రహదారికి శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనులను పరిశీంచారు. కృష్ణపల్లిలో స్వర్గదామం అభివృద్ధికి, చెత్త నుంచి సంపద కేంద్ర నిర్మాణానికి శం కుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ స్వర్గధామంలో రక్షణ గోడ, తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్టు చెప్పారు. గ్రామంలో రక్షిత మంచినీటి పథకానికి రూ. 8 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కృష్ణపల్లి సర్పంచ్ బోను లక్ష్మి, ఎంపీడీవో కె.కృష్ణారావు, వరహాలగెడ్డ నీటి సంఘం అధ్యక్షుడు బలగ బలరామస్వామినాయుడు, ఉ పాధి ఏపీవో నాగలక్ష్మి, ఈసీ వెంకటలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, పెదబొండపల్లి ఎంపీటీసీ చు క్క అచ్చుతరావు, నీటి సంఘం అధ్యక్షుడు వై.చిన రామినాయుడు, మాజీ సర్పంచ్ దేవాబత్తుల అప్పయ్య పాల్గొన్నారు.


శ్మశాన వాటిక పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఏజెన్సీలో చెక్ డ్యాములు నిర్మించండి

గుమ్మలక్ష్మీపురం: గిరిజన గ్రామాల్లో సాగునీరందించడానికి చెక్‌డ్యాములు నిర్మించాలని గిరిజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు మల్లేసు కోరారు. ఈ విషయమై ఈ నెల 16న ఏజెన్సీ ప్రాంత పర్యటనకు రానున్న రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ దృష్టికి తీసుకువస్తామన్నారు. గిరిజన రైతులకు ఐటీడీఏ ద్వారా పెద్ద ఎత్తున చెక్‌డ్యాములు నిర్మిస్తే ఖరీఫ్ పంటలు నష్టపోకుండా ఉంటుందన్నారు. గిరిజన రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లును అందించవలసిన అవసరం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి హామీ పనిని సంవత్సరానికి 150 రోజులు కల్పించాలని కోరారు.

మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వరా?

• 15 రోజుల్లో కట్టాలన్నారు • కట్టిన తరువాత కనిపించడం లేదు



తుమరాడలో పూర్తయిన మరుగుదొడ్లు

బలిజిపేట: స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ రోజుల వ్యవధిలో మరుగుదొడ్డు నిర్మించ కపోతే ప్రభుత్వ రాయితీలు రద్దు చేస్తామని నిర్బంధంగా మరుగుదొడ్లు అంటగట్టి నెలలు గడుస్తునా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులు హుకుం జారీ చేశారు. మంజూరైన మరుగుదొడ్డి 15 రోజుల్లో నిర్మించకపోతే రాయితీలుపోతాయని పీకలమీద కూర్చున్నారు.

దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అప్పులు చేసి లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించారు. నిర్మించి నెలలు గడుస్తున్న బిల్లులు అందకపోవడంతో వారి బాధ వర్ణాతీతంగా తయారైంది. మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 14,800 ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు చాలక పోయిన మరికొంత మొత్తాన్ని జత చేసుకుని నిర్మించారు.

తుమరాడలో 438 మందికి మంజూరు కాగా 338 మంది పూర్తి చేశారు. వీరికి రూ.50 లక్షల 2 వేల 400 చెల్లించాల్సి ఉండగా సగం మందికి కూడా బిల్లులు అందలేదు. సుభద్రలో 286 మందికి మంజూరు కాగా 86 పూర్తి అయ్యాయి. బర్లిలో 306 మంజూరు కాగా 104 పూర్తి అయ్యాయి. 79 వివిధ దశల్లో ఉన్నాయి. బిల్లులు అందకపో వడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నిర్మిం చడానికి భయపెట్టిన ప్రభుత్వం పూర్తయిన తరువాత బిల్లులు చెల్లించేందుకు ముఖం చాటేస్తున్నారని లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు.

నిర్మించకపోతే చర్యలు అన్నారు



మరుగుదొడ్లు నిర్మించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని భయపెట్టారు. బలవంతంగా కట్టించారు. పనులు పూర్తయిన తరవాత బిల్లులు అడిగితే పట్టించుకోవడం లేదు. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇబ్బందులకు గురవుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేదు.

పాలూరు భాస్కరరావు, బర్లి

కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ



మరుగుదొడ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు. తీరా నిర్మించిన తరువాత బిల్లులు చెల్లింపులో జాప్యం చేస్తున్నారు. భయంతో కట్టిన వారు డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నారు. సుమారు ఆరు నెలలు గడుస్తుంది. ఇంత వరకు బిల్లులు అందలేదు.

పడాల తిరుపతిరావు, తుమరాడ

పైరు కాదు.. పచ్చిరొట్ట

సీతానగరం: మండలంలో రైతులు ఈ ఏడాది ఖరీఫ్‌కు ముందు పచ్చిరొట్ట పైరు సాగుచేపట్టారు. ఖరీఫ్ ఆరంభం నుంచి అడపాదడపా చిన్నపాటి వర్షాలు కురవడంతో పచ్చిరొట్ట ఏపుగా పెరిగడంతో పంటపొలాలు పచ్చదనంతో నిండుకుంది. జీలుగ, కట్టెలను పచ్చిరొట్ట ఎరువుగా పొలాల్లో వేస్తే భూసారం వృద్ధి చెంది ఎరువుల వినియోగం తగ్గుతుంది. దీంతో మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో రైతులు పచ్చిరొట్ట సాగుచేపట్టారు. వరినాట్లుకు ముందు పచ్చిరొట్ట పైరును బురదలో దున్నడంతో వరిపైరుకు ఎరువుగా ఉపయోగపడుతుంది. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా పశువుల గెత్తం, వర్మీ కంపోస్టుతో పాటు పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, కట్టెలు పొలాల్లో వేయడంతో భూసారాన్ని పెంచుకోవచ్చు. అయితే ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో పచ్చిరొట్ట పైరు పంట పొలాల్లోనే పెరిగి ఉండిపోయింది.


ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట పైరు

భావితరాలకు జ్ఞానజ్యోతులు వృద్ధులు

జామి: వృద్ధులు జ్ఞానజ్యోతులని జామి ఎస్ఐ రాజు అన్నారు. శనివారం ఆయన జామిలో వృద్ధమిత్ర సంఘా న్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వృద్ధులను సమాజానికి లభించిన అమూల్యమైన ఆస్తిగా భావించాలని హితవు పలికారు. వృద్ధుల సమస్యల పరి ష్కారానికే ఈ సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. వృద్ధు లపై యువత ప్రేమ చూపాలని ఎస్పీ పాలరాజు ప్రచు రించిన వృద్ధమిత్ర పుస్తకంలో పేర్కొన్నారన్నారు. అనంతరం సంఘం సభ్యులుగా చుక్క సూర్యనారాయణ, డి.అప్పారావు, చుక్క సూరిదేవుడు, అల్లు అప్పారావును ఎన్ను కున్నారు.కార్యక్రమంలో పోలీసులు, వృద్ధులు పాల్గొన్నారు.


వృద్ధమిత్ర పుస్తకాన్ని అందిస్తున్న ఎస్ఐ

గుండెపోటుతో సాగునీటి శాఖ డీఈ మృతి

శృంగవరపుకోట: శృంగవరపుకోట సాగునీటి శాఖ డివిజన్ ఇంజనీర్ (డీఈ) అప్పలనాయుడు శనివారం గుండెపోటుతో మృతి చెందినట్టు ఏఈ హనుమంతురావు తెలిపారు. డీఈ ఈ నెల 5 నుంచి సెలవు పెట్టారు. సెలవు పెట్టిన మరుసటి రోజున కుమార్తెను చూసేందుకు అమెరికా వెళ్లారు. అక్కడ గుండెపోటుకు గురై మృతి చెందినట్టు కుటుంబసభ్యుల నుంచి శనివారం సాయంత్రం సమాచారం అందినట్టు ఏఈ చెప్పారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు

నిబంధనలు పాటించకుంటే.. జైలుకే

శృంగవరపుకోట రూరల్ : వాహన చోదకులు నిబంధనలు పాటించకపోతే జైలుశిక్ష తప్పదని ఎస్ఐ అబ్దుల్‌మారూఫ్ హెచ్చరించారు. శనివారం ఆయన బొడ్డవర వద్ద వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు.

అంగన్‌వాడీకి వంట సామగ్రి అందజేత

వేపాడ : ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రానికి వంట సామగ్రిని పంచాయతీ నుంచి సమకూర్చామని గుడివాడ స ర్పంచ్ శిరికి సూర్యనారాయణ తెలిపారు. వంట పాత్రలు, చిన్నారులకు కంచాలు, గ్లాసులు తదితరాలు అందజేసినట్టు సర్పంచ్ చె ప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్త రమణ మ్మ తదితరులు పాల్గొన్నారు.


సామగ్రితో సర్పంచ్ తదితరులు

వర్షం కోసం ఎదురు చూపులు

• రైతుల ఆందోళన

సీతానగరం: ఆకాశంలో రోజూ మబ్బులు కమ్ము కంటూనే ఉన్నాయి. చిరుజల్లులే తప్ప పెద్దగా వర్షాలు కురవడంలేదు. ఖరీఫ్ ఆరంభలో ఆశలు రేకెత్తించిన రుతుపవనాల జాడ ఇప్పుడు కరువైంది. ఖరీఫ్ సాగుకు ఎంతో కీలకమైన జూలైలో కూడా వర్షాలు కురవలేదు. ఆగస్టులో పడతాయని ఎంతో ఆశతో ఎదురుచూసిన రైతులకు నిరాశా మిగిలింది. ఖరీఫ్ సాగు జూన్ 20 నుంచి జూలై 20 మధ్యలో చేస్తే అధిక దిగుబడులు వస్తాయని రైతుల నమ్మకం. అయితే ఈ ఏడాది జూన్, జూలై నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్ష పాతం కురిసింది. జూలైలో సాధారణ వర్ష పాతం 205 మిల్లీ మీటర్లు కాగా 161 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. ఈ నెలలో ఇప్పటికే 12 రోజులు గడిచిపోయాయి. కానీ ఇంతవరకూ భారీ వర్షాలు కురవలేదు. మిగిలిన 20 రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే తప్ప ఖరీఫ్ వరి పంట సాగు కష్టతరమే. ఖరీఫ్ ఆరంభంలో కురిసిన వర్షాలకు ఎంతో ఆశతో రైతులు విత్తనాలు కొనుగోలు చేసి వరినారు పోతలు పూర్తి చేశారు. సుమారు 50 రోజులు కావస్తోంది. దీంతో నారు ముదిరిపోవడంతో వరి నాట్లు వేసినా పంట దిగుబడులు నష్టపోవలసి వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాధారంపై వరి పంట సాగుచేస్తున్న రైతులు ఇప్పటికే వరి పంటపై ఆశలు వదులుకుంటున్నారు. దీంతో ప్రత్యామ్నాయ పంటల సాగువైపు దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వపరంగా ప్రత్యామ్నాయ పంటల సాగు విత్తనాలు ఉచితంగా అందజేయాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.


ముదిరిపోతున్న నారు

కుక్కల దాడిలో మూగజీవాల మృతి

భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

బలిజిపేట: ఇటీవల కాలంలో గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రతి గ్రామంలో కుక్కలు సంచరిస్తూ పశువులను, గొర్రెలను, మేకలపై దాడి చేసి చంపుతున్నాయి. ఇటీవల తుమరాడలో సుమారు 40 నుంచి 50 గొర్రెలు, మూడు లేగదూడలు, 10 పందులు కుక్కల దాడిలో మృతిచెందాయి. వెంగాపురం, మిర్తివలస, బర్లి, తదితర గ్రామాల్లో కుక్కల దాడిలో పాడి పశువులు గాయాలపాలై మృతిచెందిన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. గ్రామాల్లో కుక్కల నివారించాలని అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. రాత్రిపూట గ్రామాల్లో బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు.

10 నుంచి 20 కుక్కలు మూకు మ్మడిగా దాడి చేయడంతో ప్రజలు గాయాలకు గు రవుతున్నారు. ఈ విషయంపై పశువైద్యాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పశువులకు కుక్కకాటు ఇంజక్షన్లు అందుబాటులో లేవని చేతులు ఎత్తేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


తుమరాడలో సంచరిస్తున్న కుక్కలు


కుక్కల దాడిలో మృతిచెందిన గొర్రెలు

సేవల్లో ఆదర్శనీయుడు

● రిటైర్డ్ పశువైద్యాధికారి వేమలి పేదసోములు దాతృత్వం
● శృంగవరపుకోటలో రూ.25లక్షలతో సామాజిక భవన నిర్మాణం
● నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే లలిత కుమారి

శృంగవరపుకోట: కన్నతల్లిలాంటి పుట్టిన ఊరికి సేవ చేసేందుకు ఓ రిటైర్డ్ పశు వైద్యాధికారి సన్నద్ధమయ్యారు. ఇందుకు ఓ సామాజిక భవనాన్ని నిర్మించారు. అతనే శృంగవరపుకోటకు చెందిన డాక్టర్ వేమలి పేద సోములు. ప్రస్తుతానికి విశాఖ నగరంలో నివశిస్తున్న ఈ రిటైర్డ్ పశు వైద్యాధికారి తనకున్న వంద గజాల స్థలంలో స్థానికుల అవసరాల నిమిత్తం రూ.25లక్షలను వెచ్చించి డాక్టర్ వేమలి పేదసోములు, రమాల పేరుతో మూడు అంతస్థుల సామాజిక భవనాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. ఈ భవనాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదివారం ప్రారంభించనున్నారు.

వేమలి పేద సోములు పేద కుటుంబంలో జన్మించగా చిన్నతనంలోనే తల్లిదండ్రులు పరమవదించారు. మేనమామ పొట్నూరు సూర్యనారాయణ, అన్నయ్య వేమలి బాపు నాయుడు సహకారంతో విద్యను అభ్యసించారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయ పశు వైద్య కళాశాల నుంచి పశు వైద్య డిగ్రీ (బీవీఎస్సీ) పట్టా పొందారు. పశువైద్యాధికారిగా పలు ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహించారు.


శృంగవరపుకోటలో నిర్మించిన సామాజిక భవనం

పెంపుడు కుక్కలకు వైద్యం..

విశాఖపట్టణం కోర్టుల సమీపంలో ఉన్న శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంనకు చెందిన పశు వైద్యాలయం బాధ్యులుగా చాలా ఏళ్లు వ్యవహరించారు. ఇక్కడకు పెంపుడు కుక్కలను అత్యధికంగా వైద్యానికి తీసుకొస్తారు. వీటికి మెరుగైన చికిత్సను అందించడంలో సఫలీకృతులయ్యారు.

పేదరికం అడ్డువచ్చింది



చదువుకున్నప్పటి నుంచి సామాజిక సేవ చేయాలని ఉండేది. అప్పట్లో పేదరికం అడ్డువచ్చింది. ఉద్యోగ రీత్య పలు ప్రదేశాల్లో పని చేయడంతో సేవ చేసేందుకు వీలు పడేది కాదు. రిటైర్ అయిన దగ్గర నుంచి పలు రకాల సేవలు చేస్తున్నాను. నాకొస్తున్న పెన్సన్, పశువైద్యం ద్వారా అందుతున్న ఫీజులను సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నాను.

- డాక్టర్ వేమలి పేద సోములు

వాకర్స్ క్లబ్ ఏర్పాటు..

రిటైర్ అయిన తరువాత కూడ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సీషోర్ వాకర్స్ క్లబ్‌ను అమల్లోకి తీసుకొచ్చారు. ఎంవీపీ కాలనీలో హెల్త్ ఎరీనా వాకర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. విశాఖ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడిగా, బ్రూక్రాస్ సోసైటీ వైస్ చైర్మన్‌గా, కేసన్ క్లబ్ ఆఫ్ ఇండియా సహాయకునిగా అందరికి సుపరిచితులే.

సొంతూరికి సాయం..

ఇంత ఎత్తుకు ఎదిగిన తనకు సొంత గ్రామానికి ఏం చేయలేకపోతున్నాన్న వెలితి వేధిస్తుండడంతో ఏడేళ్ల క్రితం తాను విద్యనభ్యసించిన శృంగవరపుకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.40వేలతో నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద వీధి పూరాతన శివాలయ పునఃనిర్మాణానికి రూ.2లక్షలు అందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గంట్యాడ: పెదవేమలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయనగరం పట్టణం గోకపేటకు చెందిన వై. సాయికి శనివారం గాయాలయ్యాయి. బ్యాటరీ మరమ్మతు చేయడానికి బైక్ వస్తుండగా ట్రాక్టర్ తొట్టె తగలడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. విజయనగరం ఆసుపత్రికి తరలిచారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఒడిశా


మాట్లాడుతున్న నారాయణరావు

రానున్న ఎన్నికల్లో బీజేడీ విజయం తథ్యం

పర్లాకిమిడి: రానున్న ఎన్నికల్లో బీజేడీ విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్యే కె.నారాయణరావు తెలిపారు. శనివారం గజపతి జిల్లా కాశీనగర్ సమితి బిజూ కల్యాణమండపంలో ఆమోగా, ఆమో వికాస్(మన ఊరు, మన అభివృద్ధి) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రతీ ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో బీజేడీ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్, పార్టీ యువజన నాయకుడు పి.కృష్ణ, కాశీనగర్ సమితి అధ్యక్షుడు సింహాద్రి, రొక్కం రాంప్రసాద్, వైకుంఠరావు పాల్గొన్నారు.

పర్లాకిమిడిలో లోక్ అదాలత్

పర్లాకిమిడి:పర్లాకిమిడి జీఎన్ఎం కోర్టులో మోహన, ఆర్. ఉదయగిరి కోర్టులకు సంబంధించి నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 3,236 కేసులకు గాను 2,450 కేసులు విచారణ జరిగాయి. రూ.లక్షా 96వేల893 జరిమానా రూపంలో ఆదాయం వచ్చింది. జిల్లా జడ్జి దుర్గాశంకర్‌మిశ్రో,ఉచిత న్యాయసలహా విభాగం కార్యదర్శి ప్రగ్న్యోతి రౌతో, అదనపు జిల్లా జడ్జి వేణుధరపాత్రో ఆధ్వర్యంలో లోక్‌అదాలత్ జరిగింది.


పర్లాకిమిడిలో రోడ్డుపై చేరిన నీరు

ఎడతెరిపిలేని వర్షాలు

పర్లాకిమిడి :పర్లాకిమిడిలో శనివారం భారీ వర్షం కురిసింది. మూడురోజులు ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో కాలువలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై నీరు భారీగా చేరింది.

300 మందికి రక్తపరీక్షలు

పర్లాకిమిడి: గజపతి జిల్లా గుమ్మా సమితి యు. అబాసింగి గ్రామంలో ఆరోగ్యసిబ్బంది 300 మందికి రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్‌కుమార్, డీఈ ముంగల్‌బెహరా, మనోజ్‌కుమార్, ఎంపీహెచ్‌ఈ తిరుపతిరావు, ఏఎన్ఎం సరస్వతి, మేల్ హెల్త్‌వర్కర్ నాగరాజు పాల్గొన్నారు.

వైజ్ఞానిక అంశాలపై ఆసక్తి అవసరం

పర్లాకిమిడి:విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే వైజ్ఞానిక అంశాలపై ఆసక్తి అవసరమని రాయగడ డీఆర్‌పీ ధవళేశ్వర్‌కుమార్ తెలిపారు. శనివారం రాయగడ శిశుమందిర పాఠశాలలో హెచ్‌ఎం సోమేంద్రనాథ్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది.



మాట్లాడుతున్న డీఆర్‌పీ ధవళేశ్వర్‌కుమార్

ఆంధ్రజ్యోతి ఆదివారం క్లాసిఫైడ్స్

Available Categories List

AUTOMOTIVE | HOME NEEDS
BUSINESS SERVICES | PROFESSIONAL SERVICES
BUILDING & CONSSTRUCTION | PEOPLE CARE
BEUTY & PERSONAL CARE | REAL ESTATE
COMPUTERS | TO-LET
CELL POINTS | TOURS &TRAVELS
EDUCATION | JOBS
HEALTH CARE | COLOUR CLASSIFIEDS & MORE

AGRICULTURE



FERTILISERS

ధనలక్ష్మి ఫెర్టిలైజర్స్ మావద్ద syngenta వారి పురుగుల మందులు విత్తనములు హోల్‌సేల్ ధరలకే లభించును. VZM,VSP,SKLM అధికృత పంపిణీదారులు,తుపాకుల వీధి,ఎమ్.ఆర్.కాలేజీ ఎదురుగా,విజయనగరం, 08922-226342,9391223417 AJS-334939

NURSERY

కన్నా నర్సరీగార్డెన్స్ తైవాన్ రెడ్‌లేడి,786 బొప్పాయి,PKM1 మునగ మామిడి 50/- టు 500/- వరకు జీడి మరియు సరుగుడు,నిలగిరి లోన్స్,ఎర్రచందనం,శ్రీగంధం అన్ని రకముల ఎవెన్యు గార్డెన్ మొక్కలు లభించును.సంప్ర॥ కన్నాగారు,రాయపురాజుపేట, కొత్తవలస టు ఎస్.కోట రోడ్,విజయనగరం,8897751412 AJS-337395

ASTROLOGY



శ్రీ లలితా జ్యోతిష్యాలయం శ్రీ విశ్వనాధసాయి శ్రీనివాస్ శాస్త్రి పంచాంగకర్త జ్యోతిష్య,ఆగమ,వాస్తు,సాముద్రిక,శాస్త్రజ్ఞులు 20-18/1 ఫ్లాట్‌నెం.34 శ్రీరామునగర్ కాలనీ, ధర్మపురి రోడ్, VZM 7396017662 AJS-334940

AUTO MOBILES



VEHICLE FOR SALE

కార్తికేయ మోటార్స్. మా వద్ద 2 వీలర్స్ అమ్మబడును. మరియు కొనబడును. ఫైనాన్స్ సదుపాయం కలదు. ఎస్.సి.ఎస్.థియేటర్ ప్రక్కన, విజయనగరం. 9908939988. AJS-334886


సూర్యతేజ ఏజెన్సీ. మా వద్ద మినీ ట్రాక్టర్స్,పవం టిల్లర్స్,వరికోత యంత్రం,స్పేర్స్ మరియు సర్వీసు ఇవ్వబడును.కొత్తఅగ్రహారం,ICICI Bank, Beside,VZM,08922-232733,9866792877 AJS-334877

సిరి ఆటో ఏజెన్సీస్ మావద్ద ఫెర్గుసన్,మహేంద్ర, స్వరాజ్,ఐషర్ అన్నిరకముల ట్రాక్టర్ స్పేర్స్ మరియు ఇంజన్ స్పేర్స్ అమ్మబడును. తిరుమల హాస్పటల్ ఎదురుగా VZM-9676085399-08922278786 AJS-334941

VEHICLE FOR HIRE

సాయి గణేష్ ట్రావెల్స్. మా వద్ద కార్లు,బస్సులు,అద్దెకు కలవు మరియు బస్సు,ట్రైన్,విమాన సర్వీసుల టిక్కెట్లు లభించును. టిటిడి ఆన్‌లైన్ టిక్కెట్స్,షిరిడిలో రూమ్స్ ఆన్‌లైన్ బుకింగ్ చేయబడును.పిఎస్ఆర్ కాంప్లెక్స్ మయూరి టిఫిన్స్ ప్రక్కన,VZM,9346424024,08922277444 AJS-360336

BEAUTY CARE



ఐశ్వర్య బ్యూటీపార్లర్ :మావద్ద అన్నిరకముల బ్యూటిషియన్ పరికరములతో,నూతన విధానంతో మేకప్ చేయబడును.ట్రైనింగ్ ఇవ్వబడును.9490377210 AJS-334884

MENS CARE

పవిత్ర హెయిర్‌స్టైల్ A/c, జెంట్స్ బ్యూటీ క్లినిక్. బాడీమసాజ్, ఫేషియల్, హెయిర్‌కటింగ్. అన్ని శుభ కార్యములకు జెంట్స్‌కు మేకప్ వేయబడును. శివాలయంవీధి, విజయనగరం. 9849646974, 9948236774. AJS-360331

TAILORING

సందీప్‌టైలర్స్ మా వద్ద సూట్స్, సఫారీ ఫ్యాంట్స్, ఫ్యాంట్స్, షర్ట్స్, ఇంకా మరెన్నో పురుషులకు అన్ని రకముల దుస్తులు కుట్టబడును. సూట్స్ మా ప్రత్యేకత. ఫస్ట్‌ఫ్లోర్, నాని కాంప్లెక్స్, ఎం.జి.రోడ్, విజయనగరం. సెల్: 9912562084. AJS-360330

BUSINESS SERVICESS



● మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11695

AQUARIUM

శ్రీసాయి ఆక్వేరియం: మావద్ద అన్నిరకముల కలర్‌ఫిష్,ఆక్వేరియం బాక్స్,ఇంపోర్టెంట్ బాక్స్ మరియు అన్నిరకముల అక్వేరియం మెటీరియల్ లభించును. శివాలయం వీధి,లవ్లీ హెయిర్‌స్టైల్ మేడమేద VZM,8019520127 AJS-334887

LOANS

We Deal All Type of Bank's Home Loans, Mortgage Business Personal, Plot Purchage, Construcation Loans,Take Over Loans BT+Topup Loans Pvt Finance 7995967873 AJS-334883

BUILDING MATERIALS



MARBLE & TILES

రవిరాజ్ మార్బుల్స్, మావద్ద గ్రానైట్,గార్డెన్ టైల్స్,ఫ్లోర్ టైల్స్, నేమ్ ప్లేట్స్ మరియు మెటీరియల్ కాంట్రాక్ట్ చేయబడును. మా ప్రత్యేకత కడప గ్రానైట్స్‌తో కిచెన్ ఫ్లాట్‌ఫాం తయారు చేయబడను. టిటిడి కళ్యాణమండపం ఎదురుగా VZM:08922-222807 NSN.Raju9400@gmail.com AJS-334942

HARDWARE & PAINTS

గాంధీఅమిల్‌స్టోర్స్. మా వద్ద అన్ని రకముల హార్డ్‌వేర్ మరియు సబ్ మెర్సిబుల్ పంపుసెట్లు మరియు అన్ని రకముల మిల్లుల స్పేర్స్ లభించును. కన్యకా పరమేశ్వరి కోవెల దరి, విజయనగరం 08922-227557, 08922-224624 AJS-360332

COMPUTERS



SERVICE CENTER

కంప్యూటర్ సర్వీసింగ్ @200, ల్యాప్‌టాప్ సర్వీసింగ్@350 కాట్రేజ్ రిఫిల్లింగ్ @ 250, మోనిటర్,ప్రింటర్,స్కానర్,UPS ఇన్‌వర్టర్స్ కూడా సర్వీసింగ్ చేయబడును. సెల్:9346424937, 08922-229856, Old BusStand Opp.కొత్తకోవెల,విజయనగరం AJS-337398

CLOTH STORES



మహవీర్ వారి M Square **షోరూమ్** మావద్ద క్లాత్& రెడీమేడ్ Visit For Excusive Veraitees &Branded Items Opp.Indian Bank, M.G.Road, VZM 9112345611-9848145351 AJS-360333

సుదర్శన్ షాఫీ, మెయిన్ రోడ్,పార్వతీపురం, విజయనగరం,ఫోన్:08963-220666, ప్రొ॥కె.కుమార్‌రాజ,సెల్:9490663659, జి.సాయిష్,90320 833981 AJS-360654

HOME NEEDS



ELECTRICAL & ELECTRONICS

భాను ఎలక్ట్రానిక్స్. మా వద్ద సోలార్ ఇన్వర్టర్స్, రూఫ్‌టాఫ్ & పవర్ ప్రాజెక్ట్స్, స్ట్రీట్‌లైట్స్ అమ్మబడును. మరియు సర్వీసింగ్ సదుపాయం కలదు. సెల్:9885874564 AJS-334888

FURNITURE & ELECTRONICS

సౌందర్యమాల్:ఎలక్ట్రానిక్స్ & ఫర్నిచర్, కాంప్లెక్స్ దగ్గర,కరూర్‌వైశ్యబ్యాంక్ బిల్డింగ్ ,పార్వతీపురం.ఫోన్:221483 ప్రొ॥ఎస్.కె. విశ్వనాధం, సెల్:9440366013 AJS-360655

Living Comforts Furniture World మావద్ద imported dining,Sofasets,Living Room, Office,Furniture హోల్‌సేల్ ధరలకే లభించును. రింగ్‌రోడ్,దాసన్నపేట ,రైతుబజార్VZM-9490494949 AJS-360339

శ్రీ మలేషియా ఫర్నీచర్స్ మావద్ద అన్నిరకముల ఫర్నీచర్స్, సోఫాసెట్స్,లివింగ్ రూమ్స్,ఆఫీస్ ఫర్నీచర్స్,సేల్స్& సర్వీస్ హోల్‌సేల్ ధరలకే మావద్ద దొరుకును. భాష్యంస్కూల్ ప్రక్కన 100 ఫీట్ రింగ్‌రోడ్,VZM-9441155628,08922-224699 AJS-360334

INTERIOR DECORATORS

బంగారమ్మ ఫర్నీషింగ్ హౌస్ మావద్ద అన్నిరకముల కర్టీన్ క్లాత్,బెడ్‌షీట్స్,పిల్లోకవర్స్,టివి కవర్స్,కార్‌పేట్స్, సోఫాబేక్, కిడ్స్ ఐటమ్స్,టవల్స్ హోల్‌సేల్ ధరలకే లభించును.VZM-9848145323-08922-222716 AJS-334943

REPAIR CENTER

స్వాతి రిఫ్రిజిరేషన్ కంపెనీ. ఎ.సి, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్, ఫ్రీ సర్వీస్, రిపేర్ చేయబడును. స్పేర్ పార్ట్స్, హోమ్ సర్వీస్ చేయబడును. కాంటాక్ట్: 8885046946, 08922-230018. రైల్వే షాపింగ్ కాంప్లెక్స్, విజయనగరం. AJS-337399

PROVISIONS

రాజేష్ జనరల్ స్టోర్స్ మావద్ద అన్నిరకముల కిరాణా,జనరల్స్ సామాన్లు లభించును.డోర్ డెలివెరి సదుపాయం మరియు 500రూ॥,1000రూ॥ కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతి ఇవ్వబడును.ధర్మపురిరోడ్,రింగ్ రోడ్ జంక్షన్ VZM:9866025178,7032277766 AJS-334944


శ్రీముత్యాలమ్మ డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ మావద్ద అన్నిరకముల కిరాణా,జనరల్స్ హోల్‌సేల్ ధరలకే లభించును. డోర్ డెలివరీ సదుపాయం కలదు. అయ్యన్నపేట రోడ్, పాల్‌నగర్ జంక్షన్, VZM-8897879829,9652560190 AJS-360335

HEALTH



గురుకృప ఆయుర్వేద వైద్యశాల హెల్త్ & యూత్ ప్యాకేజీ, ఒబెసిటీ ప్యాకేజీ, జాయింట్ ప్యాకేజీ, సోరియాసిస్, విజయనగరం. Cont: 8885493487, 08922-233487 AJS_373600

EDUCATION



BOOKS & STATIONERY


రవ్వా అప్పలనర్సింహులు సన్స్ మావద్ద అన్నిరకముల బుక్స్, స్టేషనరీ& గిఫ్ట్ ఆర్టికల్స్ హోల్‌సేల్& రిటైల్ ధరలకే లభించును. MGరోడ్,VZM-9490302200, 08922-225210 AJS-334945

COACHING CENTER

Sri Sai Saraswathi Coaching Center: Our Offering Sainik School, Military School, Navodaya, RIMC (Dehradun), Cell: 7659032186, 7569303075. AJS-334885

భువన్ అకాడమీ 100% ఉత్తీర్ణత డైరెక్ట్‌గా 10వ తరగతి, ఒకే ఏడాదిలో (+2) **ఇంటర్** B.A,B.Com,B.Sc,BCA,B.B.A,CLIS,BLISC,MA, M.Com,M.Sc, MBA,MSW,MLIC,Diploma,P.G. బి.బ్లాక్ పి.యస్.ఆర్.కాంప్లెక్స్ హోటల్ మయూరి వెనుక VZM 939688883, 9392488883 AJS-360337

JEWELLERY



శ్రీ సూర్య కంపెనీ జ్యూయలర్స్. మా వద్ద 916 BSI 22 CT ఆభరణములు హోల్‌సేల్ & రిటైల్ ధరలకే లభించును, వెండి నగల వ్యాపారం. అన్ని రకముల శుభకార్యములకు మీ ఆర్డర్‌పై బంగారు, వెండి నగలు తయారు చేయబడును. కన్యకా పరమేశ్వరి కోవెల దరి, ఎం.జి.రోడ్, విజయనగరం. 9490586061, 08922-220224. AJS-334947

REAL ESTATES



PLOT FOR SALE

అంతర జాతీయ విమానశ్రయానికి చేరువలో జాతీయ రహదారికి ఆనుకొని కమర్షియల్ అనుగుణంగా ప్లాట్స్ అమ్మకమునకు కలవు. మంచి వస్తు,లోన్ సౌకర్యం. సులభ వాయిదాల సౌకర్యం కలదు. Sri Gayathri Infra India PVT.Ltd. Ring RoadBeside, Spencers:Near Bhashyam School,Vizianagaram.Off:Phone:08922-277456 AJS-337396

FLAT FOR SALE

AA-BHOOMI మావద్ద అతి తక్కువ ధరలకే ప్లాట్స్ లభించును VZM కు అతి తక్కువ దూరంలో గల రామనారాణం టెంపుల్,గొట్లాం,నరవ,రోళ్లవాక నందు ప్లాట్స్ కలవు. R&B జంక్షన్,ప్లాట్ నెం.107, C.B కాలనీ,.9912355350 AJS-360338

WEDDING NEEDS



JSM Lighting's & Supplers : A to Z Decorations, D.J & Flying Systems Available.K.L.Puram, VZM. Contact: 9908254155, 9959339958 AJS-334878

శ్రీ లక్ష్మిగణపతి సప్లయర్స్. మీ వివాహాది శుభకార్యాలకు, పెళ్లిళ్లకు,సప్లయర్స్ లభించును. నీటిపారుదల ఆఫీస్ ఎదురుగా,ఎస్.కోట రోడ్, కణపాక,9676339913,8500133898 AJS-334948

FUNCTION HALL

విశ్వశాంతి క్షేత్రం అతీతమైన,మహిమాన్వితమైన, మహోన్నతమైన దైవాన్ని నేనే. నన్నునేనే అపరిమితంగా ప్రేమించుకుంటున్నాను. గురూజీ... అంతరంగ విజ్ఞానజ్యోతి. మీ వివాహాది శుభకార్యలకు సంప్రదించండి. **NSR** ఫంక్షన్‌హాల్.వుడ కాలనీ,దుప్పాడ రోడ్,విజయనగరం. సెల్:9533222278 AJS-337397

NMFTI/ ద ఫిల్మ్ ఇనిస్టిట్యూట్

నటన మీ ప్రాణమా? దర్శకత్వం మీకిష్టమా? అయితే మీకోసమే నటన ,దర్శకత్వంలో ఉత్తమ శిక్షణనిచ్చి, మీ ప్రతిభని ప్రపంచానికి చూపడానికి తొలిసారిగా విజయనగరంలో **NMFTI** స్థాపించబడినది.నేడే చేరండి. సత్తా చాటండి. ఫోన్:9959690034,9573730479 AJS-382906

WANTED



ఇండియన్ గ్రూప్ ఆఫ్ కంపెనీలో VZM లో పర్మినెంట్‌గా పనిచేయుటకు 50 మంది అభ్యర్థులు వెంటనే కావలెను. అర్హత 10th,ఇంటర్,ITI,డిగ్రీ,డిప్లమో P/F శిక్షణా కాలంలో 5500 తరువాత పర్మినెంట్ చేసి BM 20000+2వీలర్ సంపాదించుకొనవచ్చును.ఇంటర్వ్యూ ఈరోజు,రేపు(9542314896) AJS-

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్



స్వాతీరాణికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజా ప్రతినిధులు, నేతలు

ఘనంగా జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి

జన్మదిన వేడుకలు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతీరాణి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచే అనేకమంది ప్రముఖులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు చైర్‌పర్సన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గంట్యాడ మండలంలోని అనాథ శరణాలయం పిల్లల సమక్షంలో ఆమె కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అనాథలకు చైర్‌పర్సన్ నగదు వితరణగా అందించారు. ఈమెకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యే కేఏ నాయుడు, టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శోభాహైమావతి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, కార్యకర్తల శిక్షణ కేంద్ర ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు వి.చైతన్యబాబు, జడ్పీ సీఈవో అనిత, జిల్లాలోని ఎంపీడీవోలు, ఉపాధ్యాయులు, జడ్పీ సిబ్బంది ఉన్నారు.

ఉమా జూట్‌మిల్లు..

లాకౌట్ ఎత్తివేత

● ఉత్పత్తి ప్రారంభం

● 18 నెలల తర్వాత విధులకు హాజరైన కార్మికులు

కొత్తవలస:సీతంపేటలోని ఉమా జూట్‌మిల్లులో శనివారం నుంచి ఉత్పత్తి ప్రారంభమైంది. సుమారు 18 నెలల తర్వాత మిల్లు లాకౌట్‌ను యాజమాన్యం ఎత్తివేసింది. గత నెల 26 నుంచి నిర్వహణ పనులను చేపట్టింది. శనివారం నుంచి మూడు షిఫ్టుల్లో కార్మికులకు పని కల్పించడానికి అంగీకరించింది. ఉదయం 6 గంటల షిప్టు నుంచి కార్మికులు విధులకు హాజరయ్యారు.

మరో మిల్లులో కొనసాగుతున్న లాకౌట్

ఇదే యాజమాన్యం కింద ఉన్న అర్దానపాలెంలోని ఉమాజూట్ ప్రొ డక్ట్స్ కర్మాగారంలో లాకౌట్ కొనసాగుతోంది. ఈ మిల్లులోనూ లాకౌట్ ఎత్తివేయాలని కార్మికులు కోరుతున్నా యాజమాన్యం నుంచి సానుకూలంగా ఎటువంటి స్పందన కనిపించలేదు. ఈ మిల్లులో మిషనరీని తీసుకెళ్లి ప్రస్తుతం సీతంపేటలోని జూట్‌మిల్లులో ఏర్పాటు చేస్తామని యాజమాన్యం చేస్తున్న ప్రకటనలను కార్మికులు అంగీకరించడం లేదు. అర్దానపాలెంలోనే మిల్లును కొనసాగించాలని కార్మికులు పట్టు బడుతున్నారు. ఇప్పటా అనుబంధంగా ఉన్న కార్మికులు ఆ సంఘాన్ని వదిలి రావడానికి కూడా అంగీకరించకపోవడంతో యాజమాన్యం ఇప్పట్లో ఈ కర్మాగారంలో లాకౌట్‌ను ఎత్తివేసే అవకాశం లేదు. ఇఫ్టూను వదిలితే చర్చలకు సిద్ధమేనని యాజమాన్యం సంకేతాలు ఇస్తున్నట్టు తెలిసింది.



విధులకు హాజరైన కార్మికులు

పరాయిపంచన.. విజ్ఞాన కేంద్రాలు!



● సొంత భవనాలకు నోచుకోని గ్రంథాలయాలు

● వేధిస్తున్న సిబ్బంది కొరత ● ఇబ్బందులు పడుతున్న పాఠకులు

మెరకముడిదాం: విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయాలకు సొంత భవనాలు లేకపోవడంతో పాఠకులతో పాటు సిబ్బంది సైతం ఇబ్బందులు పడుతున్నారు. అరకొర సదుపాయాల మధ్య అద్దె భవనాల్లో నిర్వహించాల్సిన దుస్థితి. సిబ్బంది కొరత ఉండడంతో విజ్ఞాన కేంద్రాలు ఎప్పుడు తెరుస్తారో తెలియని పరిస్థితి. పాలకుల నిర్లక్ష్యం, అధికార వైఫల్యం వెరసి పాఠకుల పాలిట శాపంగా మారింది.

జిల్లాలో 34మండలాల్లో 41గ్రంథాలయాలు ఉన్నాయి. ఇందులో 38 శాఖా గ్రంథాలయాలు, రెండు గ్రామీణ గ్రంథాలయాలు ఉన్నాయి. వీటిలో కేవలం 13 గ్రంథాలయాలకు మాత్రమే సొంత భవనాలు ఉండగా, మిగిలినవి అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. దత్తిరాజేరు, నెలిమర్ల మినహా మిగతా అన్ని చోట్ల భవన నిర్మాణాలకు స్థలం కూడా కేటాయించినా నిర్మాణాలు మాత్రం చేపట్టలేదు. అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమ గ్రంథాలయాలు నిర్వహిస్తున్నారు. పుస్తకాలు ఉంచేందుకు, పాఠకులు చదివేందుకు సరైన సదుపాయాలు లేవు.



అద్దె భవనంలో మెరకముడిదాం గ్రంథాలయం

పనిభారంతో సతమతం

గ్రంథాలయాల్లో అన్ని విభాగాలను కలుపుకొని మొత్తం 103 సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 56 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బంది కొరత వల్ల ఉన్న సిబ్బందిపై పనిభారం పడుతోంది. ఒక్కొక్కరు రెండు మూడు కేంద్రాలకు ఇన్‌చార్జీలుగా వ్యవహరించాల్సివస్తోంది. గ్రామాల్లో గ్రంథాలయాలను పాఠకులు తెరిచే పరిస్థితి ఉంది.

చైర్మన్ నియామకమెన్నడో?

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు. ఏళ్ల తరబడి ఆ స్థానం ఖాళీగానే ఉంది. పాలకవర్గం లేకపోవడంతో అధికారులు సరైన నిర్ణయాలు తీసుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. భవన నిర్మాణాలకు నిధులు మంజూరైన పనులు ప్రారంభంకాకుండా నిలిచిపోయాయి. గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు ముందుకువస్తున్నా అధికారులు స్పందించడం లేదని పాఠకులు చెబుతున్నారు.

పది భవనాలు మంజూరు

జిల్లాలో పది గ్రంథాలయాలకు నూతన భవన నిర్మాణాలకు అనుమతులు వచ్చాయి. ఒక్కో భవన నిర్మాణానికి 12.60 లక్షల నిధులు మంజూరైంది. త్వరలో భవన నిర్మాణాలు ప్రారంభిస్తాం. సిబ్బంది కొరత ఉంది. ఈవిషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

- వి.ఎస్.సూర్యనారాయణ మూర్తి, జిల్లా గ్రంథాలయాధికారి



ఎంపికైన నూతన కార్యవర్గం

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

దాసన్నపేట: మోడల్ స్కూల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరి ష్కరించాలని ఏపీ మోడల్ స్కూల్ ఉద్యో గుల సమాఖ్య గౌరవ అధ్యక్షుడు జి. అప్పల సూరి డిమాండ్ చేశారు. శనివారం కేఎల్ పురంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బి.శం కరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా సమా వేశంలో అప్పలసూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యు లర్ చేయిస్తానని హామీ ఇచ్చి మూడేళ్లు అవుతున్నా నేటికి అమలు చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా జి.అప్పలసూరి, అధ్యక్షుడిగా బి.శంకర రావు, ఉపాధ్యక్షులుగా ఎస్.సురేష్, టి.కిశోర్, ప్రధాన కార్యదర్శిగా ఎ.రాజేష్, సహాయ కార్య దర్శిగా లావణ్య, వి.రమణ, కోశాధికారిగా రమేష్ కుమార్, సభ్యులుగా కోటేశ్వరరావు, నాయు డు, రాజా, రమణ, సింహాచలం, నవ జీవన్, తిరుపతిరావులను ఎన్నుకున్నారు.

విద్యారంగాన్ని వ్యాపారం చేయొద్దు


జెండాను ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

● యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాము

దాసన్నపేట: విద్యారంగంలో ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము పిలుపునిచ్చారు. విద్యావ్యవస్థను వ్యాపారం చేసి భ్రష్టు పట్టించారని తెలిపారు. శనివారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ విద్యావ్యాపారీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తమైన ఉద్యమాన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శేషగిరి మాట్లాడుతూ ఏపీ స్టేట్స్ సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్ యాక్టుకు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. మున్సిపల్ విద్యలో వినాశకరమైన సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. పాఠశాలల్లో వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో పుస్తకాలు పంపిణీ చేయలేదని విమర్శించారు. పాఠశాలల విలీనం తగదన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రతి నిధులు జి. నిర్మల, రమేష్‌చంద్రపట్నాయక్, జె.ఎ.వి.ఆర్. ఈశ్వరరావు, పిళ్లా శ్రీనివాసరావు, ఎ.కుసుమన్న, జి.వి.ప్రసాద్, పాల్గొన్నారు.

బిందు సేద్యంతో నీటి ఆదా

● ఎరువుల యాజమాన్యంపై అవగాహన

● మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పథక సంచాలకులు పాండురంగ

గరుగుబిల్లి: బిందుసేద్యం పరికరాలను ఉపయోగించడంతో అధిక దిగుబడులతో పాటు సాగునీరు ఆదా అవుతుందని జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పథక సంచాలకులు బి.పాండురంగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా బిందు సేద్యం ఉపయోగించే రైతులకు ఎరువులు యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజనలో భాగంగా ఆత్మ సౌజన్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం మైక్రో ప్రాజెక్టులో మొక్కజొన్న పంట సాగు పద్ధతులు, యంత్ర పరికరాల వినియోగంపై సూచనలు, సలహాలు అందిస్తున్నామన్నారు. పలు మండలాల పరిధిలో పంటలు నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ఆర్థికంగా బలోపేతమయ్యేలా దృష్టి సారిస్తున్నామన్నారు. బిందుసేద్యంతో మామిడి, జీడిమామిడి, కొబ్బరి, ఆయిల్‌పామ్, సపోట, జామ, చెరకు, పత్తి, కాయగూరలు, నారుమళ్లకు ఎంతగానో అనువుగా ఉంటుందని తెలిపారు. తుంపర సేద్యంతో వేరుశెనగ, నువ్వులు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, తదితర పంటలు పండించవచ్చని చెప్పారు. ఈవిధానాలతో సాగునీటి ఆదాతో పాటు భూగర్భ జలవనరులు పొదుపు, అధిక పంటలు దిగుబడి ఉంటుందన్నారు. 34 మండలాల పరిధిలో రైతులు ఉపయోగించుకొనేలా ఇప్పటికే అవగాహనతో పాటు పరికరాలు పొందేందుకు రైతుల వద్దకే సిబ్బందిని పంపిస్తున్నామన్నారు. ఆత్మ పీడీ ఆశాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటిగా యంత్ర పరికరాలు ఉపయోగంపై అవగాహన కల్పించి, ఆతర్వాత అవసరమైన మేరకు ఆత్మ పథకం నుంచి సహాయం అందిస్తామని తెలిపారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా ఖర్చు తక్కువ, అధిక ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ కె.మన్మథరావు, శ్రీనివాస్‌తో పాటు ఉద్యాన, వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.


మొక్కజొన్న సాగుపై రైతులకు వివరిస్తున్న పాండురంగ

చర్చలతోనే సమస్యల పరిష్కారం

● ఏపీ ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకరరావు

బొబ్బిలి: రాష్ట్రంలో ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించగలిగామని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాల శంకరరావు అన్నారు. శనివారం బొబ్బిలిలోని కళింగ వైశ్య భవనంలో ఆ సంఘ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యదర్శి గొంగాడ మల్లెంనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా శంకరరావు పాల్గొని మాట్లాడారు. సంఘ సభ్యుల సహకారంతో ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించుకోగలిగామని తెలిపారు. సర్వీసు రూల్స్, పదోన్నతులు, బదిలీల విషయంలో సంఘం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఏడాదిలోపు 31 సమావేశాల్లో పాల్గొని అధికారులు, ప్రభుత్వ నేతలతో చర్చించి అనేక సమస్యలు పరిష్కారం కల్పించేలా చూశామనితెలిపారు. ఈఏడాది జనవరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును విజయవాడలో కలిసి సీనియర్ ఉపాధ్యాయులతో ఎంఈవో పోస్టులు భర్తీ చేయాలని కోరామన్నారు. డిప్యూటీ డీఈవో, ఏడీ, ఎంఈవో పోస్టులను భర్తీకి సైతం ఉద్యమాలు చేసి విజయం సాధించామని చెప్పారు. ఉమ్మడి సర్వీసురూల్స్‌కు ప్రత్యేకంగా కృషి చేసిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జీవీ నారాయణరెడ్డి, కార్యదర్శి ఎ.తవిటి నాయుడు, జిల్లా అధ్యక్షుడు నర శింగరావు, ప్రధాన కార్యదర్శి సన్యాసి రాజు, రాష్ట్ర కౌన్సిలర్ బి.పద్మావతి, ఎల్.సీతారాం, సీహెచ్‌వీ రమణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సంఘ ప్రధాన కార్యదర్శి శంకరరావు

చల్లపేట వైన్‌షాప్ సీజ్

మెంటాడ: గ్రామాల్లో బెల్టుషాపులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఆంధ్ర ఎస్ఐ భాస్కరరావుకు లోతుగెడ్డ, జయతి తదితర గ్రామాలకు చల్లపేట వైన్‌షాపు నుంచి మద్యం సరఫరా అవుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ఆయా గ్రామాల్లో ఎస్ఐ సిబ్బందితో దాడి చేశారు. లోతుగెడ్డ తదితర గ్రామాల్లో ముగ్గురు బెల్టుషాపు నిర్వాహకులపై కేసుల నమోదు చేశారు. చల్లపేట వైన్‌షాపు నుంచి మద్యం సరఫరా అవుతున్నట్టు నిర్ధారించి ఉన్నతాధికారులకు నివేదించారు. శనివారం గజపతినగరం ఎక్సైజ్ సీఐ రాజశేఖరనాయుడు ఆధ్వర్యంలో వచ్చి చల్లపేటలోని వైన్‌షాపును సీజ్ చేశారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్ వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు


గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.


దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

● స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ ఫెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● ష్రింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పాలిమర్ ● ఎఒఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్ఎల్ఎస్ ● ఎస్ఎల్ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)


పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

C.I $= 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600 \times \frac{34481}{160000} = ₹\,344.81$

S.I $= \frac{1600\times2\times10}{100} = ₹\,320$

∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka x days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168} \times 20 \times 2.5 = ₹\,12.5$

5. (5) Required probality

$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10):

6. (1) No. of male who likes Physics

$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$

= 57.48% ≈ 57%

7. (2) Required total

$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$

$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$

∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
= $150t$ km
Distance travelled by second train
= $200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t - 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P

∴ S. P $= 50000 \times \frac{95}{100}$
= ₹ 47,500

S.P of members

$= 47,500 \times \frac{85}{100} = ₹40,375$

and additional discount for cash payment

$= 40,375 \times \frac{97}{100}$
= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2 \times \frac{13}{30} = \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right) = \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4 + \frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in


బోల్తా పడిన లారీ

కర్రల లారీ బోల్తా

కొమరాడ: పార్వతీపురం వైపు నుంచి రాయగడ (ఒడిశా) వెళుతున్న లారీ అదుపు తప్పి గంగరేగువలస రైల్వే గేటు సమీపంలో శుక్రవారం రాత్రి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని చెబుతున్నారు. సర్వే కర్రలు లోడుతో జేకే పూర్ వెళుతున్న లారీని రైల్వే గేటు స్పీడ్ బ్రేకర్‌ల వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వేరొక లారీ వచ్చి బలంగా ఢీకొనడంతో లారీ అదుపు తప్పి పక్కన ఉన్న లోయ లోకి పడిపోయినట్లు చెబుతున్నారు.

వీఎస్ఎస్‌ల నిర్వీర్యం

•నిధులు వృథా •ఉపాధి కోల్పోయిన గిరిజనులు


గిరిజన యువకులకు, మహిళలకు ఎంతో ఉప యోగపడే వీఎస్ఎస్‌లను తెలుగుదేశం ప్రభుత్వం నీరు గార్చిందని గిరిజనులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎంతో వెలుగు వెలిగిన ఈ సముతులు నేడు దీనావస్థలో ఉన్నాయి. వీటి ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పించాలని తెచ్చిన కోట్లాది రూపాయల సామగ్రి నేడు నిరుపయోగంగా పడి ఉండడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అటవీశాఖ అసమర్థతకు అద్దం పడుతుందని గిరిజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

(కురుపాం రూరల్)

గత ప్రభుత్వాల హయాంలో ఉమ్మడి అటవీ యాజమాన్యం పథకం కింద (జేఎఫ్ఎం) వన సంరక్షణ సమితుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసేవారు. అలాంటిది తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి పూర్తిగా పట్టించుకోకపోవడంతో కోట్లాది రూపాయలో సమకూర్చి సామగ్రి నిరుపయోగంగా ఉంది. స్థానిక అటవీ ప్రాంతంలో 200 నుంచి 300 ఎకరాల విస్తీర్ణం ఒక వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్) కిందకి తీసు కొని అభివృద్ధి చేపట్టేవారు. స్థానిక గిరిజన యువకులు, మహిళలను వీఎస్ఎస్ సభ్యులుగా, అధ్యక్ష కార్యదర్శులుగా నియమించారు. అడవిలో అభివృద్ధి అంతా వీఎస్ఎస్‌ల చేతుల మీదుగా సాగేది. చాలా వరకూ గిరిజనులు కొండ పోడులకు దూరమయ్యారు. దీంతో భూమి కోత లేక కొండలన్నీ పచ్చదనంతో కళకళలాడాయి. కలపేతర అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచేందుకు అటవీ శాఖ ఆధ్వర్యంలో పలు రకాల వృత్తులను గిరిజనులకు పరిచయం చేశారు. వీఎస్ఎస్‌లలో సామాజిక భవనాలు నిర్వహించారు. కలర్ టెలివిజన్, డిష్ యాంటీనా తదితర ఎలక్ట్రానిక్ సరంజమా ఏర్పాటు చేశారు. పగలంతా వీఎస్ఎస్‌లలో పనిచేసి అలసి సొలసి వచ్చే సభ్యులు అటవీశాఖ ఏర్పాటు చేసిన సామాజిక భవనాల్లో సేదదీరేవారు. అలాంటిది వీఎస్ఎస్ సభ్యులకు శిక్షణ ఇవ్వకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణాలతో ఎక్కడి పథకాలు అక్కడే పడకేశాయి. ఉత్పత్తులకు అవసరమైన విలువైన పరికరాలు మూలకు చేరాయి. తేనే తయారీ కోసం ఉద్దేశించిన పెట్టెలు చెదలు పట్టాయి. అడ్డాకుల తయారీకి మంజూరు చేసిన ప్రెస్సింగ్ మిషన్లకు ఒక్కచోటయినా విద్యుత్ సరఫరా చేయలేదు. ఉదయపురం, పనసభద్ర, నాగర ప్రెస్సింగ్ మిషన్లు వృథాగా పడి ఉన్నాయి. వర్మీ కంపోస్టు తయారీ కోసం నిర్మించిన షెడ్లు అన్నీ శిథిలమయ్యాయి. దీంతో ఒక్కో యూనిట్‌పై వెచ్చించిన రూ. 70 వేలు వృథా అయ్యాయి. ఇలా అన్ని రకాల పథకాలు మూలకు చేరినా ప్రభుత్వానికి చీమ కుట్టనట్లయినా లేదు. మూలకు చేరిన యూనిట్లను పునరుద్ధరిస్తే ప్రయోజనం కలుగుతుందని గిరిజన యువకులు అంటున్నారు. ప్రభుత్వ పరంగా ఒరిగే ప్రయోజనం ఏదీ లేదని వీఎస్ఎస్ సభ్యులు అవేదన చెందుతున్నారు.


నాగరలోనిర్మించిన సామాజిక భవనం దుస్థితి

యువకులకు ఉపాధి కరువైంది



వన సంరక్షణ సమితుల ఆధ్వర్యంలో అటవీ భూమిని అటవీ హక్కుల చట్టం కింద మినహాయించారు. ఇలా వేలాది ఎకరాల భూమిపై గిరిజనులకు హక్కులు లేకుండా చేశారు. వీఎస్ఎస్‌ల ద్వారా అభివృద్ధి చేపట్టకపోవడంతో గిరిజనులకు ఉపాధి కరువైంది. తక్షణం ఈ భూములు గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి.

కోలక లక్ష్మణమూర్తి, మాజీ ఎమ్మెల్యే

భక్తులతో కిటకిటలాడిన తోటపల్లి

తోటపల్లి (గరుగుబిల్లి): తోటపల్లి శ్రీవేంకటేశ్వర, కోదండ రామస్వామి ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. పరిసర ప్రాంతాల నుంచి అధికంగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఉభయ దేవాలయాల్లో నిత్య పూజలు చేశారు. అనంతరం భక్తులకు సర్వ దర్శనం కల్పించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదంతో పాటు అన్నసమారాధనను ఆలయ ఈవో వి.ప్రకాశరావు సమకూర్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా ఆలయ సిబ్బంది మార్కొండ మురళీనాయుడు, మరిశర్ల బలరాంనాయుడు, జి.శ్రీధర్, తదితరులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.


స్వామివారిని దర్శించుకొనేందుకు వచ్చిన భక్తులు

చురుగ్గా రహదారి మరమ్మతులు

గరుగుబిల్లి: మండలంలోని ప్రధాన రహదారి పనులు చురుగ్గా నిర్వహిస్తున్నారు. ఉల్లిభద్ర నుంచి రావుపల్లి శివారు వరకు రహదారి గోతులమయమైంది. ఈ రహదారి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు రూ. 12.785 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో 7 కిలో మీటర్ల మేర బీటీ రహదారి, అలాగే ఇరువైపులా బెర్మ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రస్తుతం కొంతమేర రోలింగ్ చేస్తున్నారు. రహదారి పనులు ప్రారంభించక ముందు చేస్తున్న మరమ్మతులు సక్రమంగా నిర్వహించేలా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.


రహదారి గోతులను పూడ్చుతున్న దృశ్యం

పశుగ్రాస క్షేత్రాలు ఉపయుక్తం

కొత్తవలస: పశుగ్రాసం కొరత తీర్చేందుకు ప్రభుత్వం చంద్రన్న పశుగ్రాస క్షేత్రాల పథకం ప్రవేశపెట్టిందని జ డ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ అన్నారు. శనివారం ఆమె కొత్తవలసలోని ప్రాంతీయ పశు సంవర్ధక శాఖ కా ర్యాలయంలో పశుగ్రాస క్షేత్రాల రైతులకు చెక్‌లను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి వ సతి ఉన్న భూములను లీజుకు తీసుకుని ఆసక్తి గల రై తులకు పశుగ్రాసం పెంపకానికి అప్పగిస్తారన్నారు. మం డల పశువైద్యాధికారి కోరాడ గాయత్రి, వెలుగు ఏపీఎం ఉమా మహేశ్వరావు మాట్లాడుతూ మండలంలో 30 ఎక రాలను లీజుకు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో కోళ్ల వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.


లీజుదారులకు చెక్‌లు అందిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ

పూర్తిస్థాయి విద్యుత్ సరఫరా చేయరా?

గరుగుబిల్లి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌కు బ్రేకర్ రాకపోవడంతో సరఫరాలో జాప్యం కలుగుతోంది. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో రెండు బ్రేకర్లకు గాను ఒకటి మరమ్మతులకు గురైంది. మరమ్మతులకు గురైన బ్రేకర్‌ను పరిశీలించి సిఫార్సు చేసినా నేటికీ రాలేదు. ప్రస్తుతం ఒకటే ఉండటంతో అధిక సరఫరా అయిన సమయంలో ట్రిప్ అయిన పరిస్థితి ఏర్పడుతుంది. రెండో బ్రేకర్‌కు అవసరమైన సామగ్రి వేరే ప్రాంతం నుంచి రావలసి ఉందని అధికారులు తెలిపారు. గత మూడు నెలలగా సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వరి ఉభాల్లో రైతులు బిజిగా ఉన్నారు. గ్రామాల్లో రైతులు ఎక్కువగా 3ఫేస్ మోటార్లపై ఆధారపడి ఉండటంతో సరఫరా ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని విధంగా ఉంది. విద్యుత్ బ్రేకర్ సమస్యతో రైతులు తీవ్రంగా ఇబ్బందులకు లోనవుతున్నారు. పరికరాలు ఈ ప్రాంతంలో లేకపోవడంతో ఆలస్యమవుతుందని ఏఈ ఆర్‌వీడీ భాస్కరరావు తెలిపారు. ఒకవైపు సిబ్బంది కొరత, మరోవైపు బ్రేకర్ సమస్యతో సిబ్బంది సతమతమవుతున్నారు.


బ్రేకర్ మరమ్మతులకు గురైన సబ్‌స్టేషన్

చైనా ఉత్పత్తులను బహిష్కరించండి

బొబ్బిలి: భారతదేశంలో చైనా ఉత్పత్తులను విక్రయిం చకుండా, బహిష్కరించి, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిం చాలని ఆర్ఎస్ఎస్ ప్రతినిధి పెంట స్వామి నాయుడు పిలుపునిచ్చారు. శనివారం చైనా వస్తువులకు వ్యతిరేకంగా పట్టణంలోని ఎన్‌టీఆర్ బొమ్మ సెంటర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, 1962 చైనాతో యుద్ధం తరువాత భారత్‌లోని 42,700 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని ఆక్రమించడమే కాకుండా మరో 90 వేల చదరపు మీటర్ల భూభాగాన్ని స్వాధీనం చేసుకోవాలని చూస్తుందన్నారు. 1962 తరువాత చైనా సైనికులు 1500 సార్లు భారత్‌లోకి చొరబడ్డారని, అయినప్పటికీ మన జవాన్లు సరైన రీతిలో బుద్ధి చెప్పార న్నారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం చైనాకు రూ.58,500 కోట్లు విలువైన వస్తువులు ఎగుమతి చేస్తే, చైనా నుంచి రూ.4 లక్షల 1700 కోట్లు విలువల వస్తువులు దిగుమతి అవుతున్నాయని తెలిపారు.

'బిల్లు' నిలుపుదల చేయాలి


బొబ్బిలి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న స్వయం పోషిత బిల్లును నిలుపుదల చేయాలని ఏపీ విద్యాపరిరక్షణ కమిటీ కన్వీనర్ జేసీ రాజు తెలిపారు. శనివారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో స్వయం పోషిత పాఠశాల బిల్లుకు సంబందించిన గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను కార్పొరేట్ సంస్థ చేతిలో పెట్టడానికి ఒక చట్టాన్ని తీసుకువచ్చిందని, దీంతో ఉపాధ్యాయుల హక్కులు, విద్యార్థుల హక్కులు హరిస్తాయని ఆవేదన చెందారు. ఆర్థిక దోపిడీ పెరుగుతుందని, ఈ తరుణంలో జీవో రద్దుకు మూకుమ్మడి పోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి అల్లు రామినాయుటు, స్టేట్ కౌన్సిలర్ గంట సత్యనారాయణ, ప్రతినిధులు సీహెచ్ రామారావు పాల్గొన్నారు.

ఎందుకీ భవన నిర్మాణం ?

- లక్షలు వృథా.. లక్ష్యం శూన్యం
- బీజే పురం వసతిగృహం దుస్థితి
- విద్యార్థులు లేరని ఎత్తివేత

బీజే పురం (జియ్యమ్మవలస): బీజే పురం పంచాయతీ కేంద్రంలో నిర్మించిన వసతిగృహం పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ భవనానికి సాంఘిక సంక్షేమశాఖ నిధులు రూ. 80 లక్షలు వెచ్చించారు. 2013 నవంబర్ 24న శంకుస్థాపన చేసి ఏడాది కాలంలోనే నిర్మాణాన్ని పూర్తి చేశారు. భవనం నిర్మించినప్పటికీ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం మూడేళ్లుగా అద్దె కొంపలోనే కొనసాగుతూ వచ్చింది. తీరా బాలికల లేరని కారణంతో వసతిగృహం ప్రభుత్వం ఎత్తివేసింది. వాస్తవానికి ఈ భవనం ప్రారంభించి ఉంటే ఇక్కడ చాలామంది బాలి కలు చేరేవారు. దీంతో ఈ భవనం నాలుగేళ్లుగా వృథాగానే ఉంది.

ఇదిలా ఉండగా ఈ నూతన భవనంలోకి జియ్యమ్మవలస బీసీ వసతిగృహం మార్చాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మారిస్తే 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న జియ్యమ్మవలస ఉన్నత పాఠశాలకు విద్యార్థులు వెళ్లి రావడం అంటే కష్టమే. ఇలా అయితే కేవలం 100 మీటర్ల దూరంలో ఉన్న బీజే పురం ఉన్నత పాఠశాల వసతి గృహం విద్యార్థులందరినీ చేరిస్తే మంచిదని విద్యార్థులు అభిప్రా యపడుతున్నారు. దీనంతటికీ కారణం ప్రభుత్వ అశ్రద్ధేనని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో లక్షలు వెచ్చించి ఎంతో సదుద్దేశంలో నిర్మించ విలువైన భనాన్ని ప్రస్తుత ప్రభుత్వం అనాలోచితంగా విడిచిపెట్టడం దారుణమని స్థానికులు అంటున్నారు.


బీజే పురంలో వృథా ఉన్న వసతిగృహ భవనం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమాను బంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

గంజాయి కేరాఫ్ విజయనగరం

పట్టుకున్నారు. సుమారు ఏడు క్వింటాళ్ల నిల్వలు పట్టుకున్నారు. అలాగే విజయనగరం పోలీసులు 4.12 క్వింటాళ్ల గంజాయి నిల్వలను స్వాధీన పర్చుకున్నారు. గంట్యాడలో పట్టుబడ్డ నిల్వలను వ్యాన్‌లో తీసుకెళ్తున్నారు. నిందితులు పరారయ్యారు. విజయనగరంలో పట్టుబడ్డ నిల్వల విషయంలో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిని బట్టి గంజాయి రవాణా ఒకే మార్గం ద్వారా కాకుండా దారులు మరల్చడం కనిపించింది.

మహారాష్ట్రకు ఎగుమతి

గంజాయి అధికంగా బాలీవుడ్ సినీ పరిశ్రమగా వర్థిల్లుతున్న మహారాష్ట్రలోని ముంబయి నగరంతో పాటు వివిధ నగరాలకు తరలిస్తున్నారు. గంజాయి పొగను పీల్చడం ద్వారా తీవ్రమైన మత్తును పొందుతున్నారు. డ్రగ్స్, మత్తు పానీయాల్లో దీనిని వాడటం ద్వారా కిక్కు కోసం ఈ నిల్వలను విరివిగా వాడుతున్నట్లు తెలుస్తోంది. అనేక మంది ప్రముఖులు సైతం డ్రగ్స్‌మాఫియాలో చేతులు కలిపి నేరాలకు పాల్పడుతున్న పరిస్థితిని మనం చూస్తూనే ఉన్నాం. ఈ విధంగా సంపాదనకు సులువైన మార్గంగా అనేకమంది ఈ తప్పుడు మార్గాన్ని ఎన్నుకుంటున్నారు.

నిఘా మరింత అవసరం

అక్రమ రవాణా వ్యవస్థపై మరింత కఠినంగా నిఘా వర్గాలు వ్యవహరించాల్సి ఉంది. అనేక సార్లు అక్రమ రవాణాకు పాల్పడ్డ వారు ఏదో ఒక రోజున మాత్రమే పట్టుబడుతుంటారు. అలా కాకుండా నిఘా వర్గాలు సంయుక్తంగా గంజాయి రవాణాపై దృష్టి పెట్టాల్సి ఉంది. పోలీస్ శాఖ తప్పించి మిగిలిన ఎక్సైజ్, ఇంటిలిజెన్స్, రవాణా శాఖ తదితర నిఘా వర్గాలేవీ ఇటువంటి అక్రమ రవాణాపై దృష్టి పెట్టుడం లేదు. ప్రస్తుతం అక్రమ వ్యాపారాలు విస్తృతం కావటం, దారులు మార్చి రవాణాకు పాల్పడుతున్న కారణంగా నిఘాను మరింత కట్టుదిట్టం చేయాల్సి ఉంది. ప్రతి సంఘటన తమ ఆధీనంలోకి తీసుకు వచ్చే విధంగా నిఘా వర్గాలు వ్యవహించాలి.

కఠిన శిక్షలు ఉన్నా..

గంజాయి తరలించే కేసుల్లో కోర్టులు కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. తీవ్రమైన నేరంగానే భావిస్తున్నట్లు స్పష్టమవుతున్నది. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డ కేసుల్లో ఇటీవల ఒక కేసుకు సంబంధించి విజయనగరం కోర్టు తీర్పు చెప్పింది. ఇద్దరు నిందితులున్న ఆ కేసులో 15 ఏళ్ల చొప్పున కారాగార శిక్ష విధించింది. అంతే కాకుండా రూ.లక్ష చొప్పున జరిమానా కూడా విధిస్తున్నట్టు ప్రకటించింది.

టన్నుల స్థాయికి చేరిన వ్యాపారం

ఐదేళ్ల కిందట గంజాయి రవాణా కేజీల్లో మాత్రమే జరిగేది. ఐదు కిలోలు, 50 కిలోలను పట్టుకునేవారు. ఇపుడు ఏకంగా క్వింటాళ్ల నుంచి టన్నులకు చేరుకుంది. శనివారం పట్టుబడ్డ నిల్వలే ఇందుకు ఉదాహరణ. విజయనగరం పోలీసులు 412 కిలోలు, గంట్యాడ పోలీసులు 700 కిలోలు పట్టుకున్నారు. అంటే 1.112 టన్నుల గంజాయిని పట్టుకున్నారు. గంజాయిని భారీగా వినియోగిస్తున్న పరిస్థితికి ఇది అద్దం పడుతున్నది. ఈ పరిస్థితిలో నిఘా వర్గాలు మరింత అప్రమత్తంగా ఉండాలి.

700 కిలోల గంజాయి స్వాధీనం

(గంట్యాడ)

జిల్లా మీదుగా తరలిస్తున్న గంజాయిని గంట్యాడ పోలీసులు శనివారం పట్టుకున్నారు. సుమారు 700 కిలోలు సాధ్వీనం చేసుకున్నారు. శనివారం వేకువజామున 3.30 గంటల సమయంలో విశాఖ జిల్లా అరుకు, అనంతగిరి ప్రాంతాల నుంచి వస్తున్న వ్యాన్‌ను చిలకలగెడ్డ సమీపంలో అటవీ శాఖ చెక్ పోస్టు వద్ద సిబ్బంది తనిఖీకి ప్రయత్నించారు. ఆపకుండా అతి వేగంతో డ్రైవర్ ముందుకు దూసుకెళ్లాడు. అనుమానం వచ్చి అటవీ శాఖ సిబ్బంది ఆ వాహనాన్ని పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఆచూకీ లేకపోవడంతో గంట్యాడ పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది ఆ రహదారి మీదుగా వెళ్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ కూడా వ్యాన్ ఆపకపోవడంతో పోలీసులు కూడా వేగంగా వెంబడించారు. గంట్యాడ నుంచి విజయనగరం వెళ్తున్న రహదారిలో నరవ గ్రామ సమీపంలో రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతుండడంతో ముందుకెల్లే అవకాశం లేక డ్రైవర్ అక్కడ వాహనాన్ని ఆపేసి పరారయ్యాడు. వాహనాన్ని పోలీసులు స్టేషన్‌కు తరలించి సోదా చేయగా 32 బస్తాల్లో దాదాపు 700 కిలోల గంజాయిని గుర్తించారు. డ్రైవర్ ఎస్.కోట మండల ఐతన్నపాలెంకు చెందిన రౌతు సూరిదేముడుగా గుర్తించి అతని కోసం గాలిస్తున్నారు. డ్రైవర్ భార్యను విచారించారు. ఆ వ్యాన్ చిలకలగెడ్డ పంచాయతీ సర్పంచ్ జన్ని అప్పారావు పేరున ఉంది. ఈయనను కూడా పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చి విచారిస్తున్నారు.

విజయనగరంలో 412 కిలోలు

(విజయనగరం క్రైం)

విజయనగరం పట్టణం మీదుగా గంజాయి తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు అడ్డగించి 412 కిలోల గంజాయిని శనివారం స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేశారు. విజయనగరం డీఎస్పీ ఏవీ రమణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

గంటూరు జిల్లా కొల్లిపర మండలం వల్లాబాపురానికి చెందిన ఆవుత శివశంకర్ రెడ్డి లారీ డ్రైవర్‌గానూ, నెల్లూరు జిల్లా వడ్డేరగూడంకు చెందిన తురక్కా దుర్గారావు క్లీనర్‌గా పనిచేస్తున్నారు. వీరు కొద్దిరోజులుగా విశాఖపట్నంలోని అశోక్‌నగర్‌లో ఉంటున్నారు. విశాఖ జిల్లా జీకే వీధి మండలం దారకొండపంచాయతీ కుమ్మరి తోట గ్రామానికి చెందిన కిలో చిన్నారావు వద్ద నిత్యం గంజాయి కొంటుంటారు. లారీ క్యాబిన్‌లో రవాణా చేస్తూ మహారాష్ట్రకు చెందిన లైలాశంకర్ అనే వ్యక్తికి గంజాయిని విక్రయిస్తుంటారు. ఇదే విధంగా శనివారం కూడా పెద్ద మొత్తంలో గంజాయి తీసుకెళ్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. విజయనగరం వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ జీఏవీ రమణ, సిబ్బంది విజయనగరం ఎత్తుబ్రిడ్జి సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా విశాఖ నుంచి వస్తున్న లారీని ఆపి తనిఖీ చేశారు. క్యాబిన్‌లో 200 ప్యాకెట్ల(400కేజీలు) గంజాయిని గుర్తించారు. లారీ డ్రైవరు, క్లీనర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా మూడో వ్యక్తి చిన్నారావు రైల్వేస్టేషన్ వద్ద ఉన్నాడని తెలుసుకుని అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి మరో 12 కేజీల (ఆరు ప్యాకెట్లు) గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న లారీని విజయవాడ భవానీపురానికి చెందిన ఇమ్మినేని శంకరరావు, గుంటూరు జిల్లా పెనమలూరుకు చెందిన మైనేని సీతారామయ్య కలసి కొనుగోలు చేశారు. డ్రైవరు శివశంకర్‌రెడ్డికి లారీ అప్పగించి కొంత కాలంగా లారీ సరుకుతో పాటు గంజాయిని కూడా అక్రమంగా రవాణా చేయిస్తున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

ఆ'నంద'ం దూరం

(మొదటి పేజీ తరువాయి) మరణించడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస మరణాలతో తామంతా తల్లడిల్లిపోతున్నా మని మాజీ సర్పంచ్ బిడ్డక అప్పలస్వామి వాపోయారు. మరణించిన వారిలో ఇద్దరు వృద్ధాప్యం వల్ల, ఒకరు హృద్రోగం, మరొకరు మూర్ఛ వ్యాధితో ప్రాణాలు విడిచినట్టు వైద్యులు చెబుతున్నారు. ఈ విషయం తెలియడంతో ఏజేసీ నాగేశ్వరరావు శనివారం గ్రామానికి తరలివచ్చి పరిస్థితి సమీక్షించి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో పరిస్థితి, మరణాలకు కారణాలను జిల్లా మలేరియా అధికారి రవికుమార్‌రెడ్డి, సాలూరు మలేరియా అధికారి కలిపిండి సంగమేశ్వరరావులు ఆయనకు వివరించారు. శంబర పీహెచ్‌సీ వైద్యాధికారి జ్యోతి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.

పరిస్థితిని సమీక్షించాం: ఏజేసీ నాగేశ్వరరావు

నందలో పరిస్థితులను సమీక్షించామని అదనపు జాయింట్ కలెక్టర్ కె. నాగేశ్వరరావు అన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజారావు భార్య బలహీనంగా ఉందని, పోషకాహారం లోపంలా కన్పిస్తుండడంతో తక్షణ చర్యలు తీసుకోవాలని డీఎంవో రవికుమార్‌కు సూచించారు. మరణాలకు జ్వరాలు కారణం కాదన్నారు. వృద్ధాప్యం, హృద్రోగం, మూర్ఛ తదితర కారణాలుగా తమ పరిశీలనలో తేలిందన్నారు.

మరణాలకు మలేరియా కారణం కాదు: డీఎంవో రవికుమార్

నందలో వరుసగా ఐదుగురు మరణించిన ఘటనలో మలేరియా కారణం కాదని జిల్లా మలేరియా అధికారి రవికుమార్‌రెడ్డి వివరణ ఇచ్చారు. మలేరియా వ్యాప్తికి గ్రామంలో తక్కువ అవకాశాలున్నాయన్నారు. గత నెల 29న ఏసీఎం స్ప్రేయింగ్‌తో పాటు యాంటీ లార్వా ఆపరేషన్‌ను పలుమార్లు చేపట్టిన దృష్ట్యా గిరిజనులకు స్థైర్యం కల్పించడానికి వైద్యశిబిరాన్ని కొద్దిరోజుల పాటు గ్రామంలో నిర్వహిస్తామన్నారు.

యాచకులకు విముక్తి

(విజయనగరం, ఆంధ్రజ్యోతి)

ఆర్టీసీ కాంప్లెక్స్‌లు.. రైల్వే స్టేషన్లు .. ప్రధాన జంక్షన్లు.. ఆలయాల ముంగిట ఇలా ఎక్కడ పడితే అక్కడ.. అమ్మా... అంటూ చేయిచాచే యాచకులు కనిపిస్తూ ఉంటారు. బతుకు తెరువు లేనివారు, కష్టపడలేని వారు, అంగ వైకల్యం కారణంగా ఏ పనీ చేయలేని వారు, కష్టపడేందుకు శరీరం సహకరించక, వృద్ధాప్యంలో కుటుంబ ఆసరా కోల్పోయిన వారు యాచకులుగా మారుతు న్నారు. ఇలాంటి వారు పట్టణ ప్రాంతాల్లో ఎంత మంది ఉన్నారు? ఎందుకీ బాట పట్టారనే విషయాలపై ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. ఇందులో భాగంగా విజయన గరం పురపాలక సంఘం పరిధిలో సర్వే వేగవంతంగా సాగుతోంది. ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను కూడా రూపొందించి యాచకుల వివరాలను అందులో నిక్షిప్తం చేస్తున్నారు. పేరు, గ్రామం, కుటుంబ నేపథ్యం, యాచనకు గల కారణాలు తెలుసుకుంటున్నారు.


జిల్లాలోని విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు మున్సిపాలిటీలతో పాటు నెల్లిమర్ల నగరపంచాయతీలో యాచకులను గుర్తించనున్నారు. జిల్లాలోని ప్రధాన ఆలయాల వద్ద కూడా వీరి సంఖ్య ఎక్కువగానే కనిపిస్తోంది. ముందుగా అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వారిని గుర్తించి వారికి భోజన సౌకర్యాలు అందించి, రోడ్లపై అడుక్కునే పరిస్థితి నుంచి తప్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. పగలంతా రోడ్లపై, రైల్వే, బస్ కాంప్లెక్స్‌లు, గుడులు.. గోపురాల వద్ద యాచన చేసి రాత్రి పూట కూడా రోడ్లపైనే తలదాచుకుని ఇబ్బంది పడుతున్న వారికి పునరావాసం కల్పించనున్నారు. పూర్తిగా ఆధారం, తల దాచుకునే షెల్టర్ లేని వారికి రాత్రి భోజనం, నిద్రించేందుకు వీలుగా పునరావసం కల్పించే ఆలోచన చేస్తున్నారు.

చికెన్ ధరలు



	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	70	78
విత్‌స్కిన్	150	129
స్కిన్‌లెస్	160	152

కోడి గుడ్లు (నెక్)



విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

జంతర్‌మంతర్

1. క్రాపారం ▸..........................
2. ఆయలం ▸..........................
3. కరంర్పూ ▸..........................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸......................
2. YRAE ▸......................
3. TECU ▸......................

పదాలు కనుక్కోండి


APRIL
WORD SEARCH



a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS
- showers
- underground
- daffodil
- tulip
- bloom
- taurus
- diamond
- earth
- easter
- passover
- fool

బొమ్మ గీయండి




దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?
బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.
టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE



అమ్మవారికి పూజలు చేస్తున్న వేదపండితులు

లోక కల్యాణార్థం చండీ హోమం

పార్వతీపురం టౌన్: పట్టణంలో దుర్గగుడి వీధిలోని శ్రీసర్వ మంగళాదేవి పీఠం వ్యవస్థాపకుడు మురపాక కాళిదాసుశర్మ ఆధ్వ ర్యంలో లోక కల్యాణార్థం కోసం శనివారం హోమ సహస్ర చండీ యాగం చేపట్టారు. యజ్ఞకర్తలు మలిచేటి రాజీవ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కాళిదాసు శర్మ, రుత్వికులు విఘ్నేశ్వర పూజ లు చేయించారు. సాయంత్రం 5 గంటల నుంచి సహస్ర లింగా ర్చన శతరుద్రీయం, మన్యుసూక్త, రుద్ర, సుదర్శన హోమాలు, అష్టదిగ్బలి నీరాజన మంత్ర పుష్పస్వస్తి వాచనములు చేశారు. అలాగే శ్రీసర్వమంగళాదేవి రాజరాజేశ్వరీగా భక్తులకు దర్శనమి చ్చారు. సిద్ధా రాఘవరావు షష్టి పూర్తి మహోత్సవ సందర్భంగా శ్రీచక్ర అర్చన, ఆయుష్ శాంతి హోమాలు చేయించారు.

విరివిగా సుగంధ ద్రవ్యాలు

కురుపాం రూరల్: రుచికరమైన పదార్థాలు వండాలంటే సుగంధ ద్రవ్యా లు తప్పనిసరి. మార్కెట్లో వివిధ రకాల మసాలా పొడులు అందుబాటులో ఉన్నప్పటికీ, సుగంధ ద్రవ్యాల మిశ్ర మాలు కొనుగోలు చేసి, సొంతంగా మసాలా పొడి చేసేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు. అయితే ఏలకలు, లవంగాలు, దాల్చిన చెక్క, పులావు పు వ్వు, జీలకర్ర, ఆవాలు, జీడిపప్పు తదితర సుగంధ ద్రవ్యాలు పార్వతీపురం ఏజెన్సీ లో విరివిగా లభిస్తున్నాయి.



ఏజెన్సీలో విక్రయిస్తున్న సుగంధ ద్రవ్యాలు

జిల్లాకు 3.80 లక్షల దోమతెరలు

సాలూరు రూరల్: జిల్లాకు 3.80 లక్షల త్రైవాన్ దోమతెరలు రానున్నట్టు జిల్లా మలేరియా అధికారి (డీఎంవో) రవికుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. గతేడాది అక్టోబరులో 71872 దోమతెరలు పంపిణీ చేశామన్నారు. తాజాగా నిబంధనల ప్రకారం పంపిణీ చేస్తామని, ఇందుకు పీహెచ్‌సీల వారిగా కార్యాచరణకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ ఏడాది జిల్లాలో మలేరియా వల్ల ఒక్కరు కూడా మరణించలేదని, 2.06 లక్షల రక్త పూతలు సేకరించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 1589 మంది మలేరియా వ్యాధి గ్రస్థులు గుర్తించామని, గతేడాది జూలైలో 459 మంది రోగులు ఉండగా, ఈ ఏడాది అదే నెలకు 123 మంది మాత్రమే ఉన్నార న్నారు. జిల్లాలో మలేరియా తగ్గుముఖం పట్టడానికి వైద్యసిబ్బంది విస్తృత సేవలే కారణమన్నారు. వైద్యసిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి, గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య భద్రతలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సాలూరు మలేరియా సబ్ యూనిట్ అధికారి కలిపిండి సంగమేశ్వరరావు, శంబర పీహెచ్‌సీ వైద్యాధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మీరే.. సమస్యలకు పరిష్కారం చూపాలి

- **రెవెన్యూ గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్, జేసీకి విన్నవించుకున్న ఉద్యోగులు**





కలెక్టర్ వివేక్ యాదవ్‌కు వినతిపత్రం అందిస్తున్న గోవింద్, హాజరైన ఉద్యోగులు

కలెక్టరేట్: చాలా రోజులు నుంచి పదోన్నతులు లేక ఇబ్బంది పడుతున్నాం. సర్వీసు సమస్యలు వెంటాడుతున్నాయి. క్షేత్ర స్థాయి అధికారులను క్రమబద్ధీకరణ చేయలేదు. సమస్యలకు మీరే పరిష్కారం చూపాలంటూ రెవెన్యూ ఉద్యోగులు కలెక్టర్ వివేక్ యాదవ్, జేసీ లఠ్కర్ ముందు మొర పెట్టుకున్నారు. జిల్లాలో తొలిసారిగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సమస్యలపై వినతులు అందించారు. ముందుగా రెవెన్యూ సర్వీసెస్ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాడి గోవింద, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పేడాడ జనార్దనరావులు ఉద్యోగుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సీనియార్టీ ప్రకారం డీటీలను తహసీల్దార్ కార్యాలయాల్లో హెచ్‌డీటీ పోస్టుల్లో నియమించాలని, సీనియర్ ఆసిస్టెంట్లు, ఆర్ఐ కోర్సు పూర్తి చేసిన సీనియర్ ఆసిస్టెంట్లకు డీటీలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్ఐలు పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారని, ప్రోటోకాల్‌కు ముగ్గురు ఆర్ఐలు ఉండాల్సి ఉండగా, ఒక్కరు మాత్రమే ఉన్నారని వివరించారు. ఎన్నికల డీటీలకు జూన్, జూలై జీతాలు మంజూరు కాలేదని తెలియజేశారు. తహసీల్దార్ల వాహనాల అద్దె ఆరు నెలలు నుంచి మంజూరు కాలేదని, కొంతమంది తహసీల్దార్లు, డీటీ, సీనియర్ జూనియర్, ఆసిస్టెంట్లపై పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణ చర్యలు పూర్తి చేయాలని కోరారు. అలాగే వీఆర్వో, వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు సింహాచలం, కె.శ్రీనివాసరావులు కలెక్టర్‌కు వినతిపత్రం అంజేశారు. అనంతరం కలెక్టర్ వివేక్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు తెలుసుకుని, సమస్య జిల్లాస్థాయిలో ఉంటే పరిష్కరిస్తామని, రాష్ట్రస్థాయి సమస్య అయితే సీసీఎల్ఏకు లేఖ రాస్తామని హామీనిచ్చారు. సర్వీసు క్రమబద్ధీకరణను పరిష్కారిస్తామని, వీఆర్వోలు పనిచేసే చోట నివాసం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఆర్ఎస్ రాజకుమార్, కలెక్టరేట్ ఏవో రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

గరివిడి: గరివిడిలో గల గోదావరి దేవిషరాఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ రవి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడకులు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, విద్యార్థినులచే కృష్ణుడు, గోపికలు వేషధారణ వేయించి, నృత్యాలు చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు

మరుగుదొడ్ల నిర్వహణపై అసంతృప్తి

కలెక్ట రేట్: విజయనగరం కలెక్టరేట్ అవరణలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణపై కలెక్టర్ వివేక్ యాదవ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్లు అన్ని శుభ్రంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, నీటి సదుపాయం కల్పించకపోవడంతో అసహనం వ్యకం చేశారు. సక్రమంగా లేకపోవడంతో కార్యాలయానికి వచ్చే సందర్శకులు తీవ్ర ఆసౌకర్యానికి గురౌతున్నారని పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీలోగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించి, నివేదికలు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. 15 శాఖలకు సంబంధించి మరుగుదొడ్లకు నీటి సదుపాయం కల్పించకపోతే ఆయా కార్యాలయాలను గుర్తించి, కలెక్టరేట్ సముదాయం నుంచి బయటకు పంపిస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

28 నుంచి విజయనగరం క్రికెట్ ట్రోఫీ పోటీలు

విజయనగం టౌన్: పట్టణంలో ఈనెల 28 నుంచి వచ్చే నెల 18వ తేదీ వరకు విజయనగరం ట్రోఫీ క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్టు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరుణకుమార్ తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రా ప్రెసిడెంట్ జట్టు, ఆంధ్రా క్రికెట్ జట్టు, నైరోపి క్రికెట్, గుజరాత్ క్రికెట్ అసోసియేషన్, ఓఎన్‌జేసీ, బరోడా, ఇండియన్ ఆయిల్, హెచ్‌డబ్ల్యూ క్రికెట్ అసోసియేషన్ జట్లు పాల్గొంటాయని చెప్పారు. దీనికి సంబంధించి కరపత్రాలను శనివారం ఆంధ్రా కిక్రెట్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మ్యాచ్‌లు పోటీలు విశాఖ స్టేడియంతోపాటు విజ్జి స్టేడియం, ఏసీఏ క్రికెట్ స్టేడియం, ఎంవీజీఆర్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పూల్-ఎ, పూల్-బి కేటగిరిల్లో మ్యాచ్‌లు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కెప్టెన్ డాక్టర్ కెన్జన్ సురభా, ఎ.త్రినాథరెడ్డి, జీవీ సన్యాసిరాజు, డాక్టర్ దేవవర్మ, ఎం.వాసుదేవరాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

- **నేటి నుంచి వాలీబాల్ పోటీలు**

పార్వతీపురం టౌన్: పట్టణంలోని కొత్తవలస ఎస్‌వీడీ కళాశాలలో ఈనెల 13 నుంచి రెండు రోజుల పాటు ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ చలపతిరావు తెలిపారు. శనివారం ఆయన పీఈటీ ఎం.వాసుదేవరావు నాయుడుతో కలిసి క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పోటీలను ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ ప్రారంభిస్తారని, 14న ఫైనల్ ఉంటుందని తెలిపారు. అలాగే దాడి మృత్యుంజయరావు బ్లాక్ ప్రారంభం కూడా అదే రోజున ఉంటుందని చెప్పారు. క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్టు చెప్పారు.



సుకన్య పథకం.. ఆడపిల్లలకు వరం

● పదేళ్లలోపు పిల్లలు అర్హులు
● ఒకే ఇంటిలో ఇద్దరు ఉన్నా అవకాశం

(కొమరాడ)

ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులు దిగులు చెందాల్సిన పనిలేదు. ఆ బిడ్డను మహాలక్ష్మిగా మార్చే బృహత్తరమైన సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2014 డిసెంబర్ 2న ప్రవేశపెట్టింది. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి పదేళ్లలోపు వయసు ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. ఒకే ఇంటిలో ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నా ప్రయోజనం పొందవచ్చు. అలాగే ఒకే కాన్పులో ముగ్గురు ఆడ పిల్లలు జన్మించినా ఈ పథకం వర్తిస్తుంది. స్థానికంగా ఉన్న బ్యాంకు/పోస్టాఫీసుల్లో కనిష్ఠంగా ఏడాదికి రూ.12 వేలు, గరిష్ఠంగా రూ.1.50 లక్షలు పొదుపు చేస్తే పాపకు 21 ఏళ్ల వయసు వచ్చే నాటికి కనిష్ఠంగా పొదుపు చేసుకుంటే రూ.6 లక్షలు, గరిష్ఠంగా పొదుపు చేసుకుంటే రూ.75 లక్షలు పొందవచ్చు.

ఎంత పొదుపు చేస్తే... ఎంత వస్తుంది...

నెలకు కట్టాల్సింది	ఏడాదికి కట్టింది (రూ.)	14 ఏళ్లకు కట్టింది (రూ.)	21 ఏళ్లకు వచ్చేది (రూ.)
1000	12,000	1.68 లక్షలు	6,07,128
2,500	20,000	4.20 లక్షలు	15,17,820
5,000	60,000	8.40 లక్షలు	30,35,640
7,500	90,000	12.60 లక్షలు	45,53,460
10000	1.20 లక్షలు	16.80 లక్షలు	60,71,250
12,500	1.50 లక్షలు	21 లక్షలు	75,89,103

పొదుపు వివరాలు



నెలకు రూ.వెయ్యి చొప్పున ఏడాదికి రూ.12 వేలు చెల్లిస్తే మీ పాప పేరున 14ఏళ్ల పాటు మొత్తం రూ.1.68 లక్షలు పొదుపు చేస్తే పాపకు 21 ఏళ్ల తర్వాత ప్రస్తుతం ఉన్న 9.20శాతం వడ్డీ ప్రకారం రూ.6,07,128 పొందవచ్చు. అదే నెలకు రూ.10 వేలు చొప్పున... ఏడాదికి రూ.1.20లక్షలు వంతున 14 ఏళ్లపాటు రూ.16.80 లక్షలు పొదుపు చేస్తే వారికి 21ఏళ్ల తర్వాత రూ.60,71,250 పొందవచ్చు. నెలకు వెయ్యి రూపాయలు చెల్లిస్తే వారు ఏదైనా కారణం చేత ఒకనెల ప్రీమియం చెల్లించలేకపోయినా ఆ తర్వాత నెలలో రెండు నెలల మొత్తం కట్టుకోవచ్చు. అలాగే ఏడాదికి సరిపడా మొత్తం నగదు ఒకసారి కట్టుకొనే వెసులబాటు ఉంది. 18 ఏళ్ల తర్వాత 50శాతం నగదు పాప పెళ్లి కోసం/ఉన్నత విద్యాభ్యాసానికి తీసుకొనే అవకావం ఉంది. ఈ పథకం కింద నగదు పొదుపు చేసుకున్న వారికి ఆదాయపన్ను చట్టం-1961 ప్రకారం సెక్షన్-80 ద్వారా పన్ను రాయితీ ప్రభుత్వం కల్పించింది.



చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న కార్మికులకు ఈఎస్ఐ భద్రత కల్పిస్తుంది. ఇందులో చందాదారులగా ఉన్నవారు తక్కువ చెల్లించి ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా ఆరోగ్య పరమైన సమస్యలకు ఈఎస్ఐ ఎంతగానో ఉపయోగపడుతుంది. చందాదారుతోపాటు కుటుంబ సభ్యులకు ఎటువంటి అనారోగ్యం చేసినా పైసా కూడా ఖర్చు లేకుండానే వైద్యం పొందవచ్చు. దీంతో మహిళలకు ఆరు నెలలు ప్రసూతి సెలవులు ఇస్తుంది. ఈ సమయంలో కొంత మొత్తంలో వేతనం చెల్లిస్తుంది. దివ్యాంగులతోపాటు పదవీ విరమణ చేసిన వారికి అనేక ప్రయోజనాలు కల్పించింది. ఇటువంటి వాటిపై అవగాహన లేక చాలామంది కార్మికులకు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' కథనం..

ఈఎస్ఐ బీమా.. ఆరోగ్యానికి ధీమా!

● 52 ఏళ్లుగా అందుబాటులో సేవలు...
● దివ్యాంగులకు, మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు..
● కార్మికుల్లో కొరవడిన అవగాహన

(మెరకముడిదాం)

శ్రమజీవులకు, ఆధారిత కుటుంబ సభ్యులకు ప్రమాదాలు సంబంవించినా, అరోగ్య సమస్యలు తలెత్తినా భరోసాగా ఉన్నా ఈఎస్ఐతో (కార్మికరాజ్య బీమా సంస్థ) బహుళ ప్రయోజనాలు పొందవచ్చు. 52ఏళ్లుగా ఈ సేవలు అందుబాటులో ఉన్నా సరైన అవగాహనలేకపోవడంతో వినియోగించుకుంటున్న వారు అంతంత మాత్రమే ఉన్నారు. తాజాగా ప్రభుత్వం కార్మిక చట్టాన్ని మరింత పటిష్ఠం చేసే పనిలో భాగంగా ప్రతి కార్మికుడికి, ఉగ్యోగికి ప్రయోజనం చేకూరేలా ఈఎస్ఐ సేవలు విస్తరించింది. కనీసం పదిమంది పనిచేసే దగ్గర ఈఎస్ఐ సేవలు అందించించేలా చర్యలు చేపట్టింది. 2016 సెప్టెంబరు నుంచి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో ఈ సేవలు మరింత విస్తరించారు. ఈఎస్ఐ వినియోగం, ఎవరికి వర్తిస్తుంది? విధి విధానాలు, నిబంధనలు, ఉపయోగాలు తదితర అంశాలపై ఇప్పుడు తెలుసుకుందాం...



వీరికి వర్తిస్తుంది...

ఏదైనా సంస్థలో రూ.21వేలు లోపు వేతనం అందుకుంటున్న ప్రతికార్మికుడు ఈఎస్ఐకు అర్హుడు. దివ్యాంగులకు వేతన పరిమితి రూ.25వేలు వరకు వర్తిస్తుంది. పనిచేస్తున్న కార్మికుడితోపాటు భర్త/భార్య, వారి పిల్లలు, తల్లిదండ్రులు, సోదరుల్లో రూ.ఐదు వేల కంటే తక్కువ ఆదాయం సంపాదిస్తున్నవారు అర్హులు. ఈ సేవలను కార్మికులు పనిచేస్తున్న సంస్థ యాజమాన్యం కల్పించాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈఎస్ఐలో చేరే ఆవకాశం ఉండదు. ఈసేవలు అమలు చేసేందుకు కార్మికుడి వేతనాల్లో 6.5శాతం చెల్లించాల్సి ఉంది. ఇందులో కార్మికులు 1.75శాతం, యాజమాన్యం 4.75శాతం చెల్లిస్తుంది.

దివ్యాంగులకు ప్రత్యేక అవకాశాలు...

కార్మికులుగా పనిచేస్తున్న దివ్యాంగులకు కార్మిక చట్టంలో ప్రత్యేక సదుపాయులు ఉన్నాయి. వీరు జీతం నుంచి 1.75శాతం ఈఎస్ఐ సంస్థకు చెల్లించాల్సి ఉంటుంది. యాజమాన్యం ఏమీ చెల్లించాల్సిన అవసరం లేదు. దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు యాజమాన్యానికి ఈ మినహాయింపు కల్పించింది.

మహిళా కార్మికులకు...

ఈఎస్ఐ చందాదారులుగా ఉన్న మహిళా కార్మికులకు ఆరు వారాలపాటు ప్రసూతి సెలవులు ఉంటాయి. దీనికి శతశాతం వేతనం చెల్లిస్తుంది. ఈఎస్ఐ సేవలు అందుబాటులో లేకపోతే రూ.ఐదు వేలు అదనంగా చెల్లిస్తుంది. కుటుంబ నియంత్రణలో భాగంగా వేసక్టమీ చేయించుకున్న కార్మికులకు ఏడు రోజులు, ట్యూబెక్టమీ చేయించుకున్న వారికి 14రోజులు ప్రత్యేక సెలవులు అందిస్తుంది.

వృద్ధాప్యంలో...

కార్మికుడు ఉద్యోగ విరమణకు ముందు కనీసం ఐదేళ్లపాటు చందాదారుడిగా ఉంటే వారికి విరమణ తర్వాత ఈఎస్ఐ సేవలు కొద్ది మొత్తంతో అందుతాయి. అర్హుడైన చందాదారుడు ఏడాదికి రూ.120 చెల్లిస్తే భార్యాభర్తలకు ఈఎస్ఐ సేవలు అందుబాటులో ఉంటాయి.

దహన ఖర్చులు...

ఈఎస్ఐ చందాదారుడైన కార్మికుడు/కార్మికురాలు మృతి చెందితే ఆ కుటుంబ సభ్యుల కు దహనఖర్చులు నిమిత్తం రూ.10వేలు అంది స్తుంది.



ప్రయోజనాలు ఇలా..

కార్మికుడు కార్మికరాజ్య బీమా సంస్థలో(ఈఎస్ఐ) సభ్యుడిగా ఉండి కనీసం 78రోజులు చందా చెల్లిస్తే ఆరు నెలలపాటు ఈఎస్ఐ సేవలు పొందేందుకు అర్హులు. అన్నిరకాల వైద్యసేవలు అందుబాటులో ఉంటాయి. వైద్యాధికారుల సిఫార్సుతో గుర్తించబడిన మల్టీ స్పెషాలటీ ఆసుపత్రిలో వైద్యం పొందవచ్చు. కార్మికుడు అస్వస్థతకు గురైతే వైద్యాధికారుల సలహా మేరకు ఏడాదిలో 91రోజులు వరకు 70శాతం వేతనం ఈఎస్ఐ సంస్థ చెల్లిస్తుంది. దీర్ఘాకాలిక 34రకాల వ్యాధులకు సంబంధించి 730రోజులపాటు వేతనం చెల్లిస్తుంది. కార్మికుడు విధి నిర్వహనలో గాని, విధులకు వస్తున్న మార్గంలోగాని ప్రమాదం సంభవించి అంగవైకల్యం ఏర్పడితే ఆ కార్మికుడికి సెలవులో ఉన్నతంకాలం 90శాతం వేతనం, తదుపరి ఆంగవైకల్యం దృష్ట్యా పింఛన్ ఈఎస్ఐ సంస్థ అందిస్తుంది. శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే జీవితాంతం శతశాతం వేతనం అందిస్తుంది. కార్మికుడు మరణిస్తే ఆధారిత కుటుంబ సభ్యులకు పింఛన్ అందిస్తుంది.

ఒకే ఐడీ కొనసాగించాలి

కార్మికులు ఉద్యోగ సమయంలో ఎన్ని సంస్థలు మారినా ఈఎస్ఐలో ఇదివరకే ఉన్న ఐడీ నెంబర్‌ను కొనసాగించాలని కార్మికులు కోరుతున్నారు. సంస్థలు మారిన తర్వాత కొత్త చందాదారులుగా చేరడం వల్ల అనేక విధాలుగా నష్టపోతున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే ఐడీని కొనసాగిస్తే కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పది మంది ఉంటే ఈఎస్ఐ సౌకర్యం



జిల్లాలో 2016 సెప్టెంబర్ నుంచి ఈఎస్ఐ సేవలు మరింత విస్తరించాం. ప్రతి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈఎస్ఐ సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నాం. పదిమందికి పైబడి కార్మికులు ఉన్న ఏ పరిశ్రమలోనైనా ఈఎస్ఐ సౌకర్యం లేనట్టు తెలిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. అలాగే సేవలు వినియోగంపై కార్మికుల్లో మరింత అవగాహన రావాల్సి ఉంది.

- పి.రమేష్‌కుమార్, ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్

మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు..

ఈఎస్ఐ చందాదారులుగా ఉన్న కార్మికులు మెరుగైన వైద్యసేవలు పొందేందుకు ఈఎస్ఐ వైద్యాధికారి సిఫార్సుతో మల్టీ స్పెషాలటీ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందవచ్చు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అనుబంధ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో కేర్(రాజాం), సాయి సూర్య డెంటల్, సింధూర ఆసుపత్రులు ఉన్నాయి. విజయనగరం జిల్లాలో మిమ్స్ (నెల్లిమర్ల), తిరుమల నర్సింగ్, పుష్పగిరి కంటి ఆసుపత్రి, మువ్వగోపాల ఆసుపత్రి, శ్రీసాయి సూపర్ స్పెషాలటీ ఆసుపత్రులు ఉన్నాయి.







ఊరేగింపులో బ్యాండ్ బాజా....

సందడే.. సందడి!

● పెళ్లిళ్లు.. గృహ ప్రవేశాలతో హడావుడి
● పట్టణానికి పెళ్లి శోభ
● ఎటు చూసినా విందు భోజనాలు
● నేడు కూడా ఇదే పరిస్థితి...



(విజయనగరం టౌన్)

శుభకార్యాలకు శ్రావణమాసం అనుకూలం. ఈ నెలలో పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఏడాది మాత్రం తక్కువ ముహూర్తాలే ఉండడంతో ఆయా రోజుల్లో చాలా ఎక్కువ పెళ్లిలు, గృహ ప్రవేశాలు జరుపుకుంటున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో ఎక్కువ శుభకార్యాలు జరుగుతుండడంతో విజయనగరం పట్టణంతోపాటు జిల్లాలోని దాదాపు అన్ని కల్యాణ మండపాలు బిజీగా మారాయి. వర్షా కాలం దృష్ట్యా కొన్ని నెలల ముందుగానే కల్యాణ పండపాలను రిజర్వు చేసుకున్నారు. 11వ తేదీన ఎక్కువ సంఖ్యలో పెళ్లిళ్లు జరగ్గా, 12న పెళ్లిళ్లతోపాటు, గృహప్రవేశాలు కూడా ఎక్కువగా జరిగాయి. దీంతో జిల్లా అంతటా హడావుడి నెలకొంది. విజయనగరం పట్టణంలోని అందరికీ ఇళ్ల పథకం కింద దాదాపు రెండు వేల ఇళ్లు ప్రారంభం కాగా, దాదాపు 300 ఇళ్లు పూర్తయి.. గృహప్రవేశాలు జరిగాయి. ఇక పెళ్లిళ్ల సందడి నేపథ్యంలో పట్టణంలోని ఏ ప్రాంతంలో చూసినా ఊరేగింపులు ఉత్సాహంగా జరిగాయి. ఈ ఊరేగింపుల్లో యువత నృత్యాలతో అలరించారు. మరోవైపు పెళ్లిళ్ల పుణ్యామాని గత వారం రోజులుగా విజయనగరం మార్కెట్ కొనుగోలుదారులతో కళకళలాడుతోంది. విందుభోజనాలకు అవసరమైన కూరగాయలు, పువ్వుల అమాంతం పెరిగాయి. విజయనగరం పట్టణంలోని దాదాపు 43 వరకూ చిన్న, పెద్ద కల్యాణ మండపాలు ఉన్నాయి. అన్ని కల్యాణ మండపాల్లో పెళ్లి బాజా మోగుతోంది. మొత్తానికి పట్టణానికి పెళ్లిశోభ వచ్చినట్టయింది.. ఆదివారం కూడా పట్టణంలో ఇదే పరిస్థితి ఉంటుంది.

కుడిఎడమైతే...

● నేడు లెఫ్ట్‌హ్యాండర్స్ డే

(విజయనగరం)

సహజంగా ఏ పనైనా చేసేందుకు కుడి చేతికే ప్రాధాన్యం ఇస్తారు. కొందరు మాత్రం ఎడమ చేతిని వినియోగిస్తూ ప్రత్యేకంగా కనిపిస్తారు. అలాగే ఎడమ చేతితో రాసేవారినీ చూస్తుంటాం. అయితే ఇవన్నీ వారి చిన్నతనం నుంచి వచ్చే అలవాట్లే. ఇవి వారు పెద్దవారైనా అలాగే ఉంటాయి. కొంతమంది ఎడమ చేతితో రాయడం, భోజనం చేయడం, పనులు చేయడం వంటివి చూస్తుంటాం. ఇవి కొంతమందికి చక్కగా అబ్బుతాయి. మరి కొంతమందికి కుడిచేతికి ఏదైనా ప్రమాదవశాత్తు గాయాలైతే వారు ఎడమ చేతితో పని చేయాల్సి వస్తుంది. ఎడమ చేతి వాటం ఉన్నవారు అదృష్టవంతులవుతారనే నానుడు ఉంది. రాతల్లో, చేతల్లో ఎడమచేయి వాటం ఉన్నవారు ప్రపంచంలో ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారు. వీరిలో అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, క్రికెట్‌లో ప్రపంచ రికార్డులు సృష్టించిన సచిన్ టెండూల్కర్, రవిశాస్త్రి, సౌరవ్ గంగూలీ, సినీస్టార్ బిగ్‌బాస్‌గా పేరుపొందిన అమితాబచ్చన్, తెలుగు సినిమాల్లో ప్రముఖ సినీనటులు దివంగత సూర్యాకాంతం, సావిత్రి ఇలా పలు రంగాల్లో రాణించిన వారు ఎందరో ఉన్నారు.



ఇబ్బందులు

హిందూ సంప్రదాయంలో ఎడమచేతిని ఉపయోగించి పనులు చేస్తే అశుభంగా భావిస్తుంటారు. శుభకార్యాల్లో ఎడమ చేతితో పనులు చేస్తే పెద్దల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటారు. అలాంటప్పుడు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకుంటారు. ఎడమ చేయి అలవాటు ఉన్నవాళ్లు పెద్దలు ఎంత మందలించినా రాయడం, తినడం, వస్తువులను అందుకోవడం తదితర పనులన్నీ వారి అలవాటు ప్రకారం చేస్తూ ఉంటారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో ఈనెల 20 నుంచి మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లు ఏర్పాట్లు చేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ సమితి, స్పార్క్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని కోట, రింగురోడ్డు, మూడు లాంతర్లు, ఆర్‌అండ్‌బీ, దాసన్నపేట రైతుబజార్లు, కొత్తపేట, పూల్‌బాగ్ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకారం అందించాలని కరపత్రాల ద్వారా ప్రచారం చేసేందుకు నడుంబిగించారు.



అవగాహన కల్పిస్తున్న బంకు సిబ్బంది

పెట్రోల్ నాణ్యతపై అవగాహన తప్పనిసరి

రింగురోడ్డు: పెట్రోల్‌బంకుల్లో నాణ్యత ప్రమాణాలపై ప్రశ్నించే హక్కు కొనుగోలు దారులకు ఉందని పట్టణానికి చెందిన ఈశ్వర్ ఏజెన్సీస్ డీలరు ఎం.ఈశ్వరరెడ్డి అన్నారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అధికారుల ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని మయూరి జంక్షన్‌లో ఉన్న పెట్రోల్‌బంక్‌లో కొలత, నాణ్యతా ప్రమాణాలపై కొనుగోలుదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు పెట్రోల్ కొనుగోలు చేసినప్పుడు ఆ రోజులో అమలులో ఉన్న ధర, రీడింగ్‌ను పరిశీలించాలన్నారు. ఏమైనా సందేహం ఉంటే నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. లీటరు, 5 లీటర్ల కొలత పాత్రలు కొలిచి చూపించేందుకు వీలుగా బంక్‌ల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ ప్రాంతీయ వాణిజ్యాధికారి సంజీవరావు, సిబ్బంది, బంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

వ్యాయామశాల ప్రారంభమెప్పుడో?


ద్వారపూడిలో ఏర్పాటు చేసిన వ్యాయామశాల

విజయనగరం రూరల్: మండలంలోని ద్వారపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యాయామ శాల (జిమ్) ప్రారంభం కాలేదు. యువత కోరిక మేరకు సర్పంచ్ ఎన్ను శ్రీనివాసరావు సొంత నిధులతో జిమ్ భవనాన్ని నిర్మించారు. భవన నిర్మాణం పూర్తయి ఏడాదైనా జిమ్‌లో పరికరాలను ఏర్పాటు చేయలేదు. నిధులు మంజూరు చేయాలని సర్పంచ్‌తో సహా యువకులు ఎమ్మెల్యే మీసాల గీత దృష్టికి తీసుకువెళ్లారు. జిమ్‌లో పరికరాల ఏర్పాటుకు సుమారు రూ.4లక్షలు అవసరం ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పరికరాలు ఏర్పాటు చేసేలా చూడాలని యువత కోరుతున్నారు.

నేడు అవయవ దానంపై అవగాహన ర్యాలీ

విజయనగరం రూరల్: అవయవ దానంపై అవగాహన కల్పించేందుకు ఆదివారం ర్యాలీ నిర్వహించనున్నామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ డి.వి.శ్రీకాంత్ అన్నారు. రోటరీ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. క్లబ్ భవనం నుంచి ఈ ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. మానవ శరీరంలో 32అవయవాలను మరణానంతరం దానం చేసి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమానికి వైద్యుడు శివరాం, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్వరరావు, పూర్వ అధ్యక్షుడు విమల్‌రాణా, వి.వి.కాశీవిశ్వనాధం, అప్పారావు దొర, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

లెక్క తేలింది!

- కార్పొరేషన్ రుణాలకు 1,978 మంది అర్హత
- యూనిట్లు తక్కువ దరఖాస్తులు ఎక్కువ
- తలలు పట్టుకుంటున్న అధికారులు


మున్సిపాలిటీలో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

విజయనగరం టౌన్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 10, 11 తేదీల్లో విజయనగరం మున్సిపాలిటీలోని 40వార్డులకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు, సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయింది. బీసీ కార్పొరేషన్ కింద బీసీ అభ్యర్థులు 643మంది, మైనార్టీలు 155మంది, ఎస్సీ, ఎస్టీలు 944మంది, కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 236 మంది మొత్తం 1,978 మంది అర్హత సాధించారు. 2016-17కి సంబంధించి రుణమొత్తంలో కూడా మార్పు చేశారు. గతంలో రూ.30వేలు, రూ.60వేలతో యూనిట్లు ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం యూనిట్ విలువ రూ.1లక్ష, రూ.2లక్షలుగా ప్రభుత్వం కేటాయించింది. ఎవరికి ఎన్నెన్ని యూనిట్లు కేటాయించారన్న దానిపై కూడా స్పష్టత వచ్చింది. బీసీ అభ్యర్థులకు సంబంధించి 2016-17కి సంబంధించి 300 యూనిట్లు, మైనార్టీలకు 8, కాపు కార్పొరేషన్‌కు 160, ఎస్సీ కార్పొరేషన్‌కు 500 యూనిట్లు కేటాయించారు. అలాగే విజయనగరం మండలానికి సంబంధించి బీసీ కార్పొరేషన్ రుణాలకు 303 దరఖాస్తులు చేసుకోగా 133మంది, కాపు కార్పొరేషన్‌కు 45దరఖాస్తులకు గాను 21 మంది, ఎస్సీ కార్పొరేషన్‌కు 60మందికి గాను 20 ఇంటర్వ్యూకు వచ్చారు. ఈనెల 15 తర్వాత జాబితాను సిద్ధం చేసి రుణాల కోసం బ్యాంకు అధికారులకు పంపిస్తారు.


దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

దరఖాస్తులూ ఎక్కువే...

విజయనగరం మున్సిపాలిటీకి సంబంధించి 968 యూనిట్లకు గాను 1978 మంది అర్హత సాధించారు. దరఖాస్తు చేసుకునే వారి సంఖ్యతో పోల్చితే యూనిట్ల మంజూరు సంఖ్య తక్కువగానే ఉంది. తొలిదశ ఇంటర్వ్యూ ప్రక్రియలో 1,978 మంది విజయం సాధించినా, రెండో దశ బ్యాంకు మేనేజర్లు తమకు కేటాయించిన శాఖలకు లక్ష్యాలవారీగా రుణాలను మంజూరు చేయనున్నారు. 1,978 మందిలో 968 మంది ఎవరో తేలాలంటే నెల రోజులు ఆగాల్సిందే. ఇంటర్వ్యూ, సర్టిఫికేట్‌ల పరిశీలన పూర్తయిన నేపథ్యంలో రెండో దశలో బ్యాంకులకు అభ్యర్థులు వెళ్లాలి. ఆయా బ్యాంకుల నిబంధనలు అనుసరించి రుణాలు మంజూరు చేస్తారు. యూనిట్‌కు జియోట్యాగింగ్ అనంతరం రుణాలు మంజూరవుతుంది. యూనిట్ నడుస్తుండగా, సబ్సిడీ మొత్తాన్ని విడుదల చేసే విధంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

ఉత్సాహంగా కృష్ణాష్టమి వేడుకలు

దాసన్నపేట: రింగురోడ్డులోని నారాయణ స్కూల్‌లో శనివారం ఉదయం కృష్ణాష్టమి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులకు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు, సంప్రదాయ వస్త్రాధారణ పోటీలు నిర్వహించారు. ఉట్టికొట్టే సంబరంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మవృత్తాంతాన్ని ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ శేషు, ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రమౌళి, వైస్ ప్రిన్స్‌పాల్ గిరిజా ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉట్టి కొడుతున్న విద్యార్థులు

బ్యూటీ సెంటర్లు, జిమ్‌లు

ఐశ్వర్య ఫస్ట్ బ్యూటీక్లినిక్	9490377210
అనూశ్రీ	9885532341
జేకే బ్యూటీ క్లినిక్	9849810996
చందన్ హెర్బల్	09922 233839
ఫెయిర్ స్పా	8099998406
అమృత	9490139994
స్వాతీస్	8347068470
లాలిత్య	9392394079
శ్రీ సిద్దాస్	9290013265
గాయత్రీ	9966628176
నేహాస్	9885729832
శ్రీదుర్గా	9949150215
స్నిగ్ధ హెర్బల్	7396331787
మేఘనాస్	9966622556
షేర్ జీనియస్	08922 221394
శ్రీ బ్యూటీ క్లినిక్	9059542106
అక్షయ బ్యూటీ క్లినిక్	9441158843
ఆకర్షణ ఒబెసిటీ క్లినిక్	9848613188
పూనమ్ బ్యూటీ క్లినిక్	9441149204
రమాస్ బ్యూటీ క్లినిక్	7386789334
క్రేజీ బ్యూటీపార్లర్ మెన్స్	9440311174
అక్వా మల్టీజిమ్	9703959909
స్లిమ్ జిమ్	08922 225454
బాడీలైన్ జిమ్	08922 551180
గగన్ జిమ్	7032494019

గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

- ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల బార్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ కోలగట్ల తమ్మన్నశెట్టి


చంద్రశేఖరరావును సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

దాసన్నపేట: గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలని ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల బార్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ కోలగట్ల తమ్మన్నశెట్టి అన్నారు. భారతీయ గ్రంథాలయ రూపశిల్పి ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం కొత్తఅగ్రహారంలో ఉన్న గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మద్రాస్ యూనివర్సిటీకి తొలి లైబ్రేరియన్‌గా ప్రస్థానాన్ని ప్రారంభించి, ఇంగ్లాండ్ తదితర దేశాలలో పర్యటించి భారతదేశ ఖ్యాతిని రంగనాథన్ ఇనుమడింపచేశారన్నారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అనంతరం ఎంఆర్ పీజీ సెంటర్ ప్రధాన గ్రంథపాలకుడు, ప్రొఫెసర్ డాక్టర్ లంక వెంకట చంద్రశేఖర్‌రావును సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, మజ్జి కాంతారావు, జమ్ము బంగారం, సుభద్రాదేవి పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

విజయనగరం క్రైం: విజయనగరం ఎక్సైజ్ సర్కిల్-1 పరిధిలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని సీఐ కృష్ణారావు అన్నారు. షాపుల సమాచారం ఇస్తే నిర్వాహకులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. శనివారం సర్కిల్ పరిధిలోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్ సిబ్బంది, మహిళలతో కలిసి బెల్టుషాపులకు వ్యతిరేకంగా ర్యాలీ, అనంతరం స్టేషన్‌లో సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెల్టుషాపుల నియంత్రణకు కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీచేసిందని చెప్పారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్టయితే 9440902362 నెంబరుకు సమాచారం అందించాలన్నారు.


విజయనగరంలో ర్యాలీ చేస్తున్న పోలీసులు, మహిళలు

పారిశుధ్యం మెరుగుకు కృషి చేయండి

బాడంగి: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి మంగళ, శుక్రవారాల్లో పారిశుధ్య పనులు చేయాలని కోరారు. శనివారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

కొంతమంది ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తున్నట్టు సమాచారం ఉందని, తక్షణమే పనులు చేపట్టాలని సూచించారు. నిర్లక్ష్యం వహించే సిబ్బంది చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

క్రమ పద్ధతితో తెగుళ్ల నివారణ

బొబ్బిలి రూరల్: క్రమ పద్ధతిలో వరినాట్లు వేస్తే తెగుళ్ల నివారణ సాధ్యమని ఏఈవో బి.జోగినాయుడు తెలిపారు. శనివారం జీఎస్ పురంలో తాడు సహాయంతో వరినాట్లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విధానంతో పిలకల సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఎకరాకు 32 నుంచి 35 బస్తాలు దిగుబడి సాధించవచ్చని, గాలి, వెలుతురు తగిలి చీడపురుగుల ఉధృతి తగ్గుతుందన్నారు. నాట్లు చేసిన మూడో రోజున తక్షిడయార్బిల్ ఎకరానికి 35 గ్రాములు వినియోగిస్తే కలుపు అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీఏలు వాండ్రాసి లక్ష్మి, ప్రభాకరరావు, ఐదు మండలాలకు చెందిన ఎంపీఈవోలు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం

బొబ్బిలి రూరల్: కొత్తపెంటలో శనివారం రూ.25 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణాన్ని గ్రామ సర్పంచ్ బేతనపల్లి జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తిస్థాయిలో చేసేందుకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. త్వరలో డ్రైనేజీ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల జేఈ బి.భాస్కరరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

బాడంగి: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మండల సభ్యులు డిమాండ్ చేశారు. ఎంపీపీ బి.లక్ష్మి అధ్యక్షతన శనివారం మండల కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి వివరాలు చదివి విన్పించారు. ఉపాధి ఏపీవో అప్పలనాయుడు మాట్లాడుతూ, గ్రామాల్లో శ్మశానాల అభివృద్ధికి రూ.8 లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారు. వ్యవసాయాధికారి గోపీకృష్ణ మాట్లాడుతూ, గత ఏడాది ఇదే సమయానికి సుమారు 2 వేల హెక్టార్లలో వరినాట్లు పడగా, ఈ ఏడాది ఇప్పటివరకు 800 హెక్టార్లు దాటలేదని, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాల్సి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చంద్రమ్మ, తహసీల్దార్ జనార్దనరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'బిల్లు' నిలుపుదల చేయాలి

బొబ్బిలి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న స్వయం పోషిత బిల్లును నిలుపుదల చేయాలని ఏపీ విద్యాపరిరక్షణ కమిటీ కన్వీనర్ జేసీ రాజు తెలిపారు. శనివారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో స్వయం పోషిత పాఠశాల బిల్లుకు సంబంధించిన గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను కార్పొరేట్ సంస్థ చేతిలో పెట్టడానికి ఒక చట్టాన్ని తీసుకువచ్చిందని, దీంతో ఉపాధ్యాయుల హక్కులు, విద్యార్థుల హక్కులు హరిస్తాయని ఆవేదన చెందారు. ఆర్థిక దోపిడీ పెరుగుతుందని, ఈ తరుణంలో జీవో రద్దుకు మూకుమ్మడి పోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి అల్లు రామినాయుటు, స్టేట్ కౌన్సిలర్ గంట సత్యనారాయణ, ప్రతినిధులు సీహెచ్ రామారావు, రెడ్డి చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.



గోడ పత్రికలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

పట్టని గిరిజన గోడు!

● రావివలస పంచాయతీలో 'ఉపాధి' కరువు ● కన్నెత్తి చూడని పాలకులు



రావివలస పంచాయతీ

(రామభద్రపురం)

ఉపాధి హామీ పనులు కల్పించకపోవడంతో రావివలస పంచాయతీ పరిధిలోని గిరిజనులు నానా పాట్లు పడుతున్నారు. మైదాన ప్రాంతానికి అందుబాటులో లేని మారుమూల ప్రాంతం కావడం.. ఆపై అటవీ ఫలసాయం లేక, పనిచేసేందుకు ఉపాధి దొరక్క, ఆకలి తీరేందుకు సరైన తిండిలేక, అర్ధాకలితో గిరిజనులు అలమటిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అందరికీ పనికల్పించాల్సిన అధికారులకు వీరి గోడు వినిపించడం లేదు. ఉపాధి పనులు గుర్తించాల్సిన క్షేత్రసహాయకుడి పోస్టు కూడా ఈ గ్రామాలకు కేటాయించలేదు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఈ ఏడాది ఇంతవరకు ఒక్క రోజు కూడా పనికల్పించలేదంటే గిరిజనులపై ఎంత చిన్నచూపో అర్థమవుతుంది. గత సంవత్సరం ఒకే ఒక్క పని చేపట్టి, కొందరికే ఉపాధి కల్పించారు. ఈసారి అది కూడా లేదు. అమాయకులు, నిరక్ష్యరాస్యులైన వీరిని ఆదుకోవాల్సిన నాయకులు, అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా వారు బతుకు బండిని భారంగా ఈడుస్తున్నారు. కనీస ఆదాయ వనరులు లేని ఈ పంచాయతీలో సుమారు 1800 మంది గిరిజనులు ఉన్నారు. వీరిలో 220 మందికి గతంలో జాబ్‌కార్డులు అందజేశారు. ఇందులో 40 మందికి మాత్రమే రెండేళ్ల క్రితం పనులు చేశారు. తరువాత ఏ ఒక్కరికి పని కల్పించలేదంటే అధికారుల తీరుకు అద్దం పడుతుంది. వాస్తవంగా గిరిజనులకు 150 పనిదినాలు కల్పించాల్సి ఉంది. కానీ అధికారులు, పాలకులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో వారికే తెలియాలి.

● కోరినా.. స్పందన లేదు



- బి.లూర్థమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు

రావివలస పంచాయతీలో పనులు కల్పించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉండడానికి ఎవరూ ముందుకురావడం లేదని చెబుతున్నారు. దీంతో గిరిజనులకు పనులు కల్పించడం లేదు. వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి.

● పనులులేక అలమటిస్తున్నాం



- ఎల్.ప్రసాద్, గిరిజనుడు, ఆర్.చింతలవలస

గ్రామంలో ఎలాంటి కూలీ పనులు దొరకవు. ఉపాధి పనులు కూడా కల్పించకపోవడంతో కడుపు నింపుకోవడం కష్టమవుతుంది. అధికారులు ఉపాధి పనులు కల్పించాలి.

● జాబ్‌కార్డు మంజూరు చేయలేదు



- కె.అల్లన్, గిరిజనురాలు, ఆర్.చింతలవలస

నాకు ఇప్పటివరకు జాబ్‌కార్డు మంజూరు చేయలేదు. ఎవరిని అడగాలో తెలియడం లేదు. అధికారులు ఎవరూ రావడం లేదు. పనులు కల్పించకపోతే జీవనం కష్టమే.

చైనా ఉత్పత్తులను బహిష్కరించండి

● ఆర్ఎస్ఎస్ ప్రతినిధి పెంట స్వామినాయుడు పిలుపు

బొబ్బిలి: భారతదేశంలో చైనా ఉత్పత్తులను విక్రయించకుండా, బహిష్కరించి, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఆర్ఎస్ఎస్ ప్రతినిధి పెంట స్వామినాయుడు పిలుపునిచ్చారు. శనివారం చైనా వస్తువులకు వ్యతిరేకంగా పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1962 చైనాతో యుద్ధం తరువాత భారత్‌లోని 42,700 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని ఆక్రమించడమే కాకుండా మరో 90 వేల చదరపు మీటర్ల భూభాగాన్ని స్వాధీనం చేసుకోవాలని చూస్తుందన్నారు. 1962 తరువాత చైనా సైనికులు 1500 సార్లు భారత్‌లోకి చొరబడ్డారని, అయినప్పటికీ మన జవాన్లు సరైన రీతిలో బుద్ధి చెప్పారన్నారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం చైనాకు రూ.58,500 కోట్లు విలువైన వస్తువులు ఎగుమతి చేస్తే, చైనా నుంచి రూ.4 లక్షల 1700 కోట్లు విలువల వస్తువులు దిగుమతి అవుతున్నాయని తెలిపారు. చైనాకు భారతదేశానికి మధ్య రూ.3 లక్షల 43 వేల 200 కోట్లు వాణిజ్య లోటు ఏర్పడిందన్నారు. చైనాకు భారతదేశం పెద్ద మార్కెట్‌గా తయారైందని, చైనా వస్తువులు చౌకగా వస్తున్నాయని కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల మన ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మనం కొనుగోలు చేసిన వస్తువుల ద్వారా లాభం పొందిన చైనా మన దేశంపై కక్ష కడుతుందని, దీన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెలికాని కేశవ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న స్వామినాయుడు

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

బొబ్బిలి: ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని విద్వాన్ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి బొబ్బిలి సీఐ వై.రవి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు సమాజ అభివృద్ధికి కృషి చేయడం మంచిదేనని అన్నారు. విద్యార్థి సమస్యలపై ఆందోళన చేపట్టడం సరికాదన్నారు. సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం కేకు కట్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, సభ్యులు ఎన్.నాగభూషన్, సీహెచ్ మహేష్, సీహెచ్ వెంకటేష్, సత్యనారాయణ శేఖర్, అచ్యుతరావు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సీఐ

తప్పుల తడకగా కౌలుకార్డులు

రామభద్రపురం: ప్రభుత్వం కౌలురైతుల చట్టాన్ని అమలు చేసి, కౌలురైతులకు గత నాలుగేళ్లగా కార్డులు జారీ చేస్తుంది. ఈ ఏడాది కౌలుకార్డుల గుర్తింపునకు గ్రామసభలు నిర్వహించి పాతకార్డులు పునరుద్ధరిస్తూ కొత్త కార్డులు జారీ చేశారు. అయితే ఇంతవరకు ప్రభుత్వ గుర్తుతో కార్డులు అందజేస్తుండేవారు. నూతనంగా ఈ ఏడాది ఆన్‌లైన్ ద్వారా కౌలుకార్డుల జారీకి సన్నాహాలు చేశారు. దీంతో రైతుల వివరాలు స్పష్టంగా లేవు సరికదా, భూ యజమాని పేరు, విస్తీర్ణం తప్పుల తడకలతో ఉన్నాయని కౌలురైతుల సంఘం మండలాధ్యక్షుడు ప్రకాశ్ తెలిపారు. భూయజమాని, కౌలురైతు ఇచ్చిన పేర్లు ఇష్టానుసారంగా నమోదు అయ్యాయని విమర్శించారు. ఎకరాల్లో విస్తీర్ణం చేస్తే, కేవలం సెంట్లులో నమోదు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బాడంగిలో భారీ వర్షం

బాడంగి: మండల కేంద్రంతోపాటు చుట్టు పక్కల గ్రామాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో మిగిలిన గ్రామాల్లో కూడా వరినాట్లు వేసే అవకాశం ఉందని వ్యవసాయాధికారి గోపీకృష్ణ తెలిపారు. సుమారు 4 సెంటీమీటర్ల వరకు వర్షం కురిసిందని ఏఎస్‌వో సత్యనారాయణ వెల్లడించారు. ఈ వర్షం చెరకు, గోగు, వేరుశనగ పంటకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

232 దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి

బాడంగి: రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులో ఇప్పటివరకు వచ్చిన 232 దరఖాస్తులకు ఆన్‌లైన్ పూర్తి చేసినట్టు తహసీల్దార్ జనార్దనరావు తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు.

700 హెక్టార్లలో వరినాట్లు

బాడంగి: మండలంలో సుమారు 700 హెక్టార్లలో ఉబాలు జరిగినట్లు వ్యవసాయాధికారి గోకులకృష్ణ తెలిపారు. గతేడాది 1800 హెక్టార్లలో ఉబాలు వేసినట్టు చెప్పారు. 3280 హెక్టార్లలో చెరకు, 216 హెక్టార్లలో గోగు, 106 హెక్టార్లలో వేరుశనగ, 36 హెక్టార్లలో మొక్కజొన్న, 227 హెక్టార్లలో ప్రత్తి ప్రస్తుతం రైతులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. పంటలన్నింటిని ఇ-క్రాప్ ద్వారా గుర్తింపు చేయడం జరిగిందన్నారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 10న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 11న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు ఆదివారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- లై
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- భూతాల దిబ్బ
శ్రీలక్ష్మి	- నేనే రాజు నేనే మంత్రి

ఆంధ్రజ్యోతి
4
ఆదివారం 13 ఆగస్టు 2017
నెల్లిమర్ల
నెల్లిమర్ల । డెంకాడ । భోగాపురం । పూసపాటిరేగ

13 గంటల పాటు విద్యుత్ కోత

పూసపాటిరేగ : మండల కేంద్రమైన పూసపాటిరేగలో 13 గంటలు విద్యుత్ కోత ఏర్పడింది. శనివారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటలు దాటినా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన విద్యుత్ అధికారులు ముఖం చాటేశారు. ఫోన్‌కి కూడా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు విద్యుత్ సమస్య విషయంలో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, పిల్లలు, బాలింతలు, గర్భిణులు ఇలా అందరూ ఇబ్బందులు పడ్డారు. చిన్న, చిన్న వ్యాపారులు వ్యాపారం లేక ఇబ్బంది పడ్డారు. దోమలు ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు మీ సేవా కేంద్రాలు పనిచేయలేదు.. ఇలా ప్రతీదీ కూడా నిలిచిపోయింది..

వేద పరిశ్రమ తీరు మారాలి

- స్థానికులకు ఉద్యోగ భద్రత లేకపోతే ఉద్యమమే...
- సీఐటీయూ నాయకుడు టీవీ రమణ


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

పూసపాటిరేగ : వేద పరిశ్రమ కార్మికులకు సీఐటీయూ సంపూర్ణ మద్దతును ఉంటుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ స్పష్టం చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో వాతావరణం, భూగర్భ జలాలు కలుషితమవుతున్నా ఉపాధి దొరుకుతుందనే ఆశతో స్థానికులు పరిశ్రమలు ఏర్పాటుకు భూములు ఇస్తున్నారని, ఇప్పుడు వారికే మొండి చేయి చూపిస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. వేద పరిశ్రమ కార్మికులది న్యాయమైన పోరాటమని అన్నారు. ముందుగా పరిశ్రమకు చెందిన కార్మికులుగా చెప్పి, తర్వాత ఏజెన్సీ పేరున నియామక పత్రాలను అందజేస్తామనడం అన్యాయమన్నారు. స్థానికులకు ఈ పరిశ్రమలో శాశ్వత నియామకాలు అందజేయక పోవటం, ఈ ప్రాంత వాసులకు పరిశ్రమలు చేస్తున్న ద్రోహలకు నిదర్శనమన్నారు. రూ.మూడు వేలు, రూ.నాలుగు వేలు జీతాన్ని అందించి కార్మికులచే వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. పరిశ్రమ యాజమాన్యం మొండివైఖరి విడనాడి కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చాలన్నారు. కార్మికులకు సీఐటీయూ పూర్తి మద్దతు అందిస్తుందన్నారు. న్యాయమైన కోర్కులు తీర్చమన్నందుకు 12 మంది కార్మికులకు బెదిరింపు నోటీసులు ఇవ్వడం దారుణమన్నారు. సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు సూర్యనారాయణ, కార్యదర్శులు ఎ.జగన్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.


ఆనంద కుమార్‌ను పరామర్శిస్తున్న అప్పల నాయుడు తదితరులు

తమ్మినాయుడు సేవలు చిరస్మరణీయం

- ఆనందకుమార్ పరామర్శించిన కలిశెట్టి

నెల్లిమర్ల : తమ్మినాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ ఉత్తరాంధ్ర ప్రచార కన్వీనర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం బొండపేట గ్రామంలో ఎయిమ్ విద్యాసంస్థల అధినేత ఆనందకుమార్, ఎంపీపీ వనజాక్షి, సువ్వాడ రవిశేఖర్‌ను పరామర్శించి సానుభూతి తెలిపారు. దివంగత తమ్మినాయుడు పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించగలిగే వ్యక్తి తమ్మినాయుడు అని అన్నారు. నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన తమ్మినాయుడు మృతి చెందడం బాధాకరమన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే కర్రోతు నర్సింగరావు, కాటమనేని బాలాజీ, గేదెల రాజారావు, కోటపాడు తిరుపతిరావు, పార్వతీపురంకు చెందిన టీడీపీ పార్టీ నాయకులకు సంతాపం తెలిపారు.

పెనుమత్స పరామర్శ...

తమ్మినాయుడు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పెనుమత్స సాంబశివరాజు పరామర్శించారు. ఎంపీపీ వనజాక్షి, కడగల ఆనంద్‌కుమార్‌కు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరాజు మాట్లాడుతూ తమ్మినాయుడు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. నాఫడ్ డైరెక్టర్ కేవీ సూర్యనారాయణ రాజు, మాజీ జడ్పీటీసీ సింగుబాబు కందుల రఘుబాబు, పతివాడ అప్పలనాయుడు, కర్రోతు నర్సింగరావు తదితరులు ఉన్నారు.

మొక్కల పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం


మొక్కలు నాటుతున్న కమిషనర్

నెల్లిమర్ల : మొక్కల పెంపకంతోనే పర్యావరణాన్ని కాపాడుకోగలమని నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ టి.జయరాం అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ జయరాం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. నగరపంచాయతీ లోని అన్ని వార్డుల్లో మొక్కలు నాటడం జరుతుందన్నారు. మొక్కలు ప్రతీ ఒక్కరి జీవనాధారమన్నారు. ప్రస్తుతం నాటిన మొక్కలు భవిష్యత్తులో భావితరాలకు ప్రాణవాయువు అవుతామన్నారు. ప్రతీ ఒక్కరిపై మొక్కలు నాటే బాధ్యత ఉందని అన్నారు.



సత్యనారాయణ కుటుంబానికి పరామర్శ

భోగాపురం: స్థానిక వైసీపీ నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు చిన్నాన్న కాకర్లపూడి సత్యనారాయణరాజు (రాజబాబు) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన దేహాన్ని స్థానిక శ్రీనుబాబు స్వగృహానికి ఉంచారు. వైసీపీ నాయకులు చంద్రశేఖర్, కందుల రఘుబాబు, బడుకొండ అప్పలనాయుడు, సూర్యనారాయణ, పతివాడ అప్పలనాయుడు, ఆలాగే స్థానిక నాయ కులు పెద్దలు, గ్రామస్థులు అందరూ ఆయన స్వగృహానికి చేరుని పరామర్శించారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

భోగాపురం : నవనిర్మాణ దీక్షలో భాగంగా స్థానిక ఎక్సైజ్ అధికారులు మహిళలచే శనివారం రాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సునీత మాట్లాడుతూ సారాయి, మద్యం తాగుట ఆరోగ్యానికి హానికరమన్నారు. అలాగే మద్యం సేవించడంతో ఆరోగ్యాలతోపాటు కుటుంబాలు నాశనమవుతున్నాయని, మద్యం మత్తులో ప్రమాదాలకు గురవుతున్నారని మద్యం సారాయి అలవాటు చేసుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మద్యం సేవించొద్దుంటూ, యువత మద్యానికి దూరంగా ఉండాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

'బోధనలో నాణ్యత చూపాలి'


సదస్సులో మాట్లాడుతున్న పీవో శివ ప్రసాద్

నెల్లిమర్ల : కేజీబీవీల్లో మెరుగైన ఆంగ్ల విద్యను బోధించాలని సర్వశిక్ష అభియాన్ పీవో శివప్రసాద్ (విశాఖపట్నం) అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆంగ్ల మాధ్యమం విద్యా బోధన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పీవో శివప్రసాద్ మాట్లాడుతూ కేజీబీవీల్లో నూతనంగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. బోధకులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ఆంగ్ల విద్యపై పూర్తిస్థాయి పట్టు సాధిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో విజయనగరం పీవో ఎస్.లక్ష్మణరావు, రిసోర్సుపర్సన్ మధుసూదనరావు, కైలాసరావు, కేజీబీవీ ప్రిన్స్‌పాల్, ఎ.సుజాత కుమారి, తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎంపీపీ కర్రోతు బంగారాజు

పల్లెలను పచ్చదనంతో నింపండి

భోగాపురం : అన్ని గ్రామాలు పచ్చదనంలో కనిపించాలని ఎంపీపీ కర్రోతు బంగారాజు అన్నారు. మండలం కంచేరు గ్రామంలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో అన్ని గ్రామాలు పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉండాలన్నారు. అందుకు ఇప్పటి నుంచే ప్రతీ ఒక్కరు ఎక్కడ కాలీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలన్నారు.

అలాగే మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షిస్తుండాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం పద్మ, కార్యదర్శిరాంబాబు, నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న దృశ్యం

పరిసరాలు శుభ్రంగా ఉంచుదాం

నెల్లిమర్ల: సీహెచ్‌సీ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి ఆవరణలో ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బోను మహంతి ఆదినారాయణ అన్నారు. శనివారం స్థానిక సీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడెందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే వాతావరణ కాలుష్యం వల్ల ప్రాణాంతర వ్యాధులు బారిన పడుతున్నారని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను బాగా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాల్లో ఆ పారిశుద్ధ్యం లేకుండా చూడాలన్నారు.

వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్యులు ఉండాలని అన్నారు. రోగులపై వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుబ్రహ్మణ్యం, ఎస్వీ ఆర్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	లై
శ్రీనివాస :	జయ జానికి నాయక

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	లై

అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపల్ కమిషనర్	: 98499 05791
మున్సిపల్ ఇంజనీరు	: 98499 06481
మెప్మా పీడీ	: 97013 85770
టౌన్ ప్లానింగ్ అధికారి	: 98499 08119
మున్సిపల్ మేనేజరు	: 98499 06951
మున్సిపల్ హెల్త్ఆఫీసర్	: 98499 07018
టౌన్ సర్వేయర్	: 98499 06486
ఎంపీడీఓ	94910 35882
తహశీల్దారు	94910 21109
వ్యవసాయాధికారి	88866 12606
హౌసింగ్ ఏఈ	77997 22674
ఇరిగేషన్ ఏఈ	97013 67553
మండల ఇంజనీరు	94403 45067
విద్యుత్ శాఖ ఏఈ	94408 14200

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: జయజానకి నాయక
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: లై
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
నేనే రాజు నేనే మంత్రి, జయజానకి నాయక, లై, టాయిలెట్ (హిందీ)

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	36-00
వంకాయలు	27-00
బీరకాయలు	18-00
బెండకాయలు	20-00
కాకర కాయలు	28-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	27-00
క్యారెట్	26-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	27-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,600-00
22 క్యారెట్లు	27,200-00
వెండి కిలో	39,300-00

15న మెగా రక్తదాన శిబిరం

విజయనగరం టౌన్: జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ భవనం వద్ద ఈనెల 15న మెగా రక్తదాన శిబి రాన్ని నిర్వహించనున్నట్లు రక్తదాన శిబిర నిర్వాహకుడు టి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మెగా అభిమానులు, యువత శిబిరంలో పాల్గొని రక్తం దానం చేయాలని ఆయన కోరారు.

ఎట్టకేలకు!



చెట్ల కొమ్మల తొలగింపు - విద్యుత్ వైర్లు సరిచేస్తున్న సిబ్బంది

విజయనగరం టౌన్:విద్యుత్‌శాఖ సిబ్బంది ఎట్టకేలకు స్పందించి వేలాడుతున్న వైర్లను సరిచేయడంతో పాటు వైర్లకు అడ్డంగా ఉన్న కొమ్మలను తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. విజయనగరం పట్టణంలోని కొద్ది పాటి వర్షం కురిసినా, విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తారు. కారణం పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లను తాకుతూ వెళ్తుంటాయి. ఈ నేపథ్యంలో వర్షం పడే సందర్భంలో గాలులు వీస్తే, కొమ్మలకు వైర్లు తగలడం వల్ల నిప్పులు రాలడం ఒక్కొక్క సందర్భంలో వైర్లు తెగిపోయే సందర్భాలు కూడా ఉన్నాయి. విద్యుత్‌శాఖ సిబ్బంది ప్రతి ఏటా మే నెల చివరి లేదా జూన్ నెల తొలి వారం నుంచి చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అయితే ఈ ఏడాది కాస్త ఆలస్యంగా ప్రారంభించారు. విజయనగరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ వైర్లుకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించే ప్రక్రియ గత మూడు రోజుల నుంచి పట్టణంలో శరవేగంగా జరుగుతున్నది. కొట్టేసిన చెట్లను అలాగే రోడ్డుమీదే వదిలేయకుండా పక్కకు తీసే ప్రయత్నం చేయకుండా విద్యుత్ సిబ్బంది మరోచోటికి వెళుతున్నారు. కొన్ని విద్యుత్ స్తంభాలు కూడా ప్రమాదకర స్థాయిలోనే వున్నాయి. ఆయా స్థంబాలపై పిచ్చుగుళ్ల తలపించేలా వైర్లు వుండడంతో కొద్దిపాటి వర్షం కురిసినా, గాలులు వేసినా వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నది. వైర్లు తెగకుండా వుండాలంటే అడ్డుగా వుండేచెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం వేసవి చివరిలోనే ప్రారంభించాలి. అయితే పట్టణంలో ఆగస్టు తొలి వారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం పట్టణంలోని కొత్తపేట, కుమ్మరవీధి, పూల్‌బాగ్‌కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని విద్యుత్ సిబ్బంది చేపట్టారు. ఏదేమైనా ఎట్టకేలకు అధికారులు స్పందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తీగలు సరిచేస్తున్న విద్యుత్ సిబ్బంది

చైతన్య టెక్నో స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలోని రింగురోడ్డు ప్రాంతంలో వున్న చైతన్య టెక్నో స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గోపికలు, శ్రీ కృష్ణుడి అవతారంలో బాలబాలికలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు ఉట్టికొట్టే సంబరంలో పాల్గొన్నారు.

రెండు జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్

దాసన్నపేట: సర్దుబాటు, సహనం భార్యభర్తల మధ్య బంధాన్ని బలపరుస్తాయని ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ అన్నారు. శనివారం పద్మావతినగర్‌లోని మహిళా పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ కుమారస్వామి ఆధ్వర్యంలో రెండు జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ భార్యభర్తలు ఒక్కరికొకరు అర్థం చేసుకుని సర్దుబాటు, సమన్వయంతో వైవాహిక జీవితాన్ని సాగించాలన్నారు. అపార్థాలు, చిలికిచిలికి గాలివానలాగా మారి వారి కుటుంబ జీవితంలో పెద్ద తగాదాలుగా మారుస్తాని వాటిని తుదిలోనే పరిష్కరించుకుంటే కుటుంబం సజావుగా సాగుతుందన్నారు. ఆర్థిక వ్యవహారాలు, కుటుంబ సభ్యుల జోక్యం ,వివాహేతర సంబంధాలు, వంటివాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సైకాలజిస్టు హిమబిందు, హెచ్‌సి రమణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అవయవ దానానికి ముందుకురావాలి

విజయనగరం (ఆంధ్రజ్యోతి): చనిపోయినా, బ్రెయిన్‌డెడ్ అయిన తరువాత 9 మందికి అవయవ దానం చేయడం వల్ల మరో 9మందికి పునర్జన్మ ఇచ్చిన వారవుతారని రోటరీ సెంటర్ క్లబ్ అధ్యక్షుడు ఎం.శ్రీనువాస్ అన్నారు. ఈనెల 12వ తేది నుంచి 18 తేది వరకు ప్రపంచ మానవ అవయవ దానం వారోత్సవాల నేపథ్యంలో శనివారం విజయనగరం పట్టణంలోని ఒ ప్రైవేటు హోటల్‌లో విజయనగరం రోటరీ సెంటర్, క్లబ్ ఆధ్వర్యంలో అవయవ దానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవ దానం పై ప్రజల్లో అవగాహన రావాల్సి అవసరం ఉందని ఆయన కోరారు. పలువురు అవయవాలను దానం చేస్తున్నట్లు అంగీకార పత్రం మీద సంతకం చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీసర్వీసు డైరెక్టర్ ఆనంద్ అగ ర్వాల్ , కమ్యూనిటీ సర్వీసు చైర్మన్ సంజయ్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి బలం కార్యకర్తలే

- ఎమ్మెల్యే పతివాడ

విజయనగం టౌన్: తెలుగుదేశం పార్టీ పేదల పక్షానే నిలుస్తుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు చెప్పారు. టీడీపీకి కార్యకర్తలే బలమన్నారు. విజయనగరం మండలం, ద్వారపూడి గ్రామంలో జరుగుతున్న ఉత్తరాంధ్ర స్థాయి టీడీపీ శిక్షణా శిబిరాలను ఉద్దేశించి శనివారం ఆయన మాట్లాడారు. పేద, బడుగు, బలహీన, వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ప్రయాణం సాగిస్తుందన్నారు. ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు ఉన్నారన్నారు. కార్యకర్తలే టిడిపికి బలమని ఆయన చెప్పారు. నిస్వార్థంతో పని చేసే కార్యకర్తలు ఉన్నారూ అంటే అది టిడిపిలోనే అని ఆయన స్పష్టం చేశారు. మూడేళ్ల కాలంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రానున్న రెండేళ్ల కాలంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర శిక్షణ కార్యక్రమాల ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ టిడిపి జాతీయ శాఖ అదేశాల మేరకు విజయనగరం మండలంలో ఉత్తరాంధ్ర స్థాయి శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పతివాడ, తదితరులు

జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతీరాణికి
శుభాకాంక్షల వెల్లువ

విజయనగరం టౌన్:జడ్పీ ఛైర్‌పర్సన్ శోభాస్వాతీరాణి జన్మదిన వేడుకను పురస్కరించుకుని తోటపాలెంలోని ఆమె నివాసంలో శనివారం ఉదయం నుంచి కోలాహలం నెలకొంది. కార్యకర్తలు, అభిమానులు, అధికారులు అధిక సంఖ్యలో ఆమె నివాసానికి చేరుకుని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరం పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు, మండలానికి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు క్షేత్రస్థాయిలో వున్న టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు.. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజుతో పాటు నియోజకవర్గ ముఖ్యనాయకులు, తెలుగుయువత నాయకుడు కర్రోతు వెంకట నర్సింగరావు తదితరులు స్వాతి రాణికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.







కేక్ కట్ చేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, పుష్పగుచ్ఛమిస్తున్న నాయకులు, కేక్ తినిపిస్తున్న దృశ్యం

రేపు ఓం శాంతి కేంద్రంలో కృష్ణాష్టమి

చీపురుపల్లి: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం ఓం శాంతి కేంద్రంలో వేడుకలు నిర్వహిస్తున్నట్టు కేంద్రం ఇన్‌చార్జ్ బీకే శాంతక్క తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ శ్రీకృష్ణ వేషాధారణ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ పోటీలు జూనియర్స్ విభాగంలో 6 నెలల నుంచి 4 ఏళ్లు, సీనియర్స్ విభాగంలో 5 నుంచి 6 ఏళ్ల పిల్లలు పాల్గొనవచ్చన్నారు. ఈ రెండు విభాగాలలో మొదటి రెండు స్థానాలు గెలుచుకున్న వారికి బహుమతులు అందజేయనున్నామని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు

● పనులను పర్యవేక్షించండి ● పాఠశాలలకు తాగునీటి బోర్లు మంజూరు ● ఎమ్మెల్యే కిమిడి మృణాళిని

చీపురుపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని హెచ్చరించారు. ఎంపీపీ రౌతు కాంతమ్మ అధ్యక్షతన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పనులను పర్యవేక్షించి, నాణ్యతతో చేపట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని స్పష్టం చేశారు. అవసరమైతే అధికారులను నిలదీయాలని సూచించారు. 40 ఏళ్ల వరకు ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. నియోజక వర్గంలో పాఠశాలల అభివృద్ధికి జడ్పీ నిధులు మంజూరు చేశామని, 125 పాఠశాలల్లో రన్నింగ్ వాటర్, తాగునీరు సమస్యల తీర్చడానికి బోర్లు వేస్తున్నట్టు తెలిపారు. చీపురుపల్లి మండలంలో పాఠశాలలకు 33, గరివిడికి 22, గుర్లకు 22, మెరకముడిదాం మండలానికి 43 బోర్లు మంజూరు అయ్యాయని,




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మృణాళిని, హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

అలాగే చీపురుపల్లిలో 7, గరివిడిలో 9, గుర్లలో 15, మెరకముడిదాం మండలాల్లో 10 పాఠశాలలకు అదనపు భవనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. పనులు చేపట్టే ముందు సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని ఎస్ఎస్ఎస్ఏ అధికారులకు ఆదేశించినట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఓడీఎఫ్ గ్రామాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మండలంలో 5 పంచాయతీల్లో శతశాతం మరుగుదొడ్లు నిర్మిస్తే జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంటుందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండే ఇంటింటి కొళాయి ఇస్తామని గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి లోకేష్ ప్రకటించారని గుర్తు చేశారు. కేజీబీవీ పాఠశాలలకు వెళ్లేందుకు సీసీ రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. అభివృద్ధి జరగాలంటే అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం అవసర మని స్పష్టం చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథ కంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్ఈసీఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ప్రసాద్ పాత్రో పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు అందజేత

చీపురుపల్లి: ఇటీవల పర్ల గ్రామానికి చెందిన సిరేల ఉమాశంకర్ మరణించడంతో ఆయన భార్య రూపవతికి శనివారం ఎమ్మెల్యే కిమిడి మృణాళిని రూ.25 వేలు చంద్రన్న బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చంద్రన్న బీమా పథకం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకుంటుందని తెలిపారు. పేదలకు భరోసా ఇవ్వడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకం చేసినట్టు చెప్పారు.



రూపవతికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

దేశానికి యువతకే కీలకం

చీపురుపల్లి: అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆశయ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రన్‌ను ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి హేమంత్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, యువత దేశానికి ఎంతో కీలకమని అన్నారు. జాతి, కుల, మత భావాలు లేకుండా సమైకృతా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారత దేశం సర్వ మతాలకు నిలయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, యువకులు ఆర్.లక్ష్మణరావు, శివ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న యువత



సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దాతలు

సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

మెరకముడిదాం: బైరిపురం మండల పరిషత్ పాఠశాలలో సబ్బిశెట్టి అన్నపూర్ణ జ్ఞాపకార్థంగా ఆమె కుమారులు కృష్ణమూర్తి, ఈశ్వరరావు ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. విగ్రహాన్ని అందించిన దాతలకు పాఠశాల సిబ్బంది, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆల్తి రాంబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింహాద్రి, ఆర్.లక్ష్మునాయుడు, హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం



గూడెంలో నారాయణకు నగదు అందజేస్తున్న నాయకులు

గుర్ల: పేదలను ఆదుకోవడంలో టీడీపీ ప్రభుత్వం ముందు ఉంటుందని మండల విప్ సంచాన సన్యాసినాయుడు తెలిపారు. పెనుబర్తి గ్రామంలో గుసిడి బంగారమ్మ మృతిచెందడంతో ఆమె కుటుంబానికి శనివారం చంద్రన్న బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన చేస్తున్నట్టు తెలిపారు. అలాగే గూడెం గ్రామంలో మోపాడ ఎల్లమ్మ కుటుంబానికి చెందిన నారాయణకు ఆ గ్రామ సర్పంచ్ తిరుపతిరావు బీమా చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెట్టంగి సొసైటీ డైరెక్టర్ అప్పలనాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

చీపురుపల్లి: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చీపురుపల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి ఎం.వెంకటశేషమ్మ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో న్యాయ సేవా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన కలిగి ఉంటే నేరాల తీవ్రత తగ్గుతుందన్నారు. పేద వారికి న్యాయం అందదనే అపోహ తొలగించుకోవాలని, లక్ష లోపు ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయం అందిస్తున్నట్టు తెలిపారు. ఎవరికైన సమస్యలు ఉంటే మండల లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించాలని సూచించారు. అవగాహన లోపం వలన సమస్యలు వస్తున్నాయని అన్నారు. స్నేహ పూర్వక, శాంతియుత వాతావరణంలో గ్రామాలు ఉండాలంటే ఆలోచన విధానం తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీవో విమలారాణి, న్యాయవాదులు ఆర్.నాగభూషణ్, లంక నాగరాజు, పి.తవిటినాయుడు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది లక్ష్మి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటశేషమ్మ

ఓబీసీ సాధనకు కృషి చేయండి

● శిష్టకరణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు

చీపురుపల్లి: శిష్టకరణ కులస్థులను ఓబీసీలో చేర్చేందుకు సభ్యులు కృషి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంపీ తిరుపతిరావు సభ్యులకు సూచించారు. శనివారం పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన జిల్లా కార్యవర్గాన్ని సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏదైనా సాధించాలంటే ఐక్యత ముఖ్యమని, ఐక్యతతో ముందుకు సాగితే సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని, ఓబీసీ సాధించేందుకు రాష్ట్రస్థాయి నాయకులు కృషి చేస్తున్నట్టు తెలిపారు. మండల స్థాయిలో ప్రతీ నెల మొదటి వారంలో ఒక అజెండాతో తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని కోరారు. ప్రతి మండలానికి సర్వే ఫారాలు అందజేస్తామని, ఈ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం ఆర్థిక స్థితిగతులు, వెనుకబడి ఉన్నవారిని గుర్తించడం వంటి కార్యక్రామాలు చేపట్టాలని చెప్పారు. దీనివల్ల వెనుకబడిన కుటుంబాల వారికి చేయూతనిచ్చి ముందుకు నడిపించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.సుధాకర్, కార్యదర్శి ఎంపీ గౌరీశంకరరావు, గౌరవాధ్యక్షుడు సీహెచ్ త్రినాథరావు, ఉపాధ్యక్షుడు ఆర్.ఆనంద్ పట్నాయక్, సంఘం మండల అధ్యక్షుడు కేవీఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనువాసరావు, ఎల్.ప్రభాత్, సభ్యులు కుప్పిలి శ్రీనువాసరావు, కుప్పిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరావు

బాడంగిలో భారీ వర్షం

బాడంగి: మండల కేంద్రంతోపాటు చుట్టు పక్కల గ్రామాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో మిగిలిన గ్రామాల్లో కూడా వరినాట్లు వేసే అవకాశం ఉందని వ్యవసాయాధికారి గోపీకృష్ణ తెలిపారు. సుమారు 4 సెంటీమీటర్ల వరకు వర్షం కురిసిందని ఏఎస్‌వో సత్యనారాయణ వెల్లడించారు. ఈ వర్షం చెరకు, గోగు, వేరుశనగ పంటకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

700 హెక్టార్లలో వరినాట్లు

బాడంగి: మండలంలో సుమారు 700 హెక్టార్లలో ఉబాలు జరిగినట్లు ఏవో గోకులకృష్ణ తెలిపారు. గతేడాది 1800 హెక్టార్లలో ఉబాలు వేసినట్టు చెప్పారు. 3280 హెక్టార్లలో చెరకు, 216 హెక్టార్లలో గోగు, 106 హెక్టార్లలో వేరుశనగ, 36 హెక్టా ర్లలో మొక్కజొన్న, 227 హెక్టార్లలో ప్రత్తి ప్రస్తుతం రైతులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోగ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- లైన్
విష్ణు	- ఫిదా
నటరాజ్	- గౌతమ్ నంద

విద్యుదాఘానికి ఆవు మృతి

సాలూరు రూరల్: విద్యుదాఘానికి ఆవు మృతి చెందింది. మరొక పశువు గాయపడింది. శనివారం జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. జీగిరాం మీదుగా విద్యుత్ సరఫరాకు ఉన్న విద్యుత్ తీగె రైస్ మిల్లు సమీపాన ఆకస్మికంగా తెగి పడింది. ఈ సమయంలో మిల్లు వెనుక మేత మేస్తున్న రెం డు ఆవులపై ఈతీగె పడింది. దీంతో ఈ మిల్లు యజమాని సబ్బవరపు మహేష్ ఆవు అక్కడిక్కడే మరణించింది. మరొకటి గాయాలతో బయటపడింది.



మృతి చెందిన ఆవు

1నుంచి ఈ- పాస్ ద్వారా ఎరువుల అమ్మకం



ఎరువుల దుకాణాలు పరిశీలిస్తున్న ఏవో రాజశేఖర్

మెంటాడ: వచ్చే నెల 1వతేదీనుంచి ఎరువుల దుకాణాల్లో ఈ పాస్ యంత్రం ద్వారా ఎరువుల విక్రయాలు చేపట్టనున్నట్లు ఏవో ఎల్. రాజశేఖర్ అన్నారు. శనివారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ, వ్యాపారులందరూ ఎంఎఫ్ఎంఎస్ఐడీ, పిన్ నెంబర్లు కలిగిఉండాలన్నారు. మండలంలో ఉన్న ఏడు ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు ఈ పాస్ యంత్రాలు అందించామన్నారు. జక్కువ, మెంటాడ పీఏసీఎస్‌లకు ఈ మిషన్లు అందజేయనున్నట్లు చెప్పారు. రైతులు ఆధార్‌కార్డు తీసుకువెళ్లి ఎరువులు కొనుగోలు బయోమెట్రిక్ ద్వారా కొనుగోలుచేయాలన్నారు.ఎమ్మార్పీ కంటే అదనపు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలన్నారు. ఎరువులు ధరల పట్టిక షాపుల వద్ద బహిరంగంగా ఉంచాలన్నారు. కౌలు రైతులు కౌలుదారు గుర్తింపు కార్డు ద్వారా పొందవచ్చని సూచించారు. మండలంలో పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేసి నిల్వ అమ్మకం రికార్డులు పరిశీలించారు.

బయోమెట్రిక్ పనిచేయక అవస్థలు

● గిరిజనులకు అందని రేషన్ సరుకులు



జీసీసీ డిపోవద్ద నిరీక్షిస్తున్న గిరిజనులు

పాచిపెంట: బయోమెట్రిక్ సక్రమంగా పనిచేయకపోవడంతో నిత్యావసర సరుకుల కోసం గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నారు. కొండలపైనుంచి మైళ్ల దూరంనుంచి కాలిబాటన దిగి వచ్చి రేషన్ డిపోల ఎదుట నిరీక్షించాల్సి దుస్థితి నెలకొంది. బయోమెట్రిక్ యంత్రం సరిగ్గా సిగ్నల్ లేక, సర్వర్ పనిచేయక తదితర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వేటగానివలసలో జీసీసీ డిపో ద్వారా 602 కార్డులకు సరుకులు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికి 305 కార్డుదారులకు మాత్రమే పంపిణీ చేశారు. రోజుకు 60 కార్డులకు మించి సరుకులు ఇవ్వలేకపోతునామని సేల్స్‌మన్ శ్యామలరావు తెలిపారు. సర్వర్ పనిచేయకుంటే రోజుకు 20 కార్డులకు సరుకులు ఇవ్వలేమన్నారు. రొడ్డవలస జీసీసీకి మాన్యువల్‌గా ఇవ్వాలని ఆదేశాలున్నాయని, వేటగానివలస ఇదే పద్ధతి అమలు చేయాలని ఆయన కోరుతున్నారు.

సామాజిక భవనం ప్రారంభం

శృంగవరపుకోట: శృంగవరపుకోటలోని డాక్టర్ వేమలి పేద సోములు, రమ సా మాజిక భవనాన్ని ఆదివారం శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ప్రారంభించను న్నారు. కార్యక్రమానికి విశాఖ వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని వారు కోరారు.







కట్టెల పొయ్యిపై వంటలు చేస్తున్న దృశ్యం, స్లాబ్ పెచ్చులూడిన తరగతి గది, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆనుకుని ఉన్న పాచిపెంట ఎస్సీకాలనీలో పాఠశాల

ఇరుకు గదులు.. భయంగొలిపే చదువులు

● పాఠశాల ఆవరణలో ట్రాన్స్‌ఫార్మర్ ● ప్రహరీ లేక విషసర్పాల సంచారం

పాచిపెంట: స్థానిక ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వసతుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. ఒకటో తరగతినుంచి ఐదు వరకు ఈ పాఠశాలలో 85 మంది చదువుతున్నారు. ఉన్న మూడు తరగతుల భవనాల్లో ఒకటి శిథిలావస్థకు చేరి స్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో మిగిలిన రెండు గదుల్లో విద్యార్థులు సర్దుకుని కూర్చోవాల్సి వస్తోంది. దీనికితోడు పాఠశాల ఆవరణలో తరగతిగది పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ఏక్షణం ప్రమాదం ముంచుకొస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. పాఠశాలకు ప్రహరీలేక లోనికి విషసర్పాలు ప్రవేశిస్తున్నాయి. తరగతి గదులకు ఆనుకుని తుప్పలు పెరిగిపోయి ఉన్నావట్టించుకునే నాథుడు లేదు. పాఠశాల ఎదుటనున్న రహదారిపై నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వెనుక పెరిగిన తుప్పలతో విష సర్పాల సంచారం. దీంతో ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని భయం నెలకొంది. పాఠశాలకు గ్యాస్ సౌకర్యం లేక కట్టెల పొయ్యిపై మధ్యాహ్న భోజన వంటలు చేస్తున్నారు. దీంతో పొగ విద్యార్థులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అధికారులు స్పందించి పాఠశాలలో సమస్యలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరోచోటికి తరలించాలన్నారు.

ఆశ్రమ పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తాం

● సీఐ సంజీవరావు



విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ సంజీవరావు

సాలూరు రూరల్: బొడ్డవలస సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు స మకూర్చుతామని, విద్యార్థులంతా చక్కగా చదువుకోవా లని సాలూరు సీఐ జీ సంజీవరావు అన్నారు. పాఠ శాలను దత్తత తీసుకున్న తరువాత సున్నాలు వే యించారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన పాఠశాలను పరిశీలించారు. తాగునీటి ఇబ్బందులేకుండా కృషి చేస్తానన్నారు. పాఠశాల ఆవరణలో మార్గం బురదగా ఉండడం వల్ల బాగుచేయిస్తానని హామీ ఇచ్చారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అందరు బాగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని కోరారు. రోడ్డుపైకి రావదన్నారు. సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. సాయంత్రం పాఠశాల ఆవరణలో ఉన్న మైదానంలో ఆడుకోవాలన్నారు. విద్యతో పాటు చిత్రలేఖనం, క్రీడల్లో రాణించాలన్నారు. డార్మెంటరీని పరిశీలించారు. పాఠశాలను దత్తత తీసుకున్న తరువాత వచ్చిన మార్పులను ప్రిన్సిపాల్ నారాయణరావు సీఐకి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మూడడ్ల తిరుపతిరావు, పీడీ ఆర్. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

'హ్యాపీ సండే' రద్దు

సాలూరు: హ్యాపీ సండే కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు తెలిపారు. పాలక వర్గంలోని తొమ్మిదోవార్డు కౌన్సిలర్ గొర్లె అప్పారావు మృతి చెందడంతో ఆదివారం నిర్వహించాల్సిన ఈకార్యక్రమాన్ని రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజలు, విద్యార్థులు, నేతలు గమనించాలన్నారు

ప్రకృతి వ్యవసాయమే ముద్దు

పార్వతీపురం టౌన్: రైతులు అధిగ ది గుబడులు సాధించుకునేందుకు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని ఏడీఏ కె.తి రుపతిరావు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఈవోలు, ఎంపీఈవోల శిక్షణ నిర్వహించారు. వరితో పాటు వాణిజ్య పంటల సాగులో సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచేవిధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్‌లో శ్రీవరి సాగు, డ్రమ సీడర్‌తో లాభాలను రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

సర్వాంగ సుందరంగా వేగావతి వంతెన



జాతీయ జెండా రంగుల్లో ధగధగ లాడుతున్న వంతెన

సాలూరు: పట్టణంలోని వేగావతి వంతెనకు మున్సిపల్ అధికారులు జాతీయ జెండాలో ఉన్న మూడు రంగులను వేసి సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాటికి పట్టణ ముఖద్వారమైన వేగావతి వంతెన జాతీయ జెండాలా ఆకర్షణీయంగా మార్చేందుకుఈ చర్యలు చేపట్టారు. జాతీయ పతాకంలోని కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల వేయడంతో బ్రిడ్జి ఎంతో సుందరంగా మారింది. ప్రజలలో కూడా ఈవిధంగా దేశభక్తి భావం పెంపొందించవచ్చని అధికారులు భావిస్తున్నారు. హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా వేగావతి వంతెనకు రంగులు వేయాలని తొలుత అధికారులు యోచించారు. కానీ జాతీయ జెండా రంగులు వేస్తే వాటిని పాడుచేయడానికి కూడా ఆకతాయిలు వెనకడుగు వేస్తారని వంతెనకు ఇలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 3న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, శివరాంపురం, రొంపల్లి, బాగువలస, మక్కువ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మి..	జయదేవ్
శ్రీరామ..	దువ్వాడ జగన్నాథం
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్...	నిన్నుకోరి


సామగ్రితో సర్పంచ్ తదితరులు

అంగన్‌వాడీకి వంట సామగ్రి అందజేత

వేపాడ : ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రానికి వంట సామగ్రిని పంచాయతీ నుంచి సమకూర్చామని గుడివాడ సర్పంచ్ శిరికి సూర్యనారాయణ తెలిపారు. వంట పాత్రలు, చిన్నారులకు కంచాలు, గ్లాసులు తదితరాలు అందజేసినట్టు సర్పంచ్ చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు మతిభ్రమించింది

● ఎమ్మెల్యే లలితకుమారి

లక్కవరపుకోట : ప్రతిపక్ష నేత జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. శనివారం ఆమె ఎల్.కోటలోని తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చినా, ఉరి తీసినా తప్పులేదనడం జగన్ పిచ్చికి నిదర్శనమన్నారు. 2019 ఎన్నికల్లో ప్రతిపక్ష నేతను జగన్ తరిమి కొడతారన్నారు. హింసను ప్రేరేపించేవిధంగా జగన్ ప్రవర్తించడం దారుణమన్నారు. నంద్యాలలో తెలుగుదేశం అభ్యర్థి మన విజయం సాధించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆమె వెంట జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, ఎంపీపీ కె.వెంకటరమణమూర్తి, ఎస్.కోట మండల కమిటీ అధ్యక్షుడు జీఎస్‌నాయుడు, రాయవరపు చంద్రశేఖర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


బాధితురాలికి మంజూరు కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ..

వేపాడ మండలం కుమ్మపల్లికి చెందిన డెక్క సత్యవతికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2 లక్షలు మంజూరైంది. ఈ మేరకు ప్రొసీడింగ్ కాపీని ఎమ్మెల్యే లలితకుమారి శనివారం ఎల్.కోటలో ఆమెకు అందజేశారు.

కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త కోళ్ల రాంప్రసాద్, ఎంపీపీ కె.వెంకటరమణమూర్తి, జడ్పీటీసీసభ్యుడు కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి


వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ మారూఫ్

నిబంధనలు పాటించకుంటే.. జైలుకే

శృంగవరపుకోట రూరల్ : వాహన చోదకులు నిబంధనలు పాటించకపోతే జైలుశిక్ష తప్పదని ఎస్ఐ అబ్దుల్‌మారూఫ్ హెచ్చరించారు. శనివారం ఆయన బొడ్డవర వద్ద వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెలలో 336 ఓవర్‌లోడు, 250 ఈ-చలానాలు, 31 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ సంతోష్ ఉన్నారు.

తక్కువ వర్షపాతంతో మొదలవ్వని నాట్లు

కొత్తవలస : కొత్తవలస సబ్ డివిజన్ పరిధిలో తక్కువ వర్షపాతంతోనే వరి నాట్లు మొదలు కాలేదని వ్యవసాయ శాఖ ఏడీ కె.మహరాజన్ అన్నారు. పూర్తిస్థాయిలో వర్షాలు పడితేనే నాట్లు జరుగుతాయన్నారు. సెప్టెంబరు 15 తర్వాత ప్రత్యామ్నాయ పంటలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. జామి, వేపాడ, ఎస్.కోట మండలాలలో రైతులు చెరకు పంటను వేస్తున్నారన్నారు.

కొత్తవలసలో తేలికపాటి వర్షం

కొత్తవలస: కొత్తవలస మండల పరిధిలో శనివారం మధ్యాహ్నం నుంచి తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఒక్కసారిగా గాలితో పాటు భారీ వర్షం పడి వాతావరణం చల్లబడింది. అనంతరం సాయంత్రం వరకు తేలికపాటి జల్లులు మాత్రమే పడుతున్నాయి. వాతావరణ శాఖ 12, 13 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ప్రకటించడంతో రెవెన్యూ శాఖ అప్రమత్తమైంది. రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉన్నారు. భారీ వర్షాలు పడితే నాట్లు ప్రారంభమవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. రైతులు కూడా భారీ వర్షం కోసం ఆశగా చూస్తున్నారు.

సాగునీటి శాఖ డీఈ గుండెపోటుతో మృతి


ఇరిగేషన్ డీఈ అప్పలనాయుడు

శృంగవరపుకోట: శృంగవరపుకోట సాగునీటి శాఖ డివిజన్ ఇంజినీర్ (డీఈ) అప్పలనాయుడు శనివారం గుండెపోటుతో మృతి చెందినట్టు ఏఈ హనుమంతరావు తెలిపారు. డీఈ ఈ నెల 5 నుంచి సెలవు పెట్టారు. సెలవు పెట్టిన మరుసటి రోజున కుమార్తెను చూసేందుకు అమెరికా వెళ్లారు. అక్కడ గుండెపోటుకు గురై మృతి చెందినట్టు కుటుంబసభ్యుల నుంచి శనివారం సాయంత్రం సమాచారం అందినట్టు ఏఈ చెప్పారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం పంపిణీ

వేపాడ : బక్కునాయుడుపేటలో శుక్రవారం రాత్రి మృతి చెందిన గొంప కొనారి కుటుంబానికి శనివారం చంద్రన్నబీమా తక్షణసాయం రూ.5000 అందజేసినట్టు వెలుగు ఏపీఎం వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయుడు, బీమామిత్ర పాల్గొన్నారు.


బీమా సొమ్ము అందజేస్తున్న ఏపీఎం

చంద్రన్న పశుగ్రాస క్షేత్రాలు ఉపయుక్తం

కొత్తవలస: పశుగ్రాసం కొరత తీర్చేందుకు ప్రభుత్వం చంద్రన్న పశుగ్రాస క్షేత్రాల పథకం ప్రవేశపెట్టిందని జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ అన్నారు. శనివారం ఆమె కొత్తవలసలోని ప్రాంతీయ పశు సంవర్థక శాఖ కార్యాలయంలో పశుగ్రాస క్షేత్రాల రైతులకు చెక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి వసతి ఉన్న భూములను లీజుకు తీసుకుని ఆసక్తి గల రైతులకు పశుగ్రాసం పెంపకానికి అప్పగిస్తారన్నారు. మండల పశువైద్యాధికారి కోరాడ గాయత్రి, వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో 30 ఎకరాలను లీజుకు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో కోళ్ల వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.


లీజుదారులకు చెక్‌లు అందిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ

భావితరాలకు జ్ఞానజ్యోతులు వృద్ధులు


వృద్ధమిత్ర పుస్తకాన్ని అందిస్తున్న ఎస్ఐ

జామి: వృద్ధులు జ్ఞానజ్యోతులని జామి ఎస్ఐ రాజు అన్నారు. శనివారం ఆయన జామిలో వృద్ధమిత్ర సంపాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వృద్ధులను సమాజానికి లభించిన అమూల్యమైన ఆస్తిగా భావించాలని హితవు పలికారు. వృద్ధుల సమస్యల పరిష్కారానికే ఈ సంపాన్ని ఏర్పాటు చేశామన్నారు. వృద్ధులపై యువత ప్రేమ చూపాలని ఎస్పీ పాలరాజు ప్రచురించిన వృద్ధమిత్ర పుస్తకంలో పేర్కొన్నారన్నారు. అనంతరం సంపాం సభ్యులుగా చుక్క సూర్యనారాయణ, డి.అప్పారావు, చుక్క సూరిదేవుడు, అల్లు అప్పారావును ఎన్నుకున్నారు.కార్యక్రమంలో పోలీసులు, వృద్ధులు పాల్గొన్నారు.

రైతుల నా(నీ)రుపాట్లు

● కరుణించని వరుణుడు

● ఈ ఏడు సాగు ప్రశ్నార్థకమే

కొత్తవలస రూరల్: వరుణుడు ముఖం చాటేయడంతో నారుమడులు తడుపునేందుకు రైతులు పాట్లు పడుతున్నారు. ఖరీఫ్ ఆరంభంలోనే వానలు సకాలంలో కురవకపోవడంతో అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. కొత్తవలస సబ్‌డివిజన్ పరిధిలోని కొత్తవలస, వేపాడ, జామి, ఎల్.కోట, శృంగవరపుకోట మండలాల్లో ఈ ఏడాది సుమారు 18,130 హెక్టార్లలో రైతులు వరి సాగుకు సన్నద్ధమయ్యారు. వేలాది రూపాయలతో సాగు చేపట్టిన రైతులకు నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రతీ గ్రామంలో కిలోమీటర్ల దూరం నుంచి బిందెలతో నీళ్ల తీసుకొచ్చి నారుమడులను తడుపుకుంటూ నానా అవస్థలు పడుతున్నారు. కిరోసిన్ మోటార్లు, బోర్లు నుంచి పైపుల ద్వారా సాగునీటిని తోడుకుంటూ ఇబ్బందుల పాలవుతున్నారు. అరకొరగా కురిసిన వర్షాలు కనీసం నేలను సైతం తడిపేందుకు కూడా ఉపకరించకపోవడంతో దమ్ములు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఈ సమయానికి దాదాపుగా ఉబాలు పూర్తిచేయాల్సి ఉండగా కేవలం 920 హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే ఉబాలు వేసినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఏడు సాగు ప్రశ్నార్థకమేనంటున్నారు నిపుణులు.


కల్లేపల్లిలో నారును తడుపుతున్న రైతు

నారుమడులకు ఇబ్బంది లేదు..

సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలు పూర్తి వర్షాధారమే. వర్షాలు లేకపోవడంతో ఉబాలు ఆలస్యమైంది. నారుమడులకు ఈ నెలాఖరువరకూ ఇబ్బంది లేదు. ప్రత్యామ్నాయ రకాలను రైతులకు అందజేశాం. నీటి వసతి ఉన్న మేరకు వరినాట్లు వేస్తున్నారు.

-మహరాజన్, ఏడీఏ, కొత్తవలస సబ్‌డివిజన్

నేడు ఎస్.కోటలో

సామాజిక భవనం ప్రారంభం

శృంగవరపుకోట: శృంగవరపుకోటలోని డాక్టర్ వేమలి పేద సోములు, రమ సామాజిక భవనాన్ని ఆదివారం శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి విశాఖ వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రకృతి వ్యవసాయమే ముద్దు

పార్వతీపురం టౌన్: రైతులు అధిగ దిగుబడులు సాధించుకునేందుకు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని ఏడీఏ కె.తి రుపతిరావు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఈవోలు, ఎంపీఈవోల శిక్షణ నిర్వహించారు. వరితో పాటు వాణిజ్య పంటల సాగులో సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచేవిధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్‌లో శ్రీవరి సాగు, డ్రమ సీడర్‌తో లాభాలు రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు ఎరువుల వాడకంపై ఏఈవోలు, ఎంపీఈవోలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి తెలియజేయాలన్నారు.

పచ్చదనంతో పర్యావరణానికి రక్ష

చినగుడబ (గరుగుబిల్లి): పల్లెలు పచ్చదనంతో ఉండేందుకు వనం-మనం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చినగుడబ సర్పంచ్ కలమట చిన్నమ్మలు అన్నారు. ప్రధాన రహదారి, పంచాయతీ కార్యాలయం, ఖాళీ ప్రాంతాల్లో శనివారం మొక్కలు నాటారు. నాటిన మొక్కలు చనిపోకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని కలమట అరుణ్‌కుమార్ తెలిపారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------నేనేరాజు..నేనే మంత్రి
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస

శ్రీజయ--------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా-------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ-------------వాసుకి

జామి

జ్యోతి------------------గౌతమ్‌నంద

మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో ఈనెల 20 నుంచి మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లు ఏర్పాట్లు చేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ సమితి, స్పార్క్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని కోట, రింగురోడ్డు, మూడు లాంతర్లు, ఆర్‌అండ్‌బీ, దాసన్నపేట రైతుబజార్లు, కొత్తపేట, పూల్‌బాగ్ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకారం అందించాలని కరపత్రాల ద్వారా ప్రచారం చేసేందుకు నడుంబిగించారు.



అవగాహన కల్పిస్తున్న బంకు సిబ్బంది

పెట్రోల్ నాణ్యతపై అవగాహన తప్పనిసరి

రింగురోడ్డు: పెట్రోల్‌బంకుల్లో నాణ్యత ప్రమాణాలపై ప్రశ్నించే హక్కు కొనుగోలు దారులకు ఉందని పట్టణానికి చెందిన ఈశ్వర్ ఏజెన్సీస్ డీలరు ఎం.ఈశ్వరరెడ్డి అన్నారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అధికారుల ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని మయూరి జంక్షన్‌లో ఉన్న పెట్రోల్‌బంక్‌లో కొలత, నాణ్యతా ప్రమాణాలపై కొనుగోలుదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు పెట్రోల్ కొనుగోలు చేసినప్పుడు ఆ రోజులో అమలులో ఉన్న ధర, రీడింగ్‌ను పరిశీలించాలన్నారు. ఏమైనా సందేహం ఉంటే నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. లీటరు, 5 లీటర్ల కొలత పాత్రలు కొలిచి చూపించేందుకు వీలుగా బంక్‌ల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ ప్రాంతీయ వాణిజ్యాధికారి సంజీవరావు, సిబ్బంది, బంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

వ్యాయామశాల ప్రారంభమెప్పుడో?


ద్వారపూడిలో ఏర్పాటు చేసిన వ్యాయామశాల

విజయనగరం రూరల్: మండలంలోని ద్వారపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యాయామ శాల (జిమ్) ప్రారంభం కాలేదు. యువత కోరిక మేరకు సర్పంచ్ ఎన్ను శ్రీనివాసరావు సొంత నిధులతో జిమ్ భవనాన్ని నిర్మించారు. భవన నిర్మాణం పూర్తయి ఏడాదైనా జిమ్‌లో పరికరాలను ఏర్పాటు చేయలేదు. నిధులు మంజూరు చేయాలని సర్పంచ్‌తో సహా యువకులు ఎమ్మెల్యే మీసాల గీత దృష్టికి తీసుకువెళ్లారు. జిమ్‌లో పరికరాల ఏర్పాటుకు సుమారు రూ.4లక్షలు అవసరం ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పరికరాలు ఏర్పాటు చేసేలా చూడాలని యువత కోరుతున్నారు.

నేడు అవయవ దానంపై అవగాహన ర్యాలీ

విజయనగరం రూరల్: అవయవ దానంపై అవగాహన కల్పించేందుకు ఆదివారం ర్యాలీ నిర్వహించనున్నామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ డి.వి.శ్రీకాంత్ అన్నారు. రోటరీ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. క్లబ్ భవనం నుంచి ఈ ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. మానవ శరీరంలో 32అవయవాలను మరణానంతరం దానం చేసి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమానికి వైద్యుడు శివరాం, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్వరరావు, పూర్వ అధ్యక్షుడు విమల్‌రాణా, వి.వి.కాశీవిశ్వనాథం, అప్పారావు దొర, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

లెక్క తేలింది!

- కార్పొరేషన్ రుణాలకు 1,978 మంది అర్హత
- యూనిట్లు తక్కువ దరఖాస్తులు ఎక్కువ
- తలలు పట్టుకుంటున్న అధికారులు


మున్సిపాలిటీలో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

విజయనగరం టౌన్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 10, 11 తేదీల్లో విజయనగరం మున్సిపాలిటీలోని 40వార్డులకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు, సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయింది. బీసీ కార్పొరేషన్ కింద బీసీ అభ్యర్థులు 643మంది, మైనార్టీలు 155మంది, ఎస్సీ, ఎస్టీలు 944మంది, కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 236 మంది మొత్తం 1,978 మంది అర్హత సాధించారు. 2016-17కి సంబంధించి రుణమొత్తంలో కూడా మార్పు చేశారు. గతంలో రూ.30వేలు, రూ.60వేలతో యూనిట్లు ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం యూనిట్ విలువ రూ.1లక్ష, రూ.2లక్షలుగా ప్రభుత్వం కేటాయించింది. ఎవరికి ఎన్నెన్ని యూనిట్లు కేటాయించారన్న దానిపై కూడా స్పష్టత వచ్చింది. బీసీ అభ్యర్థులకు సంబంధించి 2016-17కి సంబంధించి 300 యూనిట్లు, మైనార్టీలకు 8, కాపు కార్పొరేషన్‌కు 160, ఎస్సీ కార్పొరేషన్‌కు 500 యూనిట్లు కేటాయించారు. అలాగే విజయనగరం మండలానికి సంబంధించి బీసీ కార్పొరేషన్ రుణాలకు 303 దరఖాస్తులు చేసుకోగా 133మంది, కాపు కార్పొరేషన్‌కు 45దరఖాస్తులకు గాను 21 మంది, ఎస్సీ కార్పొరేషన్‌కు 60మందికి గాను 20 ఇంటర్వ్యూకు వచ్చారు. ఈనెల 15 తర్వాత జాబితాను సిద్ధం చేసి రుణాల కోసం బ్యాంకు అధికారులకు పంపిస్తారు.


దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

దరఖాస్తులూ ఎక్కువే...

విజయనగరం మున్సిపాలిటీకి సంబంధించి 968 యూనిట్లకు గాను 1978 మంది అర్హత సాధించారు. దరఖాస్తు చేసుకునే వారి సంఖ్యతో పోల్చితే యూనిట్ల మంజూరు సంఖ్య తక్కువగానే ఉంది. తొలిదశ ఇంటర్వ్యూ ప్రక్రియలో 1,978 మంది విజయం సాధించినా, రెండో దశ బ్యాంకు మేనేజర్లు తమకు కేటాయించిన శాఖలకు లక్ష్యాలవారీగా రుణాలను మంజూరు చేయనున్నారు. 1,978 మందిలో 968 మంది ఎవరో తేలాలంటే నెల రోజులు ఆగాల్సిందే. ఇంటర్వ్యూ, సర్టిఫికేట్‌ల పరిశీలన పూర్తయిన నేపథ్యంలో రెండో దశలో బ్యాంకులకు అభ్యర్థులు వెళ్లాలి. ఆయా బ్యాంకుల నిబంధనలు అనుసరించి రుణాలు మంజూరు చేస్తారు. యూనిట్‌కు జియోట్యాగింగ్ అనంతరం రుణాలు మంజూరవుతుంది. యూనిట్ నడుస్తుండగా, సబ్సిడీ మొత్తాన్ని విడుదల చేసే విధంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

ఉత్సాహంగా కృష్ణాష్టమి వేడుకలు

దాసన్నపేట: రింగురోడ్డులోని నారాయణ స్కూల్‌లో శనివారం ఉదయం కృష్ణాష్టమి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులకు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు, సంప్రదాయ వస్త్రాధారణ పోటీలు నిర్వహించారు. ఉట్టికొట్టే సంబరంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మవృత్తాంతాన్ని ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ శేషు, ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రమౌళి, వైస్ ప్రిన్స్‌పాల్ గిరిజా ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉట్టి కొడుతున్న విద్యార్థులు

బ్యూటీ సెంటర్లు, జిమ్‌లు

ఐశ్వర్య ఫస్ట్ బ్యూటీక్లినిక్	9490377210
అనూశ్రీ	9885532341
జేకే బ్యూటీ క్లినిక్	9849810996
చందన్ హెర్బల్	09922 233839
ఫెయిర్ స్పా	8099998406
అమృత	9490139994
స్వాతీస్	8347068470
లాలిత్య	9392394079
శ్రీ సిద్ధాస్	9290013265
గాయత్రీ	9966628176
నేహాస్	9885729832
శ్రీదుర్గా	9949150215
స్నిగ్ధ హెర్బల్	7396331787
మేఘనాస్	9966622556
షేర్ జీనియస్	08922 221394
శ్రీ బ్యూటీ క్లినిక్	9059542106
అక్షయ బ్యూటీ క్లినిక్	9441158843
ఆకర్షణ ఒబెసిటీ క్లినిక్	9848613188
పూనమ్ బ్యూటీ క్లినిక్	9441149204
రమాస్ బ్యూటీ క్లినిక్	7386789334
క్రేజీ బ్యూటీపార్లర్ మెన్స్	9440311174
అక్వా మల్టీజిమ్	9703959909
స్లిమ్ జిమ్	08922 225454
బాడీలైన్ జిమ్	08922 551180
గగన్ జిమ్	7032494019

గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

- ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల బార్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ కోలగట్ల తమ్మన్నశెట్టి


చంద్రశేఖరరావును సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

దాసన్నపేట: గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలని ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల బార్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ కోలగట్ల తమ్మన్నశెట్టి అన్నారు. భారతీయ గ్రంథాలయ రూపశిల్పి ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం కొత్తఅగ్రహారంలో ఉన్న గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మద్రాస్ యూనివర్సిటీకి తొలి లైబ్రేరియన్‌గా ప్రస్థానాన్ని ప్రారంభించి, ఇంగ్లాండ్ తదితర దేశాలలో పర్యటించి భారతదేశ ఖ్యాతిని రంగనాథన్ ఇనుమడింపచేశారన్నారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అనంతరం ఎంఆర్ పీజీ సెంటర్ ప్రధాన గ్రంథపాలకుడు, ప్రొఫెసర్ డాక్టర్ లంక వెంకట చంద్రశేఖర్‌రావును సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, మజ్జి కాంతారావు, జమ్ము బంగారం, సుభద్రాదేవి పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

విజయనగరం క్రైం: విజయనగరం ఎక్సైజ్ సర్కిల్-1 పరిధిలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని సీఐ కృష్ణారావు అన్నారు. షాపుల సమాచారం ఇస్తే నిర్వాహకులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. శనివారం సర్కిల్ పరిధిలోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్ సిబ్బంది, మహిళలతో కలిసి బెల్టుషాపులకు వ్యతిరేకంగా ర్యాలీ, అనంతరం స్టేషన్‌లో సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెల్టుషాపుల నియంత్రణకు కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీచేసిందని చెప్పారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్టయితే 9440902362 నెంబరుకు సమాచారం అందించాలన్నారు.


విజయనగరంలో ర్యాలీ చేస్తున్న పోలీసులు, మహిళలు

తేలికపాటి వర్షం

కొత్తవలస: కొత్తవలస మండల పరిధిలో శనివారం మధ్యాహ్నం నుంచి తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఒక్కసారిగా గాలితో పాటు భారీ వర్షం పడి వాతావర ణం చల్లబడింది. అనంతరం సాయంత్రం వరకు తేలికపాటి జల్లులు మాత్రమే పడుతున్నాయి. వాతావరణ శాఖ 12, 13 తేదీల్లో భారీ వ ర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ప్రకటించడంతో రెవెన్యూ శాఖ అప్రమత్తమైంది. రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉన్నారు. భారీ వర్షాలు పడితే నాట్లు ప్రారంభమవుతాయని వ్యవసా య శాఖ అధికారులు చెబుతున్నారు. రైతులు కూడా భారీ వర్షం కోసం ఆశగా చూస్తున్నారు.

ఖాళీ జాగా.. వేసేయ్ పాగా!

- గ్రామాల్లో అడుగడుగునా ఆక్రమణలు
- ఫిర్యాదు వస్తున్నా స్పందించని యంత్రాంగం
- గంట్యాడ మండలంలో పరిస్థితి..


ఆక్రమణపై ఫిర్యాదు వచ్చిన గొడియాడలో స్థలం

గంట్యాడ: గ్రామాల్లో భూ ఆక్రమణలపై అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పూర్తిస్థాయిలో చర్యలు కానరావడంలేదు. మండలంలోని అన్ని గ్రామాలు ఉడా పరిధిలోకి రావడంతో భూముల విలువ పెరిగింది. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది ఇష్టం వచ్చినట్లు ఆక్రమించి కట్టాడాలు చేపడుతున్నారు. ప్రధానంగా నరవ, గంట్యాడ, తామరాపల్లి, తాటిపూడి, గొడియాడ, పెదవేమలి తదితర గ్రామాల్లో రోజురోజుకు ఆక్రమణల బెడద ఎక్కువవుతోంది. కొటారుబిల్లి, నరవ,తాటిపూడి కూడళ్లలో ఆక్రమణ స్థలాల్లో ఇష్టానుసారంగా షాపులను నెలకొల్పి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.


పెదవేమలిలో చెరువునానుకుని అంగన్‌వాడీ నిర్మాణం

వీటిపై ఇప్పటికే ఆయా శాఖ అధికారులకు ఫిర్యాదు వెళ్తున్నాయి. గొడియాడలో ఒక ఆలయం వెనుక ఉన్న భూమిని గ్రామానికి చెందిన ఒకరు అక్రమించుకుంటున్నట్లు కొంతమంది తహసీల్దార్, ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి కంచె వేశారని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేయాలంటూ కోరారు. పెదవేమలిలో చెరువు గర్భం ఆక్రమించి అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేసేందుకు ఒక వర్గం ప్రయత్నం చేస్తోంది. గతంలో ఇదే స్థలంలో స్థానికులు వివిధ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించారు. అప్పట్లో పనిచేసిన వీఆర్వో ఆదేశాలతో పనులు నిలిపివేశారు. ఇప్పుడు అదే స్థలంలో అంగన్‌వాడీని ఎలా నిర్మిస్తారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. సిరిపురం పరిధిలో అధికార పార్టీకి చెందిన నాయకొకరు చెరువులోకి నీరు వచ్చే స్థలాన్ని కప్పివేసి తన పొలానికి వెళ్లేందుకు రోడ్డు నిర్మించారు. దీంతో చెరువు దిగువున ఉన్న రైతు లంతా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కొటారుబిల్లి కూడలిలో అనేక చోట్ల పక్కా ఇళ్లు నిర్మించారు. తాటి పూడి రిజర్వాయర్ సమీపంలో రహదారి పక్కనే ప్రభుత్వ భూమిలో వివిధ రకాలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇలాప్రతి గ్రామంలో అ క్రమాలు చోటుచేసుకుంటున్నారు. అధికారులు విచారణ చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు.

నరవ అక్రమాల పర్వం వేరయా?..

నరవలోని సర్వే నెంబరు 45లో కొంతభూమికి అక్రమించి ఇళ్ల నిర్మాణం చే సుకుంటున్నారంటూ గ్రామస్థుడు నరవ సన్యాసిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలో పనిచేసిన తహసీల్దార్ బాపిరాజు చర్యలు ఈవోపీఆర్డీకి లేఖ రాశారు. దీనిపై చర్యలు లేకపోవడంతో సన్యాసిరావు పోలీసులను ఆశ్రయించారు. లక్షల విలువ చేసే భూమిని అక్రమించుకునే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్కలను నాటుతున్న ఈవో సుగుణాకరరావు

గజపతినగరం రూరల్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గజపతినగరం పంచాయతీ ఈవో సుగుణాకరరా వు అన్నారు. శనివారం స్థానిక డంపింగ్ యార్డు వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం మొక్కలను నా టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. ప్రస్తుతం వాతావరణం కలుషితంతో రోగాల బారిన పడుతున్నామని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నపూర్ణ, అప్పల కొండ, గ్రామపెద్ద నరవ శంకరావు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జనను విడనాడాలి


మరుగుదొడ్లపై అవగాహన కల్పిస్తున్న ఈవోపీఆర్డీ

పురిటిపెంట (గజపతినగరంరూరల్): మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలకాలని ఈవోపీఆర్డీ కె. జనార్ధనరావు అన్నారు. శనివారం వేకువజామున పురిటిపెంట గ్రామం, న్యూ కాలనీలో బహిరంగ మలవిసర్జన విడనాడాలని కోరుతూ గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 15వేలు మంజూరు చేస్తోందన్నారు. వీటిని వినియోగించుకోవాలన్నారు. బహిరంగ మల విసర్జనతో పలు రోగాలు ప్రబలుతాయని హెచ్చరించారు.

ఎద విత్తన పంట మేలు


వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

తమ్మారాయుడుపేట (గజపతినగరంరూరల్): వర్షాభావ పరిస్థితులనేపథ్యంలో యుద్ధ ప్రాతిపదిక ఎద పద్ధతిలో విత్తనాలు చల్లినట్లయితే రైతులకు మేలుచేకూరుతుందని వ్యవశాయ శాస్త్రవేత్త కె.లక్ష్మణరావు అన్నారు. శనివారం మండలంలోని తమ్మారాయుడుపేటలో రైతులకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు అందజేశారు. వర్షాలులేనందున వరి నాట్లు పడడంలేదన్నారు. నారు మడులు మదురు పోతున్నాయని ఈస్థితిలో వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. వరి,పత్తి పంటల సాగులో తగుజాగ్రత్తలు పాటించాలన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి తిరుమలరావు, ఎం. సంతోష్ పాల్గొన్నారు.

మద్యం రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- ఎక్సైజ్ సీఐ రాజశేఖరనాయుడు

గజపతినగరం రూరల్: గ్రామాల్లో మద్యం అమ్మకాలు నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద బెల్టుషాపులేని గ్రామాలు-సంపూర్ణ వికాస కేంద్రాలు అన్న నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తిస్థాయిలో మద్యం విక్రయాలు నిరోధించే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. బెల్టు షాపులు నిర్వహించినట్లైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం షాపులనుంచి బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే లైసెన్సులు రద్దు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపుల నిరోధానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా యువత మద్యరహిత గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు ముందుకు రావాలని కోరారు. ఎస్‌ఐలు భాస్కరరావు, మన్యాలు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.


గజపతినగరంలో ర్యాలీ చేపట్టిన ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది

భావితరాలకు జ్ఞానజ్యోతులు వృద్ధులు

జామి: వృద్ధులు జ్ఞానజ్యోతులని జామి ఎస్‌ఐ రాజు అన్నారు. శనివారం ఆయన జామిలో వృద్ధమిత్ర సంఘాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వృద్ధులను సమాజానికి లభించిన అమూల్యమైన ఆస్తిగా భావించాలని హితవు పలికారు. వృద్ధుల సమస్యల పరి ష్కారానికే ఈ సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. వృద్ధు లపై యువత ప్రేమ చూపాలని ఎస్పీ పాల రాజు ప్రచురించిన వృద్ధమిత్ర పుస్తకంలో పేర్కొన్నారన్నారు. అనంతరం సంఘం సభ్యులుగా చుక్క సూర్యనా రాయణ, డి.అప్పారావు, చుక్క సూరిదేవుడు, అల్లు అప్పారావును ఎన్నుకున్నారు. పోలీసులు, వృద్ధులు పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టు అసంపూర్ణం.. అందని తాగునీరు

విద్యుత్ కనెక్షన్ ఏర్పాటులో నిర్లక్ష్యం

దత్తిరాజేరు: దాసరపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు పథకం ద్వారా వివిధ గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరాకు వీలుగా ట్యాంకు నిర్మించారు. దీనికి అనుసంధానంగా పైప్‌లైన్లు వేవేశారు. ట్యాంకునుంచి నీటి సరఫరా ప్రయోగాత్మకంగా నీటి సరఫరా చేశారు. రక్షిత మంచినీటి ట్యాంకుకు విద్యుత్ సరఫరా కోసం గ్రామ సమీపంనుంచి ఏడు విద్యుత్ స్తంభాలతోపాటు ఒక ట్రాన్స్‌పార్మర్ అవసరమైంది. విద్యుత్ లైన్ కాంట్రాక్టు అప్పగించడం.. పనులు పూర్తిచేశారు. కొద్దిరోజుల్లోనే స్తంభాలతోపాటు, ట్రాన్స్‌ఫార్మర్ నేల కొరిగిపోవడం విశేసం. పంటపొలాల్లో స్తంభాలు పడిపోవడంతో రైతులకు ఇబ్బందిగా మారింది. విద్యుత్ సరఫరా కూడా ఇవ్వకపోవడంతో



నేలకొరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, చేతికందే ఎత్తున విద్యుత్ తీగలు

ఈస్తంభాలు పక్కకు నెట్టేశారు. ఆరు నెలల క్రితం కాంట్రాక్టర్ తూతూమంత్రంగా గోతులు తీసి విద్యుత్ స్తంభాలు నిలబెట్టారు. ఈస్థితిలో కొద్ది రోజుల్లోనే అవి నేలకొరిగాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మరికొన్ని చోట్ల తీగలు కిందికి వేలాడుతున్నాయి. పొలం పనులో భాగంగా దక్కు దున్నితే విద్యుత్ వైర్లు తగులుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులతో గ్రామస్థులకు తాగునీరు అందే పరిస్థితి కనబడలేదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికార్లు స్పందించి రక్షితమంచినీటి ట్యాంకుకు విద్యుత్ సరఫరా అందజేసి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్దులు కోరుతున్నారు.